RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



22 మే 2025 గురువారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:302

## రాజీవ్ గాంధీ వర్ధంతిని

# "ఉగ్రవాద వ్యతిరేక దినం"గాపాటిస్తున్నాం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**సికింద్రాబాద్ ప్రజాబలం ప్రతినిధి**::దేశ భద్రత, సమగ్రతను కాపాడే విషయంలో రాజకీయాలకు ఏమాత్రం తావు లేకుండా కేంద్ర ప్రభుత్వానికి, భారత వీర జవాన్లకు ఎప్పుడూ అండగా నిలబడుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇటీవలి కశ్మీర్ ఘటనల నేపథ్యంలో ఉగ్రవాదాన్ని నిర్మూలించి వారికి శాశ్వత గుణపాఠం చెప్పాలని కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించామని చెప్పారు. 3 మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని డా. బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం ముందు ఆ మహనేత విగ్రహానికి ముఖ్యమంత్రి పుష్పాంజలి ఘటించారు. రాజీవ్ గాంధీ వర్ధంతి రోజున "ఉగ్రవాద వ్యతిరేక దినం"గా పాటిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తుచేస్తూ ఉగ్రవాదంపై పోరాటం చేయడం ప్రతి భారతీయుడి దృఢ సంకల్పమని అన్నారు. 3 కశ్మీర్ లో పర్యాటకులపై కాల్పుల ఘటన, ఆపరేషన్ సిందూర్ సందర్భంగా పోరాటం చేస్తున్న వీర సైనికులకు అండగా తెలంగాణ ప్రభుత్వం మొట్టమొదటగా సంఘీభావ ర్యాలీ నిర్వహించిందని, కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణంగా మద్దతు ప్రకటించామని గుర్తుచేశారు. 3 గతంలో యుద్ధం జరిగినప్పుడు ఆనాటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ పాకిస్తాన్ కు గుణపాఠం చెప్పారని, ఉగ్రవాదులను నిర్మూలించడంలో ఇందిరాగాంధీ మనకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఆ యుద్ధం సందర్భంగా ఆనాడు అమెరికా, లేదా ఇతర దేశాల మధ్యవర్తిత్వాన్ని ఇందిరా గాంధీ అంగీకరించలేదని గుర్తుచేశారు.

భారత దేశ భద్రతను కాపాడుకోవడంలో ఎవరి సూచనలు, మధ్యవర్తిత్వం అక్కరలేదని స్పష్టంగా చెప్పారని అన్నారు. 3 కశ్మీర్ ఘటనలపై పార్లమెంట్ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే తో పాటు అందరం కేంద్రానికి, పోరాటం చేస్తున్న వీర జవానులకు అండగా నిలబడ్డామని, ఇలాంటి సందర్భాల్లో రాజకీయాలకు తావివ్వకుండా దేశ ప్రయోజనాలకే ప్రాధాన్యతనివ్వాలని అన్నారు. 3 దేశ సమగ్రతను కాపాడటంలో మహాత్మాగాంధీ గారు, ఇందిరా గాంధీ , రాజీవ్ గాంధీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ , పీవీ నరసింహారావు విగ్రహాలతో ఈ ప్రాంతం భారతీయులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని చెప్పారు. 3దేశాభివృద్ధిలో స్వర్గీయ రాజీవ్ గాంధీ పాత్ర మరువలేనిదని కొనియాడారు. ఓటు హక్కును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు ఓటు హక్కు కల్పించారని, ఆధునిక సాంకేతిక నైపుణ్యంతో 21 వ శతాబ్దంవైపు దేశాన్ని నడిపించారని గుర్తుచేసుకున్నారు. 3 రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు , ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ , టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, జీహెచ్ఎంసీ మేయర్ పాల్గొన్నారు.

## వర్షాలు కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని రేవంత్ రెడ్డి ఆదేశం



**జూబ్లీహిల్స్ ప్రజాబలం ప్రతినిధి**:హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మరో మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు చేపట్టాలని అన్నారు.

హైదరాబాద్ సిటీలో వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచిపోకుండా చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు సమస్యలు లేకుండా చూడాలన్నారు. జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, ట్రాఫిక్, విద్యుత్తు విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## ఆధునిక భారత స్వాప్నికుడు రాజీవ్ గాంధీ

### పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్






**ఖైరాతాబాద్ ప్రజాబలం ప్రతినిధి**:బుధవారం నాడు మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు ఆధ్వర్యంలో పంజాగుట్ట చౌరస్తాలో, మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జానారెడ్డి వి. హనుమంతరావు మంత్రులు జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యేలు దానం నాగేందర్ బిర్లా ఐలయ్య రాజ్యసభ సభ్యులు ఏ అనిల్ కుమార్ యాదవ చైర్మన్లు శివసేనారెడ్డి సాయికుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది

పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆధునిక భారత స్వాప్నికుడు రాజీవ్ గాంధీ

శాంతి, స్వేచ్ఛ, సమానత్వం ద్వారా మానవాభివృద్ధిని సాధించవచ్చని ఐక్యరాజ్య సమితిలో రాజీవ్ గాంధీ ఇచ్చిన సందేశానికి ప్రపంచ దేశాధినేతల నుండి ప్రశంసలు వచ్చాయి

ప్రపంచాన్ని అరచేతిలో చుట్టేసేలా జీవితంలో కీలకంగా మారిన సెల్ ఫోన్ వ్యవస్థకు పునాది వేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ గారు

దేశ నిర్మాణంలో యువతను భాగస్వాములుగా మార్చాలనే ఉన్నతమైన ఆశయంతో చట్ట సవరణ చేసి ఓటు వేసే కనీస వయసును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించారు

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అత్యంత సన్నిహితుడు, ప్రేమాభిమానన్ని చూరగొన్న నాయకుడు మాజీ పీసీసీ హనుమంతు రావు

రాజీవ్ గాంధీ గారు నాటిన నాలాంటి మొక్కలు నేడు అగ్రనాయకులుగా కొనసాగుతున్నారు

రాజీవ్ గాంధీ గారిని స్మరించుకునే విధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా సచివాలయం ప్రాంగణంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి గౌరవించుకుంటున్నాం

రాష్ట్ర యువతకు స్వయం ఉపాధి కల్పన కోసం రాజీవ్ గాంధీ పేరిట రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది

రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా యువతకు అవకాశాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుంది

ఈ సందర్భంగా వి హనుమంతరావు మాట్లాడుతూ, దేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి, నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు, మాజీ ప్రధాని భారతరత్న శ్రీరాజీవ్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయ రెడ్డి శ్రీలతశ్రీనివాస్ యాదవ్ మహాలక్ష్మి రామన్ గౌడ్ లక్ష్మణ్ యాదవ.బొల్లు కిషన్ జగదీశ్వర్ రావు . రఘు పతి యాదగిరి గౌడ్ అప్సర్ యూసుఫ్ ఆది అవినాష్ శంభుల శ్రీకాంత్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రిలో జడ్జి ప్రసవం, ఆరోగ్య శాఖ మంత్రి ఆసక్తికర ట్వీట్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ లో జూనియర్ సివిల్ కోర్టు జడ్జి గా విధులు నిర్వహిస్తున్న జ్యోతిర్మయి వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో చేరి సాధారణ కాన్పు ద్వారా మగ శిశువుకు జన్మనిచ్చారు. ఇట్టి విషయం తెలుసుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వేములవాడ జడ్జి జ్యోతిర్మయికి తాజాగా అభినందనలు తెలియజేశారు. వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో వైద్య సేవలు పొంది తన మొదటి కాన్పు 2023 లో ప్రసవం ద్వారా ఆడ శిశువుకు జన్మనిచ్చారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొంది ప్రజలకు సర్కారు ఆసుపత్రులపై నమ్మకాన్ని పెంచినందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహ వేములవాడ జూనియర్ జడ్జి జ్యోతిర్మయికి ఎక్స్ వేదికగా అభినందనలు తెలియజేశారు.

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులను ఎంతో బలోపేతం చేశామని, ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల వైద్య సేవలను, నిష్ణాతులైన డాక్టర్లతో నిరంతరం అందుబాటులో ఉంటున్నారని తెలియజేశారు. ప్రజలందరూ ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత వైద్య సేవలను ఉపయోగించుకోవాలని మంత్రి దామోదర రాజనర్సింహ విజ్ఞప్తి చేశారు.



కుప్పంలో ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి సారె సమర్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు.

ప్రజాబలం

22 మే 2025 గురువారం

# ఉగ్రవాదానికి మంగళం పలకాలి

ప్రపంచంలో ఎప్పుడూ ఏదో ఒక చోట ఏవో అలజడులు చెలరేగుతూనే ఉన్నాయి. మానవ రుధిరం ఏరులై ప్రహహిస్తూనే ఉంది. మతం పేరుతోనో, ప్రాంతం పేరుతోనో మారణకాండ విశృంఖల విహారం చేస్తూనే ఉంది. ఒక వైపు ఉక్రెయిన్–రష్యా యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసింది. ఇజ్రాయెల్, హమాస్ దాడులు గాజాను రక్తం సిక్తం చేసాయి. పాక్ ప్రేరణతో భారత్‌లో సీమాంతర ఉగ్రవాదం ప్రబలింది. ఇటీవల పహల్గాంలో అమాయకులను ఉగ్రవాదులు అత్యంత దారుణంగా కాల్చిచంపడంతో భారత్– పాక్‌ల మధ్య తీవ్రమైన ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. మనుషుల ప్రాణం తీసే మానసిక ఉన్మాదం పతాక స్థాయికి చేరింది. ఇతర దేశాలను నరమేథంతో దారికి తెచ్చుకోవాలనే పరాకాష్ఠకు చేరిన పైశాచిక అకృత్యాన్ని 'ఉగ్రవాదం' గా పేర్కొనవచ్చు.ఉగ్రవాదం ఆధునిక కాలంలో కొనసాగుతున్న అత్యంత క్రూరమైన ఆటవిక చర్య. ఉగ్రవాదం భారతదేశానికి ఒక విషమ సమస్యగా మారింది. స్వాతంత్ర్యానికి ముందు, తర్వాత కూడా భారతదేశం అనేక రూపాల్లో కొనసాగుతున్న ఉగ్రవాదం వలన నష్టపోతూనే ఉంది. దేశవిభజన సమయంలోనే అనేక విధాలుగా నష్టపోయాం.

ఇప్పుడు కూడా ఉగ్రవాదం రూపంలో పరాయి మూకలు దేశాన్ని కబళించాలని చూస్తున్నాయి. ఇతరుల స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను గుర్తించి గౌరవించిన దేశానికి నేటికీ కష్టాలు తప్పలేదు. బంగ్లా విమోచనకోసం పోరాడినా, లంకేయుల దేశసమగ్రత కోసం శ్రీలంకకు శాంతి సైన్యాన్ని పంపించి కాపాడినా భారత దేశానికి శత్రుబాధలు తప్పలేదు, చేదు ఫలితాలను చవిచూస్తున్నాం.పొరుగు దేశాల్లోని ఉగ్రవాదుల పంజాకు భారతదేశం మూల్యం చెల్లించుకోవడం ఇంకా కొనసాగుతూనే ఉన్నది. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా అదొక అనాగరిక, అమానుష ప్రక్రియగానే భావించాలి. అమాయ ప్రజల రుధిరంతో తడిసిన కర్కశమూకల వికృత ఆగడాలకు అడ్డాగా మారిన ఉగ్రవాద సంస్థలకు ఊతమిచ్చే ఏ దేశమైనా తమ పాపకృత్యాలకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. రాయబారాలతో, ఒప్పందాలతో రాజీపడని మనస్తత్వాలకు దండోపాయమే శరణ్యమన్న సూత్రం ఇటీవల భారత్ జరిపిన ఆపరేషన్ సందూర్ నిరూపించింది. ఉగ్రవాద శిబిరాల ధ్వంసం ఉరిమురిమి చూసే ఉగ్రదేశమైన పాకిస్తాన్‌కు ముచ్చెమటలు పట్టించింది. భారత శాంతి వచనాలను పొరుగు దేశం అసమర్థతగా భావించడం తెంపరితనం. అవసరార్థ స్నేహాలను చూసుకుని పాక్ రెచ్చిపోతే భారత్ నుంచి ప్రతిఘటన అంతకు వెయ్యి రెట్లుంటుందనే వాస్తవాన్ని దాయాది దేశం గమనించాలి.

నాగరికత వెల్లివిరిసిన నేటి ప్రపంచంలో మనుషుల రక్తం తాగే ఉగ్రవాద మూకలు ఆటవిక మానవులకంటే వికృతంగా, క్రూరంగా ప్రవర్తించడం మానవత్వానికే మాయని మచ్చ. ప్రపంచమంతా ఉగ్రవాదాన్ని అసహ్యించుకుంటున్నా 'నవ్విపోదురు గాని నాకేటి సిగ్గు' అనే రీతిలో పాక్ బరితెగించింది. పాక్ ప్రభుత్వం, మిలిటరీ ఉగ్రవాదులకు అండగా నిలబడడం దౌర్భాగ్యం. ఉగ్రవాదుల పీడ వదిలించుకోలేని పాక్ ఆర్థికంగా పతనావస్థకు చేరింది. పాక్‌లో అంతర్గత సంక్షోభం విభజన దశకు చేరుకుంది. తన ఇంటిని చక్కదిద్దుకోలేని పాక్ భారత్‌ను నాశనం చేయాలను కోవడం దుర్మార్గమైన చర్య. వ్యక్తులను, వ్యవస్థలను నిర్వీర్యం చేసి, ఆర్థిక మూలాలను ధ్వంసం చేయడమే కాకుండా అమాయక ప్రజల ప్రాణాలను అలవోకగా బలితీసుకుంటూ, నిరంతరం అశాంతిని ప్రజ్వలింపచేస్తూ ఆయా దేశాలను ఆక్రమించుకోవడమో, తమ కనుసన్నల్లో మసలుకునేటట్టు చేయడమో కొన్ని దేశాలకు నిత్యకృత్యంలా మారింది. మానవత్వం నశించిన కరడుగట్టిన పైశాచిక వాదులను సమూహాలుగా ఏర్పాటు చేసి, ఇతర దేశాల్లో మారణహోమం సృష్టించడమే ధ్యేయంగా ఏర్పాటయిన విధ్వంసకారక సంస్థలే ఉగ్రవాద సంస్థలు. ఇతర దేశాల భూభాగాలను ఆక్రమించుకోవాలనే దురుద్దేశంతో అశాంతిని సృష్టించే సామ్రాజ్యవాద శక్తులు ఒకవైపు, అకారణ కలహాలతో నిరంతరం ప్రజల ప్రాణాలను బలితీసుకుంటూ, ఏదో సాధించాలన్న తపనతో మానవత్వాన్ని మంటగలిపి, ఆ మంటల్లో చలికాచుకునే పైశాచికత్వం మరోవైపు ప్రపంచంలో ప్రబలిపోతుండడం విచారకరం. మానవత్వపు ఛాయలు విచ్ఛిన్నకారుల మనస్సుల్లో మచ్చుకైనా కానరావు. కరడుగట్టిన రాక్షసత్వమే నైజంగా బతికే ఉగ్రవాదులను విప్లవకారులుగా, సంస్కర్తలుగా కీర్తించే దేశాలను, ఉగ్రమూకలకు వత్తాసు పలుకుతూ, వారు సాగించే ఘోర హింసాకాండకు ఆర్థికంగా, నైతికంగా సహకరించే దేశాల అనైతిక పోకడలను వర్ణింపతరం కాదు. మతమౌఢ్యవాదంతోనో, సామ్రాజ్యవాదంతోనో, స్వేచ్ఛ పేరుతోనో అమాయకుల కుత్తుకలను ఖండించే దుశ్చర్యలకు పాల్పడే కర్కశవాదం నుండి పుట్టిన ఉగ్రవాదాన్ని కూకటివ్రేళ్ళతో పెకలించాయి. చాలామంది ఉగ్రవాదులకు తాము సాగిస్తున్న మారణ కాండకు సంబంధించి సహేతుకమైన కారణం కనిపించదు. ఉగ్రవాదం కూడా కొంత మందికి ఉపాధినిచ్చే ముడిసరుకుగా మారడం అత్యంతహేయం, అమానవీయం. అశాంతిని సృష్టించడం వలన సాధించేదేమీ ఉండదన్న నగ్నసత్యం ఇప్పుటి వరకూ జరిగిన మొదటి, రెండవ ప్రపంచ యుద్ధ ఫలితాలు నిరూపించాయి. అమాయకుల ప్రాణాలు బలికావడం తప్ప ఉగ్రవాదుల దుశ్చర్యల వలన ఒనగూడే ప్రయోజనం శూన్యమని ప్రపంచంలో అనేక విధ్వంసాలు సృష్టించి తెరమరుగైన ఉగ్రవాద సంస్థల దృష్టాంతాలను గమనించాలి. భారత దేశం శాంతి కాముక దేశం. ఈ శాంతి వచనాల వల్ల ఇప్పటికే దేశం ఎంతో కోల్పోయింది. భవిష్యత్తులో మన దేశం ఇలాంటి శాంతి వచనాలు వల్లించడానికి సంసిద్ధంగా లేదు. వ్యూహానికి ప్రతివ్యూహం.. దెబ్బకుఎదురుదెబ్బ అన్నట్టుగా ముందుకు సాగితేనే శత్రుదేశాలు దారిలోకి వస్తాయి. చాలా కాలం నుండి మన దేశం అగ్రరాజ్యాల ఒత్తిడి వలనో, ఐక్యరాజ్య సమితి హితవచనాలు పాటించడం వలనో పొరుగు దేశాలు మన దేశాన్ని అనేక ఇబ్బందులకు గురిచేసాయి. ఎంతో మంది భారతీయ ముద్దుబిడ్డలు ఈ దేశ సమైక్యత కోసం బలి దానం గావించబడ్డారు. వారి రక్తతర్పణం వృథాగా పోలేదు. చనిపోయిన వీరుల త్యాగ ఫలం వలనే భారత దేశం సమైక్యంగా మనగలుగుతున్నది. భారత ప్రభుత్వం రాజీవ్ గాంధీ ప్రాణత్యాగం చేసిన మే 21 వ తేదీని ప్రతీ ఏటా 'జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినం' గా పాటిస్తూ ఉగ్రవాదంపై అలుపెరుగని పోరు సాగిస్తున్నది.

# ప్రజల అభీష్టం మేరకు ముంబై కు లహరి ఏసి స్లీపర్ బస్సుసర్వీసులు

## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్.

### వేములవాడ నుంచి ముంబై వెళ్లే ఏసీ స్లీపర్ బస్ సర్వీస్ లను ప్రారంభించిన మంత్రి పొన్నం.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ప్రజల అభీష్టం మేరకు ముంబై కు లహరి స్లీపర్ బస్ సర్వీస్ ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు. మంగళవారం వేములవాడ చెరువు కట్ట గుడి ప్రాంగణం వద్ద వేములవాడ నుంచి ముంబై వరకు వెళ్లే లహరి ఏసీ బస్సులను రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి పూజ చేసి జెండా ఊపి బస్సులను ప్రారంభించినాడు.

ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల అభీష్టం మేరకు మే 20వ తేదీ నుంచి వేములవాడ నుండి ముంబై వెళ్లే అందుకు ఏసి స్లీపర్ బస్సు లహరి సర్వీస్ లను ప్రారంభిస్తున్నామని అన్నారు. రెండు లహరి సర్వీస్ ఏసీ బస్సులను ముంబై సర్వీస్ నిమిత్తం కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు.

ప్రతిరోజు మధ్యాహ్నం12.30 నిమిషాలకు వేములవాడ నుండి బయలుదేరి తెల్లవారి ఉదయం 4.45 నిమిషాలకు ముంబై చేరుకుంటుందని, అదేరోజు మధ్యాహ్నం ఒంటిగంటకు ముంబై నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 5 గంటలకు వేములవాడకు చేరుకుంటుందని మంత్రి తెలిపారు. ప్రతిరోజు ముంబై నగరానికి అప్ అండ్ డౌన్ సర్వీస్ నడుస్తుందన్నారు.

లహరి బస్ సర్వీస్ లో 22 సీట్స్, 20 స్లీపర్ బెర్తులు ఉన్నాయని, ప్రతి సీటుకు చార్జింగ్ పాయింట్, ఏసీ అడ్జస్టెంట్ సౌకర్యం ఉందని, వైఫై సౌకర్యం బస్సులో కల్పించామని, సిసి కెమెరాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. వేములవాడ నుంచి ముంబైకి పెద్దలకు స్లీపర్ బెర్త్ కు 2000 రూపాయలు, సీటు 1500 రూపాయలకు, పిల్లలకు బెర్త్ 1600, సీటు 1230 రూపాయలకు టికెట్ ఉంటుందని, వేములవాడ పట్టణ వాసులు ఈ సర్వీస్ ను వినియోగించుకోవాలని మంత్రి కోరారు.

ముంబైలో ఉన్న తెలంగాణ బిడ్డల ప్రయాణానికి ఇబ్బంది కలుగవద్దని, అక్కడ ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు బస్సు ప్రారంభం చేసుకున్నామని, ఈ బస్సు నిర్ణయాన్ని ముఖ్య మంత్రి ప్రశంసించారని రాబోయే కాలంలో జిల్లా కేంద్రం నుండి హైదరాబాద్ కి ప్రతి పుణ్యక్షేత్రం నుండి బస్సులు వేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజాపాలన ప్రభుత్వంలో మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణంతో పాటు ఈ పథకం విజయవంతం కావడానికి కష్టపడుతున్న ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు, సిబ్బంది సంక్షేమానికి కట్టుబడుతున్న సంస్థ అభివృద్ధి దిశగా పనిచేస్తున్నామని, ఆర్టీసీలో కొత్త నియామకాలు, కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

అంతకుముందు మంత్రి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో రాజన్న స్వామి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బస్సు ప్రారంభించిన అనంతరం ఆలయ ప్రాంగణం నుండి వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ వరకు అదే బస్సులో ప్రయాణించి, ముంబై వెళ్లే ప్రయాణికులకు, పట్టణ ప్రజలకు స్థానిక ప్రజలకు ముంబైలో ఉన్న తెలుగు వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ప్రజా ప్రతినిధులు, ఆర్టీసీ రీజినల్ మేనేజర్లు, డిపో మేనేజర్లు, ప్రజలు, ప్రయాణికులు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# టెలి కాన్ఫరెన్స్ లో సంబంధిత జిల్లాలోని అధికారులతో జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** రాజీవ్ యువ వికాసం, ఉల్లాస్, బడిబాట, ఓపెన్ స్కూల్ లకు సంబంధించి వివిధ రకాల అంశాల పై జిల్లా పాలనాధికారి రాజర్షి షా బుధవారం ఐటిడిఎ పిఓ, అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్, ఆర్డీఓ, drdo PD, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో లు, ఎంపీ ఓ లు, పంచాయితి సెక్రటరీ లు, RP lu, LDM, తదితర అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాల పై ఆరా తీసి దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తులు చేసుకున్న వారి దరఖాస్తులు బ్యాంక్ వెరిఫికేషన్ పై అన్ని మండలాలకు సంబంధించిన దరఖాస్తుల ఎన్ని పూర్తయ్యాయని అడిగి తెలుసుకున్నారు.

రాజీవ్ యువ వికాసం స్కీమ్ కు సంబంధించి దరఖాస్తుల పరిశీలన కొనసాగుతోంది. ఈ ప్రక్రియను త్వరిగతగతిన పూర్తి చేసి%ౌ% యూనిట్లను మంజూరు చేయడం జరుగుతుందని, అయితే ఈ స్కీమ్ కింద మంజూరు చేసే యూనిట్లకు బ్యాంకు లింకేజీని తప్పనిసరి అన్నారు.

కేటగిరీల వారీగా ఈ రాయితీ అందుతుందని, రూ. 50 వేల నుంచి రూ. 4 లక్షల వరకు రుణం పొందే అవకాశం ఉంటుందని, ఇందులో కేటగిరీ–1 కింద రూ.50 వేల విలువైన యూనిట్‌కు వంద శాతం రాయితీ ఉంటుందన్నారు.

బ్యాంకు లింకేజీ లేకుండానే ఈ రుణాన్ని అమలు చేస్తారు. కానీ మిగతా కేటగిరిలో మాత్రం బ్యాంక్ లింకేజీని తప్పనిసరిగా అమలు చేయనున్నారు.

ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు అందించే రుణాలను బ్యాంకు ద్వారా ధ్రువీకరించడం.

దీనిలో భాగంగా, అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న తర్వాత, వారి వివరాలను బ్యాంకు ద్వారా ధ్రువీకరిస్తారని,

ఈ ధ్రువీకరణ ప్రక్రియ ద్వారా, అభ్యర్థులు పథకం నిబంధనలకు అర్హులుగా ఉన్నారా లేదా అని నిర్ధారించడం జరుగుతుందని అన్నారు పథకం ద్వారా లబ్ధిదారులకు అందించే రుణాల పారదర్శకతను నిర్ధారించడానికి.

నిధుల దుర్వినియోగం కాకుండా నిధులు పక్కదారి పట్టకుండా చూసేందుకు.

అర్హత గల వారికి మాత్రమే రుణాలు అందించేందుకు పకడ్బందీగా పరిశీలించాలని, పథకం నిబంధనలకు అర్హులుగా ఉన్న వారికి మాత్రమే రుణాలు మంజూరు చేయడానికి అర్హత గల జాబితాను సమర్పించాలని అన్నారు.

అన్ని మండలాల్లోని బ్యాంకులలో దరఖాస్తుల పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

మొదటిసారి ఎకనమిక్ సపోర్ట్ స్కీమ్(ఈఎస్–ఎస్)కు దరఖాస్తు చేసుకునేవారికి, మహిళలకు 25 శాతం (ఒంటరి మహిళ, వితంతువులకు ప్రాధాన్యం), వికలాంగులకు 5 శాతం, తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలు, ఎస్సీ వర్గీకరణ ఉద్యమ కుటుంబాలకు, వృత్తి నైపుణ్యం గల వారికి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.

అనంతరం రాబోయే వర్షాకాలం దృష్ట్యా అన్ని పకడ్బందీ చర్యలు చేపట్టాలని ముఖ్యంగా శానిటేషన్ పై దృష్టి సారించాలని , ప్రతీ రోజూ నాళాలను శుభ్రం చేయాలని, ఫ్రై డే డ్రై డే నిర్వహించాలని, సీజనల్ వ్యాదులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని, నర్సరీల్లో అన్ని రకాల మొక్కలు అందుబాటులో ఉంచాలని, ఈత, ఖర్జూర, న్యూట్రి గార్డెన్ ప్లాంట్స్, బొప్పాయి, కరివేపాకు, ఇప్ప పువ్వు విత్తనాలు, తదితర మొక్కలు అందుబాటులో ఉండాలని అన్నారు.

గ్రామ పంచాయితీలలో హై రిస్క్ మండలాల్లో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని పంచాయితి అధికారిణి ఆదేశించారు.

అనంతరం ఉల్లాస్, ఓపెన్ స్కూల్, బడిబాట పై సమీక్షించారు.

ఈ టెలి కాన్ఫరెన్స్ లో సంబంధిత జిల్లాలోని అధికారులు పాల్గొన్నారు.

# కరీంనగర్ లో ఉగ్రవాద వ్యతిరేక దినం సందర్భంగా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ

## – కేంద్ర మంత్రి బండి సంజయ్

ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించడమే నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. పెహల్గాం ఘటన తరువాత దేశ ప్రజల్లో చాలా మార్పు వచ్చిందన్నారు. ఉగ్రవాద వ్యతిరేక దినం సందర్భంగా కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని కేంద్ర మంత్రి బండి సంజయ్ జెండా ఊపి ప్రారంభించడం తోపాటు విద్యార్థులతో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రతిజ&ఝ చేయించారు. ఉగ్రవాద నిర్మూలన కోసం జరిగే యుద్దంలో అవసరమైతే సామాన్య ప్రజలు కూడా పాల్గొనేందుకు సిద్దమయ్యారని తెలిపారు. పాకిస్తాన్ భూభాగంలోకి వెల్లి అక్కడి ప్రజల ప్రాణాలకు ఇబ్బంది లేకుండా ఉగ్రవాద శిబిరాలను ద్వంసం చేయడంతోపాటు ఉగ్రవాదులను మట్టుబెట్టిన ఘనత భారత సైన్యానిదేనన్నారు. యాంటీ టెర్రరిజం డే సందర్భంగా క్రికెట్ సంఘం వాళ్లు ముందుకొచ్చి ర్యాలీ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.

# సుమధుర గాయకుడు ఎంఎస్

"శ్రీ హనుమాన్ గురుదేవులు నా యెద పలికిన సీతా రామ కథ....నే పలికెద సీతా రామ కథ"... ఎమ్మెస్ రామారావు సుమధుర కంఠం నుండి జాలువారిన సుందరాకాండ వినని తెలుగువారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. హనుమాన్ జయంతి, శ్రీరామ నవమి నేపథ్యంలో, హనుమాన్ మండల దీక్షలు, రామ నవరాత్రుల సందర్భంగా ఎక్కడ విన్నా సుందరాకాండ వినిపించడం సర్వసాధారణమే. అంతేకాక, ఆంజనే య, రామాలయాలలో నిరంతరం మైకుల ద్వారా రామారావు గానం చేసిన సుందరాకాండ ప్రతిధ్వనించడం కద్దు. మోపర్తి సీతారామారావు అంటే ఎవరో చాలామందికి వెంటనే స్ఫురించక పోవచ్చును. కాని ఎం.ఎస్.రామారావు అనగానే తెలుగు సినిమాల తొలి నేపథ్య గాయకునిగా సంగీతాభిమానులకు, పాతతరం సినీ ప్రేక్షకులకూ ఆయన గుర్తుంటారు. సుందరదాసు' అనగానే ఆయన యావత్ తెలుగు ప్రజలందరికీ సుపరిచితులు, సుప్రసిద్ధులు. ఆయన రచించి, సంగీతం సమకూర్చి గానం చేసిన 'సుందరకాండ' గీతాలు యావదాంధ్ర దేశంలోనూ మారు మ్రోగాయి. మారు మ్రోగుతున్నాయి. ఇంకా మారు మ్రోగుతూనే ఉంటాయి. రామాయణంలోని మధురమైన 'సుందరకాండ' కథను, తేట తెలుగులో, మృదు మధురమైన శైలిలో ఆయన పాడిన తీరు అసమానం, అపూర్వం, అద్వితీ యం. ఇలా మూడు విధాలుగా స్వీయ రచన గావించి, సంగీతం సమకూర్చి, స్వయంగా గానం చేసిన అసమాన ప్రతిభాశాలి ఎమ్మెస్ రామారావుకు ముందు మరొక లేరనడం అతిశయోక్తి కాదు. ఆయనకు "సుందర దాసు" అనే బిరుదు ఉంది. గేయ రూపంలో రచించి గానం చేసిన రామయణ భాగం సుందరకాండము "ఎమ్మెస్ రామారావు సుందరకాండ" గా సుప్రసిద్ధం. తులసీదాసు రచించిన హనుమాన్ చాలీసాను తెలుగులోకి అనువదించి ఆకాశవాణిలో పాడారు. ఆ రెండూ ఆయనకు మంచి గుర్తింపును, ఖ్యాతిని తెచ్చిపెట్టాయి.ఎమ్మెస్ రామారావు (మోపర్తి సీతారామారావు) 1921 మార్చి 7 న గుంటూరు జిల్లా అమృతలూరు మండలానికి చెందిన మోపర్రు గ్రామలో జన్మించారు. ఈయన తల్లిదండ్రులు మోపర్తి రంగయ్య, మంగమ్మ గార్లు సీతారామ భక్తులు. చిన్నతనం నుండే రామారావు గారు పాటలు పాడుతుండేవారు. ఈయన విద్యాభ్యాసము నిడుబ్రోలు ఉన్నత పాఠశాలలో, గుంటూరు హిందూ కళాశాలలో జరిగింది. ఇంటర్మీడియేట్ రెండవ సంవత్సరం చదువుతున్న రోజుల్లో (1941 లో) అంతర్ కళాశాలల లలిత సంగీత పోటీలో మొదటి బహుమతి గెలుచు కున్నారు. న్యాయనిర్ణేతల్లో ఒకరైన అడవి బాపిరాజు చలన చిత్ర రంగంలో ప్రవేశించమని ఆయనను చాలా ప్రోత్సహించారు. 1944 లో ప్రఖ్యాత సినీ దర్శక నిర్మాత వై.వి.రావు తన తహసీల్దార్ చిత్రంలో ఎమ్మెస్ చేత మొదటి సారిగా "ఈ రేయి నన్నొల్ల నేరవా రాజా" అనే ఎంకి పాట పాడించా రు. ఆ చిత్రంలో కథా నాయకుని పాత్ర పోషించిన సి.హెచ్. నారాయణరావుకు పాడారు. తెలుగు చలన చిత్ర చరిత్రలో ఇది మొట్ట మొదటి నేపథ్య గానం. అలా తెలుగు చలనచిత్ర చరిత్రలో మొట్టమొదటి నేపథ్య గాయకులుగా గుర్తింపు పొందారు. తరువాత ఎమ్మెస్ దీక్ష, ద్రోహి, మొదటిరాత్రి, పాండురంగ మహత్యం, నా యిల్లు, సీతారామ కల్యాణము, శ్రీరామాంజనేయ యుద్ధము మొదలైన సినిమాలలో పాడారు. 1944 నుంచి 64 వరకు తెలుగు చలన చిత్రాలలో నేపథ్య గాయకునిగా మద్రాసులో నివసించి న ఆయన 5 సంవత్సరాల పాటు కర్ణాటక శాస్త్రీయ సంగీతం నేర్చు కున్నారు. కొన్ని పాటలు రాసి నల్లపిల్ల, తాజ్ మహల్, హంపి, కనీసం, హిమాలయాలకు రాలేనయ్యా, మొదలైన గ్రామఫోన్ రికార్డులు ఇచ్చారు. నీరాజనం చిత్రంలో "ఈ విశాల ప్రశాంత ఏకాంత సౌధములో నిదురించు జహాపనా" పాటలో ఎమ్మెస్ గొంతు వినిపించింది. 1963 సంవత్సరాంతంలో మద్రాసు వదిలి వెళ్లి, రాజమండ్రి చేరుకుని 1974వరకు అక్కడే నివసించారు. అక్కడ నవభారతి గురుకులంలో పది సంవత్సరాలు ఉద్యోగం చేసారు. 1970 లో పెద్ద కుమారుడు బాబూరావు భారతీయ వాయుసేన ఇండియన్ ఎర్ ఫోర్స్ లో పైలట్ ఆఫీసరుగా నియమితుడైనారు. 1971లో పాకిస్థానుతో జరిగిన యుద్ధ కాలంలో అతని ఆచూకీ తెలియ లేదు. తల్లి తండ్రులిద్దరూ భయం చెంది కుమారుని క్షేమం కోసం వాయు కుమారుడైన హనుమంతుని ఆరాధించడం మొదలు పెట్టారు. తర్వాత కొంత కాలానికి అబ్బాయి క్షేమంగా ఇల్లు చేరడంతో శ్రీ హనుమానుడే వారి ఇష్ట దైవమైనాడు. ఆయన హనుమాన్ చాలీసా, సుందరకాండ వ్రాయడానికి అదే ప్రేరణ. 1972 నుండి 74 వరకు తులసీదాసు హనుమాన్ చాలీసాను హిందీ నుంచి తెలుగులోనికి అనువ దించారు, తన పేరుతో అవినాభావ సంబంధమేర్పడ్డ సుందరకాండ గేయ రచన చేశాడు. 1975 నుంచి హైదరాబాదులోని చిక్కడపల్లిలో నివసించారు. రామారావుకు 1977 సంవత్స రంలో సుందరదాసు అనే బిరుదాన్ని ఇచ్చారు. ఈయన ఏప్రిల్ 20, 1992న హైదరాబా దులో తుది శ్వాస విడిచారు.

# భారతీయ పునరుజ్జీవన పితామహుడు

భారత సంఘ సంస్కరణల చరిత్ర లోనే రామ్మోహన్ రాయ్ పేరు, సతీ సహగమనాన్ని రూపుమాపడంతో ముడిపడి చిరస్థాయిగా నిలిచి పోయారు. రామ్మోహన్ రాయ్, హిందూ పూజారుల అధికారాన్ని ధిక్కరించి, ఆ కాలములో సాధార ణమైన బహు భార్యత్వం నేరమని జనులకు నచ్చ చెప్పారు. రాజా రామ్మోహన్ రాయ్ ఆధునిక భారత పితామహుడు, పయనీర్ ఆఫ్ ఇండియా జర్నలిజం, బెంగాల్ సాంస్కృతిక పునరుజ్జీవన పితా మహుడు, ఆధునిక భారత నిర్మాత. రామ్మోహన్ రాయ్ (మే 22, 1772 – సెప్టెంబరు 27, 1833) భారత దేశంలో మొదటి సామాజిక, మత సంస్కరణ ఉద్యమాలను ప్రారంభించారు. ఆయన విశేష ప్రభావం రాజకీయ, ప్రభుత్వ నిర్వహణ, విద్యా రంగాల లోనే కాకుండా హిందూమతం పైన కూడా కనపడుతుంది. ఉపనిషత్తు ల్లోని నిరాకార తత్వాన్ని అంగీకరిం చి, మనవ సమాజంలో ఐక్యతను ఆకాంక్షించారు. అస్పృశ్యత, కులజాడ్యం పై చైతన్యం కలిగిం చారు. బ్రిటీష్ ప్రభుత్వం ద్వారా సతీసహ గమనాన్ని నిషేధిం చారు. వితంతు పునర్వివాహం, మహిళల కు ఆస్తి హక్కుల కోసం అతను పోరాడారు. అందరికీ విద్య ముఖ్యంగా స్త్రీ విద్య వల్ల దేశం పురోగతి మారుతుందని నమ్మారు. బాల్య వివాహ రద్దు చట్టం తెచ్చా రు. వితంతు పునర్వివాహాలు కోసం కృషి చేశారు, స్త్రీ పురుషులకు సమాన హక్కులు కోసం గట్టిగా పోరాడారు. ముఖ్యంగా ఆంగ్ల విద్యకు అనుకూలంగా ఉండి, దేశంలో ఆంగ్ల విద్యావిధానానికి కృషిచేశారు. రాజా రామ్మోహన్ రాయ్ బెంగాల్ లోని రాయ్ రాధా నగర్ లో 1772 మే 2 న జన్మించారు. ఆయన తండ్రి రమాకాంత్ వైష్ణవుడు, కాగా తల్లి తరిణి శాక్త మతానికి చెందింది. రామ్మోహన్ బెంగాలీ, పర్షియన్, అరబిక్, సంస్కృత భాషలను పదిహేనో యేడు వరకు అభ్యసిం చారు. యుక్తవయస్సులో కుటుంబ ఆచారాలతో సంతృప్తి పొందక, యాత్రలు సాగించడం మొదలు పెట్టారు. రామ్మోహన్ రాయ్ 1803 నుంచి 1814 వరకు బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీలో, ఇంగ్లీష్ కోర్టులో బ్రాహ్మణ పండితులుగా పనిచేశారు. అదే సమయంలో గ్రీకు, లాటిన్ భాషలను నేర్చుకోవడం ప్రారంభించారు. 1803 నుంచి 1815 వరకు రాయ్ ముషీరాబాద్ లోని అప్పిలేట్ కోర్టు లో రిజిస్టర్ థామస్ వుడ్రాఫ్ కు మున్షి గా పని చేశారు. ఈ పదవికి రాజీనామా చేసిన తర్వాత ఈస్ట్ ఇండియా కంపెనీ లో కలెక్టర్ జాన్ డిగేబ్ కోసం పని చేశారు. 1828 లో ఇంగ్లాండుకు వెళ్లక ముందు ద్వారకా నాథ టాగూర్తో కలసి బ్రహ్మసమాజ్ ను స్థాపించా రు. బ్రహ్మసమాజ్ ఒక ముఖ్యమైన ఆధ్యాత్మిక, మత సంస్కరణ ఉద్యమంగా మారి బెంగాల్ లో సాంఘిక, వివేచనాత్మక సంస్కర ణలకు దారి తీసింది. అలా రామ్మోహన్ రాయ్, బెంగాల్ సాంస్కృతిక పునరుజ్జీవనంలో ఒక ముఖ్యుడిగా గుర్తించ బడ్డారు. తాము సంకల్పించిన సామాజిక, న్యాయ, మతపరమైన ఉద్యమా లలో రాయ్ మానవత్వాన్నే ప్రధానంగా తీసుకొన్నారు. ప్రజలకు తన ఉద్దేశం సమాజంలో ఉన్న మంచి సంప్రదాయాలను నిర్మూ లించడం కాదని, కేవలం వాటిపై సంవత్సరాల పాటు నిరాదరణ వలన పేరుకు పోయిన కుళ్ళును తుడిచి వెయ్యడం అని చూపించు టకు కష్టపడ్డారు. ఉపనిషత్తులను, సూత్రాలను చదివారు. విగ్రహారాధ నను ఖండించారు. ఆఖండానందా న్ని పొందుటకు, అధ్యాత్మిక చింతన, భగవంతుని ధ్యానం ఉన్నత మార్గాలని ప్రతిపాదించారు. అచార సంబంధమైన సంస్కృత విద్య కంటే ఇంగ్లీషు విద్య మంచిదని భావించి, సంస్కృత పాఠశాలలకు ప్రభుత్వ నిధులను వ్యతిరేకించాడు. 1822 లో ఇంగ్లీషు పాఠశాలను ప్రారంభించారు. రాయ్ 1831లో మొగల్ సామ్రాజ్య రాయ బారిగా ఇంగ్లాండ్ ను దర్శించాడు. 1833 సెప్టెంబరు 27న మెదడు వాపు వ్యాధితో బ్రిస్టల్ లో మరణిం చారు. రాజా రామ్మోహన్ రాయ్ విదేశాల్లో మరణించిన మొదటి వ్యక్తి.

# పర్యావరణ పరిరక్షణతో జీవవైవిధ్యం

భూమిపై జీవాల మధ్య భేదాన్నే 'జీవవైవిధ్యం' అంటాం. సృష్టిలో గల జీవరాశులలో ఏ ఒక్కటి అధికం కాదు, ఏదీ తక్కువ కాదు. అన్ని సమానమే. అన్ని ఒకదాని మీద ఒకటి ఆధారపడి జీవనం సాగిస్తుంటాయి. మనిషి తన ప్రతి అవసరానికి ప్రకృతి మీద ఆధార పడతాడు. ప్రకృతి లేనిదే మనిషి జీవితం లేదు. ఇది గమనించిన భారతీయ ఋషులు జీవ వైవిధ్య చక్రం సక్రమంగా సాగేలా, మనిషి వాటిలో కల్పించుకునే వీలు లేకుండా మానవ ధర్మాలను వివరించారు. అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవంను మే 22న జరుపుకుంటారు. 2010ని అంతర్జాతీయ జీవవైవిధ్య సంవత్సరంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. నాటినుండి ఏటా ఆ దినాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపు కుంటారు. నేడు భూమిపై ఉన్న అనేక మిలియన్ల వివిధ జాతుల జీవ వైవిధ్యం సుమారు 3.5 బిలియన్ సంవత్సరాల పరిణామం. మన జీవన శైలితో పర్యావరణం కాలుష్యం చెందడంతో భూగోళం వేడెక్కిపోతుంది. దీంతో జీవ వైవిధ్యం దెబ్బతింటోంది. వివిధ కారణాల వల్ల ఎన్నో జీవ జాతులు అంతరించిపోతున్నాయి. ప్రపంచంలోని 12 మహా జీవ వైవిధ్య ప్రాంతాలలో భారత దేశం ఒకటి. సుమారు 45 వేల వృక్ష జాతులు, దాదాపు 77 వేల జంతు జాతులు ఈ దేశంలో గతంలో ఉండేవి. కారణాంతరాల వల్ల అనేక జీవాలు కనుమరుగు అవుతున్నాయి. నేడు జీవ సంపదలో 10 శాతానికిపైగా ప్రమాదంలో ఉంది. వాటిలో చాలా జాతులు అంతరించిపోయే దశలో ఉన్నాయి. గత కొన్ని దశాబ్దాలలో 50 శాతానికి పైగా అరణ్యాలు, 70 శాతానికి పైగా నీటి వనరులు మృగ్యమైపోయాయి. విస్తారంగా ఉన్న పచ్చిక బయళ్ళను స్వార్థ ప్రయోజనాల కోసం రూపుమాపడం జరిగింది. అరణ్యాలలోని వన్యప్రాణుల్ని వేటాడి మరీ అంతమొందించడం నిత్య కృత్యం అవుతున్నది. వ్యవసాయంలో రసాయనిక ఎరువులకు, కీటక నాశనులకు ప్రాధాన్యత పెరిగింది. మందుల కంపెనీల లాభాపేక్ష వాటిని అధికంగా, విచక్షణా రహితంగా వాడేలా చేస్తున్నది. దీంతో నేలను, దానిపై నివసించే విలువైన జీవ సంపదను కోల్పోవాల్సి వస్తున్నది. అత్యధిక కీటక నాశనులను ఉత్పత్తి చేసే దేశంగా భారత్ విరాజిల్లుతోంది. ఇటువంటి అవాంఛనీయ చర్యల వల్ల దారుణంగా నష్టపోతున్నాం. అంతే కాదు ఎన్నో జీవజాతులు కాలక్రమంలో అంతరించిపోయాయి. భారతదేశంలో ఆదివాసులు (గిరిజనులు, కొండజాతి ప్రజలు) అధికంగా ఉన్నచోట జీవ వైవిధ్యం ఎక్కువగాను, పదిలంగానూ ఉంది. మన దేశంలో 53 మిలియన్ల కంటే ఎక్కువ మందే ఆదివాసులు నివసిస్తున్నారని సర్వేలు చెబుతున్నాయి. వారిలో దాదాపు 53 తెగలున్నాయి. మేఘాలయ, నాగాలాండ్, మిజోరాం, అరుణాచల్ ప్రదేశ్‌లో 80 శాతాని కంటే ఎక్కువ మంది గిరిజనులు ఉన్నారు. అక్కడే జన్యు వైవిధ్యం కూడా ఎక్కువగా ఉంది. ఎన్నో పంటలలో వైవిధ్యాలు, రకాలు, ఆదివాసులు నివాసాలున్న ప్రాంతాలలోనే అధికం. ఇటీవల జన్యుమార్పిడి కూడా జీవ వైవిధ్యాన్ని దెబ్బతీస్తోంది. వీటిని రూపొందించే, ప్రవేశపెట్టే విషయాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. రక్షణ సంబంధమైన నియంత్రణలను పాటించాలి. జన్యు మార్పిడి వల్ల వచ్చే ప్రభావాలు స్వల్ప కాలంలో, దీర్ఘకాలంలో ఎలా ఉంటాయో పూర్తి అధ్యయనం చేయకుండా వీటిని ఏ జీవ జాతుల్లోనూ ప్రవేశ పెట్టకూడదు. తొందర పడితే ప్రస్తుతం మనుగడ లోని జీవజాతికే ప్రమాదం వాటిల్లు తుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

ఈ సృష్టిలో అన్నిటిలో ఏకత్వం ఎంత ఉందో, భౌతికంగా, మానసికంగా భిన్నత్వం కూడా అంతే ఉంది. వైవిధ్యమే సృష్టి లక్షణం అంటారు స్వామి వివేకానంద. వ్యవసాయ పద్ధతులే కావచ్చు, జీవన విధానమే కావచ్చు, ఆహారపు అలవాట్లే కావచ్చు, అన్ని సృష్టి చక్రానికి లోబడే ఉంటాయి.చెరువులో ఉండే కీటకాలను తిని కప్ప జీవిస్తుంది. కప్పను తిని పాము జీవిస్తుంది, పామును గద్ద తింటుంది, గద్ద మరణించాక దాన్ని క్రిములు తిని భూమిలో కలిపేస్తాయి. అది మొక్కలకు ఎరువుగా మారుతుంది. ఇదంతా ఒక గొలుసుకట్టు విధానం, ఒక నిరంతర ఆవృత వృత్తం. వీటిలో ఏ ఒక్క ప్రాణి అంతరించినా మిగితా అన్నిటి మీద ప్రత్యక్షంగా తీవ్ర ప్రభావం ఉంటుంది, మిగతా ప్రాణుల మీద పరోక్షంగా ముప్పు ఉంటుంది. ఇలా జగత్తులో అనేక వృత్తాలు ఉంటాయి. వాటిలో మనిషి ఏ మాత్రం జోక్యం చేసుకున్నా అది వినాశనానికి దారి తీస్తుంది, ఏ ఒక్క జీవి అంతరించినా, మానవ మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. అనారోగ్యాలకు చికిత్స, వైద్యం చేయడానికి జీవవైవిధ్యం చాలా ముఖ్యం. అనేక మొక్కలు, జంతువులు, శిలీంధ్రాలను మందుల తయారీకి వాడడం చూస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఏటా వేలాది జాతుల జీవరాశులు అంతరించిపోతున్నాయి. వాతావరణ సమతుల్యానికి, పర్యావరణ పరిరక్షణకు జీవరాసులను కాపాడు కోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఇందుకోసం చిత్తశుద్ధితో కృషి చేయాల్సిన తరుణం ఆసన్నమైంది.

## నిర్లక్ష్యపు మంటల్లో బూడిదైన జీవితాలు

హైదరాబాద్ నగరంలోని చార్మినార్ సమీపంలో సందడిగల గుల్జార్ హౌజ్‌లో జరిగిన అగ్ని ప్రమాదం కేవలం ఒక దుర్ఘటన కాదు. అది వ్యవస్థాగత వైఫల్యా లకు, బాధ్యతారాహిత్యానికి, సమాజంలో పాతుకు పోయిన నిర్లక్ష్యపు ధోరణికి నిలువెత్తు నిదర్శనం. ఈ ప్రమాదంలో పదిహేడు మంది మరణించడం, అందులో ఏడేండ్లలోపు పిల్లలు ఉండడం, ఒక గుజరాతీ బనియా కుటుంబానికి చెందిన ముగ్గురు క్షణాల్లో కాలి బూడిదవ్వడం అత్యంత విషాదకరం. వారి కలలు, ఆశలు, జీవితాలు ఆ మంటల్లో కలిసిపోయాయి. ఈ దుర్ఘటన తీవ్రంగా కలచివేస్తోంది. మృతుల పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూనే, ఈ ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను మానవీయ కోణంలో విశ్లేషిస్తూ, విమర్శనాత్మక దృష్టితో పరిశీలించాల్సిన సమయమిది. వార్తాపత్రికలు, న్యూస్‌చానెళ్లు, యూట్యూబ్ వీడియోల్లో చూసిన దృశ్యాలు భయానకంగా ఉన్నాయి. ఇరుకైన ప్రవేశ ద్వారం, అగ్నికీలలు నలువైపులా వ్యాపి స్తుండగా ప్రాణాల కోసం ఆర్తనాదాలు, సహాయం కోసం నిస్సహాయంగా ఎదురు చూపులు మనసులను కలచివేస్తాయి. ఇది కేవలం ఒక ప్రమాదం కాదు, అనేక తప్పిదాల పరంపర. అనుమతులు లేకుండా నిర్మించిన షాప్ కమ్ రెసిడెన్షియల్ భవనం, షాపు గుండానే రాకపోకలు సాగించే మార్గం, అగ్ని ప్రమాదాలను నివారించే కనీస చర్యలు కూడా లేకపోవడం – ఇవన్నీ బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట.ఇక్కడ భవన నిర్మాణ నిబంధనల ఉల్లంఘనను మాత్రమే చూడడం లేదు. ఒక కుటుంబం భద్రతపై, వారి ప్రాణాలపై చూపిన నిర్లక్ష్యాన్ని కూడా చూస్తున్నాం. జ్యువలరీ, పెరల్స్ వంటి అత్యంత విలువైన వ్యాపారం నిర్వహిస్తున్నా, కనీస భద్రతా చర్యలు తీసుకోకపోవడం వారి ఆలోచనా విధానాన్ని ప్రశ్నిస్తోంది. డబ్బు సంపాదనే పరమావధిగా భావించి, మనుషుల ప్రాణా లకు విలువనివ్వని ఇలాంటి ధోరణి సమాజానికి ఎంత ప్రమా దకరమో ఈ ఘటన తెలియజేస్తోంది.

"జుగాడ్ కి జిందగీ" అనే ఒక రకమైన తాత్కాలిక, నిర్లక్ష్యపు జీవన విధానం సమాజంలో చాలా మందికి అలవాటుగా మారిపోయింది. చట్టాలను, నిబంధనలను పట్టించు కోకుండా, ఏదో ఒక విధంగా తమ పనిని పూర్తి చేసుకోవాలనే ఆలోచన చాలా ప్రమాదకరం. నిబంధనలకు విరుద్ధంగా ఇల్లు నిర్మించడం, సమాజంతో సంబంధం లేకుండా తమ ప్రపంచంలో తాము బతకడం, ప్రమాదాలపై కనీస అవగాహన లేకపోవడం, ప్రభుత్వ వ్యవస్థను తక్కువగా చూడడం వంటివి వారి నిర్లక్ష్యాన్ని తెలియజేస్తున్నాయి. ప్రభుత్వం సరిగా స్పందించలేదని వారు చేసిన వ్యాఖ్య వారి బాధ్యతారాహిత్యాన్ని మరింత స్పష్టం చేస్తోంది. తమ తప్పుల వల్లే ఈ ప్రమాదం జరిగిందని గుర్తించకపోవడం వారి బాధ్యతా యుతమైన నిర్లక్ష్యానికి నిదర్శనం.ప్రమాదం ఎప్పుడూ దురదృ ష్టకరమైనదే. కానీ, ఇది మానవ తప్పిదాల ఫలితం. ప్రాణాలు కోల్పోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం మానవత్వం దృష్ట్యా మంచిదే అయినా, ఈ ప్రమాదానికి కారణ మైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం కూడా అంతే ముఖ్యం. శిక్ష లేకపోతే ఇలాంటి నిర్లక్ష్య పూరిత ధోరణులు కొనసాగుతూనే ఉంటాయి.ఈఒక్క భవనమే కాదు, నగరాలు, పట్టణాల్లో అనేక అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. అధి, కారులు కండ్లు మూసు కుని ఉండడం లేదా అవినీతికి పాల్పడుతుండడంతో ఇలాంటి వాటిని అరికట్టలేక పోతున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. అగ్ని ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ఇండ్లు, షాపింగ్ కాంప్లెక్సులు నిర్మించే టప్పుడు కచ్చితమైన భవన నిర్మాణ నిబంధనలు పాటించాలి. ప్రతి భవనంలో తప్పని సరిగా అగ్నిమాపక వ్యవస్థ ఉండాలి. అత్యవసర నిష్క్రమణ మార్గాలు స్పష్టంగా ఏర్పాటు చేయాలి. ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించాలి. అగ్ని ప్రమాదం సంభ వించినప్పుడు ఎలా స్పందించాలో శిక్షణ ఇవ్వాలి. ముఖ్యంగా, ప్రమాదాలు జరిగే అవ కాశం ఉన్న పాత భవనాలు, ఇరుకైన ప్రాంతాల్లోని నిర్మాణాలపై ప్రభుత్వం ప్రత్యేక నిఘా ఉంచాలి. వాటిని క్రమం తప్ప కుండా తనిఖీ చేయాలి. నిబంధనలు ఉల్లంఘిం చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. జరిమానాలు విధించాలి, అవసరమైతే కూల్చి వేయ డానికి కూడా వెనుకాడకూడదు.గుల్జార్ హౌజ్ విషాదం మన కండ్లను తెరిపించాలి. చట్టాలను గౌరవించడం, బాధ్యతాయుతంగా ప్రవర్తించడం మనందరి కర్తవ్యం. ప్రభు త్వం తన బాధ్యతను విస్మరించకుండా, కఠినమైన చర్యలు తీసుకున్నప్పుడే భవిష్యత్తులో ఇలాంటి విషాదాలు జరగకుండా నివారించగలం. బూడిదైన కలలు, వెలుగులేని జీవితాలు మనకు ఒక హెచ్చరికగా నిలవాలి.

## ఘనంగా యోగాంధ్ర జనజాగృతి కార్యక్రమం ప్రారంభం

విజయవాడ హరిత బెరంపార్కులో యోగాంధ్ర జనజాగృతి కార్యక్రమం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. మే 21 నుంచి జూన్ 21 వరకు నెల రోజుల పాటు యోగాంధ్ర ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు జరగనున్నాయి. రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మంది యోగాలో ప్రవేశించేలా అవగాహన, శిక్షణ ఇస్తున్నారు. నిపుణులు రూపొందించిన యోగా కామన్ ప్రోటోకాల్ ప్రకారం శిక్షణ, అభ్యాసం చేయనున్నారు. యోగాలో శిక్షణ పొందిన కనీసం 20 లక్షల మందికి సర్టిఫికెట్ల జారీకి ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు జరుగుతాయి. జూన్ 21న విశాఖ ఆర్కే బీచ్లో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్ఓ ప్రధాని, ముఖ్యమంత్రి పాల్గొంటారు.ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఆరోగ్యం, వైద్యం, కుటుంబ సంక్షేమం) ఎంటీ కృష్ణబాబు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో, వార్డు స్థాయిలో ప్రజలకు యోగా ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తాం. ప్రతిఒక్కరూ తమ జీవన మార్గంలో యోగా అభ్యసనాన్ని భాగం చేసుకోవాలని అన్నారు. యోగాంధ్ర మాసోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం యోగా ఔత్సాహికులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కంటైనర్ ను ఢీకొన్న బస్సు ప్రయాణికులకు గాయాలు

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో.. హైదరాబాద్– విజయవాడ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. చౌటుప్పల్ మండలం, బోర్రెలగూడెం సమీపంలో.. ముందు వెళ్తున్న భారీ కంటైనర్ ని.. వెనకనుంచి వచ్చిన ప్రైవేట్ వోల్వో బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వోల్వో బస్సు డ్రైవర్ సహా పలువురు ప్రయాణికులకు గాయాలు అయ్యాయి. దీంతో.. విజయవాడ వైపు భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పోలీసులు.. ప్రమాదానికి కారణమైన కంటైనర్ సహా ప్రమాదానికి గురైన వోల్వో బస్సులను రోడ్డు పక్కకు తరలించే ప్రయత్నం చేస్తున్నాను.

# వై నాట్ పులివెందుల...

కడప, మే 21, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ సొంత జిల్లా కడప గడపలో అడుగుపెట్టి తన సత్తా చాటిన టీడీపీ..ఇప్పుడు ఏకంగా తన నియోజకవర్గం పులివెందులలో అడుగుపెట్టి ఆ పార్టీ పునాదులు లేకుండా చేసేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు రాజకీయ వ్యూహాలకు మరింత పదును పెడుతున్నారట. దీంతో కడప జిల్లా రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయన్న టాక్ రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది.జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో ఇప్పుడు టీడీపీ రీసౌండ్ చేస్తుందన్న వార్తలు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిగ్గా మారాయి. ఎందుకంటే వైఎస్సార్ అంటే పులివెందుల, పులివెందుల అంటే వైఎస్సార్ అన్న పేరు నేటికీ అక్కడ కొనసాగుతోంది. కానీ తాజా పరిస్థితులు అందుకు భిన్నంగా మారుతున్నాయనే చర్చ జిల్లా రాజకీయాల్లో నడుస్తోంది. 4 దశాబ్దాలుగా వైఎస్ ఫ్యామిలీ కంట్రోల్ లో నడుస్తున్న పులివెందులలో ఇప్పుడు పరిస్థితి కాస్త చేంజ్ కనబడుతోంది.రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా పులివెందుల ప్రజలు మాత్రం వైఎస్ ఫ్యామిలీ వెంటే నడిచారు. వైఎస్ వివేకానంద రెడ్డి మొదలుకొని వైఎస్సార్, వైఎస్ జగన్, వైఎస్ అవినాష్ రెడ్డి కేవలం వైఎస్ ఫ్యామిలీని సపోర్ట్ చేస్తున్న జనం ఇప్పుడు ఒక్కసారిగా మార్పుకోసం చూస్తున్నట్టు జోరుగా ప్రచారం జరుగుతోంది. వైఎస్ వివేకా మృతి తర్వాత పులివెందులలో చాలా మార్పులు వచ్చాయట. ఆయన మరణం తర్వాత వైసీపీ ఏపీలో అధికారాన్ని కోల్పోయిందివైఎస్ వివేక మరణం తర్వాత కడప జిల్లాలోనే కాదు..జగన్ సొంత నియోజకవర్గం పులివెందుల ప్రజల్లో కూడా మార్పు మొదలైందట. మార్పు కావాలంటూ కోరుకుంటున్న జనం ఆ దిశగా అడుగులు వేస్తున్నారట. సరిగ్గా ఇదే అవకాశాన్ని అందిపుచ్చుకున్న కూటమి పులివెందులపై స్పెషల్ ఫోకస్ పెంచిందట. జగన్ సొంత ఇలాకాలో ఫ్యాన్ పార్టీని దెబ్బకొట్టి సైకిల్ పవర్ ఏంటో చూపించాలన్న ఆలోచనతో టీడీపీ అధినేత చంద్రబాబు సరికొత్త పొలిటికల్ స్కెచ్ వేశారని సమాచారం. 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన జగన్?టీడీపీ అధినేత చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో తన పవర్ చూపించాడు.ఇప్పుడు చంద్రబాబు కూడా అలాంటి మైండ్ గేమ్ నే మొదలుపెట్టి పులివెందులపై ఫోకస్ పెట్టారట. ఇప్పటికే పులివెందుల నుంచి ఎమ్మెల్సీని గెలిపించుకొని ఉపుమీదున్న పార్టీలోకి మరింత మంది లీడర్లను కడప వేదికగా ఆహ్వానించడానికి రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే పులివెందుల మున్సిపాలిటీలో ఇద్దరు కౌన్సిలర్లు పార్టీ మారగా..మరికొంతమంది కూడా అదే దారిలో ఉన్నట్లు టాక్ విన్పిస్తోంది.మహానాడు వేదికగా పులివెందులలో వైఎస్ ఫ్యామిలీకి సన్నిహితులైన వారంతా ఇప్పుడు చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరబోతున్నారట. నలుగురు కౌన్సిలర్లు, ముగ్గురు ఎంపిటిసిలు, ఇద్దరు సర్పంచ్ లతో పాటు మరో ముఖ్య నేత సైకిలెక్కుతున్నట్టు పులివెందులలో సౌండ్ విన్పిస్తోంది. ఐతే వైసీపీ నేతలు చేజారిపోకుండా జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా..నేతలు మాత్రం పార్టీ మారేందుకే సిద్ధమయ్యారన్న చర్చ నడుస్తోంది.మహానాడు వేదికగా?పులివెందులలో వైసీపీని ఖాళీ చేసేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు చక్రం తిప్పబోతున్నారన్న వార్త ఆపార్టీలో ఫుల్ జోష్ ను నింపుతోందట. ఇదే నిజమైతే పులివెందులలో కూడా వైసీపీకి ఎదురీత తప్పదా అన్న వార్తలు విన్పిస్తున్నాయి. అయితే చంద్రబాబు వేసే రాజకీయ వ్యూహాలను జగన్ ఎలా ఎదుర్కోబోతున్నారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారుతోంది. బాబు వేసే పొలిపటికల్ స్కెచ్ లకు ధీటుగా ఎలా అడుగులు ముందుకు వేయబోతున్నారనేది చూడాలి

# బెంగళూరుకు వందే భారత్ ట్రైన్...

తిరుపతి, మే 21విజయవాడ - బెంగుళూరు మధ్య త్వరలో వందే భారత్ రైలు పరుగులు తీయనుంది. ఇప్పటికే పాలనాపరమైన అనుమతులు లభించగా, ట్రైన్ సర్వీస్ ప్రారంభించడంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. విజయవాడ నుంచి తిరుపతి మీదుగా 9గంటల్లోనే బెంగుళూరు చేరుకునేలా ప్రయాణ సమయాన్ని ఖరారు చేశారు.విజయవాడ బెంగుళూరు మధ్య వందే భారత్ సర్వీస్ త్వరలో అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం హైదరాబాద్-విశాఖపట్నం మధ్య విజయవాడ మీదుగా రెండు వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. త్వరలోనే విజయవాడ నుంచి బెంగుళూరుకు మరో సర్వీసును ప్రారంభించేందుకు రైల్వే శాఖ సిద్ధమైంది.విజయ వాడ-బెంగళూరు మధ్య వందే భారత్ ఎక్స్ ప్రెస్ పట్టాలెక్కనుంది. విజయవాడ నుంచి బెంగుళూరు వైపు పరిమిత సంఖ్యలో రైళ్లు ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.విజయవాడ నుంచి ప్రస్తుతం యశ్వంతపూర్ రైలు మాత్రమే బెంగుళూరుకు ఉంది. దీంతో ప్రైవేట్ ట్రావెల్ బస్సులు ఫుల్ ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయి. ఈ మార్గంలో కొత్త రైళ్లను ప్రవేశపెట్టాలని చాలా కాలంగా డిమాండ్ ఉంది. కొత్త రైలును తిరుపతి మీదగా బెంగుళూరుకు నడుపుతారు.వందేభారత్ సిరీస్ రైళ్లు మొదలైన తర్వాత విజయవాడ-బెంగుళూరు మధ్య కొత్త రైలును ప్రారంభించాలని స్థానిక ప్రజల నుంచి డిమాండ్ వచ్చింది. తొలి దశలో సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య మొదటి రైలు ప్రారంభమైంది. ఆ తర్వాత విశాఖ నుంచి హైదరాబాద్‌కు మరో వందే భారత్ ప్రారంభించారు. రెండు రైళ్లు ఏకకాలంలో విశాఖపట్నం, సికింద్రాబాద్ నుంచి గమ్య స్థానాలకు బయల్దేరుతున్నాయి.ఇకపై బెంగుళూరుకు వందే భారత్ రైలును నడిపేందుకు రైల్వే అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. విజయవాడ నుంచి బెంగుళూరుకు ప్రస్తుతం ప్రయాణ సమయం 12 గంటలకు పైగా పడుతోంది. వందే భారత్ రైలు అందుబాటులోకి వస్తే తొమ్మిది గంటల్లోనే గమ్య స్థానాన్ని చేరుకోవచ్చు. దాదాపు మూడు గంటల ప్రయాణ సమయం ఆదా అవుతుంది.వందే భారత్ రైలుతో బెంగళూరు వెళ్లే వారితో పాటు తిరుపతి వెళ్లే భక్తులకు కూడా అనువుగా ఉంటుంది. మొత్తం 8 బోగీల్లో 7 ఏసీ చైర్ కార్ బోగీలు, ఒక ఎగ్జిక్యూటివ్ చైర్ కార్‌తో ఈ సర్వీస్ నడుపుతారు. వారంలో మంగళవారం మినహా ఆరు రోజులు నడిచేలా షెడ్యూల్ ఖరారు చేశారు.ట్రైన్ నంబర్ 20711 విజయవాడ- బెంగుళూరు వందే భారత్ విజయవాడలో ఉదయం 5.15 బయలుదేరి తెనాలి 5.39కు చేరుతుంది. ఒంగోలు 6.28, నెల్లూరు 7.43, తిరుపతి, 9.45, చిత్తూరు 10.27, కాట్పాడి 11.13, కృష్ణరాజపురం 13.38, ఎస్ఎంవీటీ బెంగళూరు మధ్యాహ్నం 14.15 గంటలకు చేరుతుంది.తిరుగు ప్రయాణంలో అదే రోజు ట్రైన్ నంబర్ 20712 బెంగ ళూరులో మధ్యాహ్నం 14.45 గంటలకు ప్రారంభం అవుతుంది. కృష్ణరాజపురం మధ్యాహ్నం 2.58,కాట్పాడి 5.23, చిత్తూరు సాయంత్రం 5.49, తిరుపతి 6.55, నెల్లూరుకు రాత్రి 8.18, ఒంగోలుకు రాత్రి 9.29, తెనాలి రాత్రి 10.42, విజయవాడ 11.45కు చేరుతుంది.ప్రస్తుతం విజయవాడ మీదుగా మచిలీపట్నం-యశ్వంతపూర్ రైలు మాత్రమే ప్రయాణికులకు అందుబాటులో ఉంది. వందే భారత్ అందుబాటులోకి వస్తే బెంగుళూరులో ఉద్యోగాలు చేసే ఐటీ ఉద్యోగులతో పాటు తిరుపతికి అదనపు కనెక్టివిటీ ఏర్పడుతుంది.

# అందుబాటులోకి పురమిత్ర సేవలు

## గంటల్లో సమస్యలు పరిష్కారం

విజయవాడ, మే 21ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణలో ఉన్న రెండు పౌర ఫిర్యాదుల పరిష్కార వేదికల మధ్య పోటీతో ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతున్నాయి. ప్రధానంగా కార్పొరేషన్లు, మునిసిపాలిటీల్లో పౌర సేవల కోసం మునిసిపల్ శాఖ కొద్ది నెలల క్రితం తెచ్చిన పురమిత్ర యాప్ గంటల్లో సమస్యలు పరిష్కరిస్తోంది.ఆంధ్రప్రదేశ్‌లో పౌర ఫిర్యాదుల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కొద్ది నెలల క్రితం అందుబాటులోకి తెచ్చిన పురమిత్ర యాప్ ప్రజలకు నాణ్యమైన పౌర సేవల్ని అందించడంలో తోడ్పడుతోంది.పారిశుధ్యం, తాగునీరు, డ్రైనేజీలు, వీధి దీపాలు ఎవరికైనా కనీస అవసరాలు.. పట్టణ ప్రాంతాల్లో పన్నులు వసూలు చేసేందుకు ఉండే ఉత్సాహం పౌర సేవల విషయంలో ఉండదు. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో మెరుగైన పౌర సేవల కోసం మొబలై? అప్లికేషన్‌ను పురపాలక శాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది.పుర మిత్ర యాప్‌లో మొబైల్ నంబర్‌తో రిజిస్టర్ చేసుకుంటే చాలు ఫిర్యాదిదారుడు ఎక్కడి నుంచైనా ప్రజా సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు అవకాశం కల్పించారు. శానిటేషన్, పబ్లిక్ హెల్త్, తాగునీటి సరఫరా, టౌన్ ప్లానింగ్, పట్టణ పేదరిక నిర్మూలన, మునిసిపాలిటీల్లో పరిపాలనా వ్యవహారాలు, ఇంజనీరింగ్, స్ట్రీట్ లైటింగ్, రెవిన్యూ వంటి అంశాలపై నేరుగా ఫిర్యాదు చేసేందుకు అవకాశం కల్పించారు.రాష్ట్రంలోని 95 మున్సిపాలిటీలు ఉన్నాయి. అందులో 17 మున్సిపల్ కార్పొరేషన్లు, 78 మున్సిపాలిటీలు ఉన్నాయి.పట్టణ ప్రజలు పౌర సేవల కోసం మున్సిపల్ కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సి వచ్చేది. గంటల తరబడి క్యూ లైన్లలో వేచి ఉండాల్సి వచ్చేది. ఏ చిన్న అవసరం వచ్చినా మునిసిపల్ కార్యాలయాలను, సచివాలయాలను ఆశ్రయించాల్సి వచ్చేది.మున్సిపల్ కార్యాలయాలకు, గ్రామ సచివాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఫిర్యాదు చేసిన వెంటనే పరిష్కరించేలా పురమిత్ర యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఫిర్యాదును 12 నుంచి 24 గంటల వ్యవధిలోనే పరిష్కరించేలా ఏర్పాట్లు చేశారు.ప్రస్తుతం పురమిత్ర యాప్‌లో శానిటేషన్ అండ్ పబ్లిక్ హెల్త్ విభాగంలో 53రకాల సేవలు, తాగునీటి సరఫరాపై నాలుగు రకాల సేవలు, టౌన్ ప్లానింగ్ విభాగంలో 13 రకాల సేవలు, పట్టణ పేదరిక నిర్మూలనలో 12 రకాల సేవలు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ సంబంధిత సేవల్లో 6 రకాలు, ఇంజనీరింగ్ విభాగంలో 16 రకాల సేవలు, స్ట్రీట్ లైట్స్ సమస్యలు 3 రకాలు, రెవిన్యూ సంబంధిత సేవల్లో 12 రకాల సేవల్ని అందుబాటులోకి తెచ్చారు. అన్ని విభాగాల్లో కలిపి 100కు పైగా పౌర సేవల్ని తక్షణమే అందించేలా ఏర్పాటు చేశారు.పురపాలికల్లో ప్రజా సమస్యలపై అధికార యంత్రాంగం తక్షణం స్పందించేలా ఇప్పటికే అన్ని మునిసిపాలిటీలు, కార్పొరేషన్లకు ఫిర్యాదులు అందేలా ఏర్పాట్లు చేశారు. ప్రజలు ఫిర్యాదులు చేసేందుకు, నేరుగా ఫోటోలను అప్‌లోడ్ చేసేందుకు యాప్‌లోనే ఫోటోలు తీసేందుకు అవకాశం కల్పించారు. ఫిర్యాదులను టెక్స్ట్, వాయిస్ మెసేజీల రూపంలో పంపొచ్చు. సమస్య తీవ్రతను బట్టి తక్షణం స్పందించేలా అధికార యంత్రాంగానికి అవగాహన కల్పించారు.”పుర మిత్ర” యాప్‌ను ప్లేస్టోర్‌లోకి వెళ్లి డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ఆ తర్వాత దానిని మొబైల్ నంబర్‌తో రిజిస్టర్ చేసుకోవాలి. యాప్‌ను అన్ని వర్గాల ప్రజలు వినియోగించేలా సులువుగా అర్థమయ్యేలా డిజైన్ చేశారు.ఏపీలో పౌర సేవలపై ఫిర్యాదులను స్వీకరించేందుకు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ అందుబాటులో ఉంది. పీజీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖల్ని సమన్వయం చేస్తుంది. పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేయడానికి వెబ్‌సైట్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది.పీజీఆర్ఎస్‌తో పోలిస్తే పురమిత్ర అప్లికేషన్ ద్వారా ఫిర్యాదుల పరిష్కారం వేగంగా జరుగుతోంది. వీధి దీపాలు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా వంటి ఫిర్యాదులను కార్పొరేషన్ల పరిధిలో గంటల వ్యవధిలోనే పరిష్కరిస్తోంది.గతంలో ప్రజా సమస్యలపై గ్రామ, వార్డుసచివాలయాలకు అనుబంధంగా పనిచేసిన వాలంటీర్ల దృష్టికి తీసుకు వెళితే వారి ద్వారా సచివాలయ సిబ్బంది మునిసిపల్ సేవల్ని అందించే వారు. ప్రస్తుతం ఎవరి ప్రమేయం లేకుండా నేరుగా సమస్యను నమోదు చేస్తే వాటిని పరిష్కరించేలా మొబైల్ యాప్ పని చేస్తోందిపురపాలక శాఖ పురమిత్ర యాప్ ద్వారా అందిస్తున్న సేవలు ఇతర ప్రభుత్వ శాఖలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. రెవిన్యూ, సివిల్ సప్లైస్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, కమర్షియల్ టాక్సెస్ వంటి ప్రభుత్వ శాఖల్లో ఇప్పటికీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ప్రస్తుతం ఏపీలో మెటా భాగస్వామ్యంతో వాట్సాప్‌లోనే పౌర సేవలు అందుతున్నాయి. ఫిర్యాదుల పరిష్కారానికి పీజీఆర్ఎస్‌ను వినియోగిస్తున్నారు.

# మత్తెక్కిస్తారు... మైమరిపిస్తారు..దోచేస్తారు..

విజయవాడ, మే 21 అమ్మాయిలతో మాట్లాడాలంటే భయమా? వెంటనే మీ పిరికితనాన్ని పక్కనపెట్టేయండి.. ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని.. మీకు నచ్చిన అమ్మాయిలతో చాటింగ్ చేసేయండి.. అంటూ.. మత్తుగా అందమైన అమ్మాయిలు మాటలు చెబుతారు. ఆ మాయమాటల వలలో పడి ఎందరో విద్యార్థులు, ఉద్యోగులు జేబులు గుల్ల చేసుకుంటున్నారు.మత్తెప్రేమగా మాటలు కలపుతారు. నెమ్మదిగా డేటింగ్‌కి పిలుస్తారు. చివరికి చీటింగ్ చేస్తారు. మోసాలే లక్ష్యంగా యాప్‌లోని మహిళలు, నిర్వాహకులు మోసాలకు పాల్పడుతున్నారు. ఇటీవల కొన్నిచోట్ల నిలువుదోపిడీకి గురై యువకులు బలవన్మరణానికి పాల్పడిన ఘటనలు ఉన్నాయి. ఉద్యోగులు, వ్యాపారులు, సమాజంలో పలుకుబడి ఉన్న వ్యక్తులు, చదువుకునే విద్యార్థులే వీరి టార్గెట్.ఖాళీగా ఉన్నాం కదా... బోర్ కొడుతుందనో.. సరదాగా చాటింగ్‌కు దిగారా? ఇక అంతే సంగతులు. ఒక్కసారి వారి మాయలో పడితే.. రకరకాలుగా టార్చర్ చేసి డబ్బులు వసూలు చేస్తున్నారు. వైజాగ్‌కు చెందిన ఓ ఇంజనీర్‌కు డేటింగ్ యాప్‌లో ఓ మహిళ పరిచమైంది. తనది హైదరాబాద్ అని పరిచయం చేసుకుంది. ఆ తర్వాత ఇద్దరు వీడియో కాల్ వరకు వచ్చారు. అన్నింటినీ ఆమె తన ఫోన్లో రికార్డు చేసింది. ఇక బెదిరింపులకు దిగింది. బంధువులు, స్నేహితులను ట్యాగ్ చేసి సోషల్ మీడియాలో ఆ వీడియోలు పెడతానని బెదిరించి.. అతని నుంచి ఏకంగా రూ.28 లక్షలు వసూలు చేసింది.ప్రస్తుతం అనేక రకాల చాటింగ్, డేటింగ్ యాప్‌లు మార్కెట్లో ఉన్నాయి. మెసేజ్‌లకు నగదు చెల్లిస్తే.. కొంత సమయం వరకు అమ్మాయిలు చాటింగ్ చేస్తారు. సమయం అయిపోయన తర్వాత అందులో డబ్బులు పెట్టి కాయిన్స్ కొనాల్సి ఉంటుంది. అలా కాయిన్స్ కొంటే.. మెసేజ్ చాటింగ్, వీడియో చాటింగ్ ఇలా వివిధ రకాలుగా ఆప్షన్స్ వస్తాయి. ఇక్కడి నుంచి డబ్బులు కాజేయడం ప్రారంభమవుతుంది. యాప్ నిర్వాహకులు అమ్మాయిలను నియమించుకొని.. జీతం తోపాటు వారికి కస్టమర్ నుంచి వచ్చిన డబ్బులో కమిషన్ కూడా ఇస్తున్నారు. ఇలా పెద్దఎత్తున చాటింగ్, డేటింగ్ పేరుతో మాఫియా నడుపుతున్నారు.యాప్‌లో వీడియో కాల్ చేయాలని యువతులు, మహిళలు రెచ్చగొడతారు. వారు చెప్పినట్లు చేసిన అనేక మంది ఉద్యోగులు, విద్యార్థులు జీవితం నాశనం చేసుకున్నారు. గతేడాది కృష్ణా జిల్లాకు చెందిన ఓ ఎంపీడీవో.. ఇలానే ఓ వీడియో చాట్ చేశారు. దాన్ని రికార్డు చేసుకున్న ఆ మహిళ.. ఎంపీడీవోను బెదిరించింది. రూ.20 లక్షల వరకు వసూలు చేసింది. అయినా వదిలిపెట్టలేదు. వీడియోలు ఉన్నతాధికారులకు పంపుతానని బెదిరింపులకు పాల్పడగా.. చివరికి ఆ ఎంపీడీవో ఆత్మహత్య చేసుకున్నారు.పని ఒత్తిడిలో ఉండే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వర్క్ ఫ్రం హోం చేసేవారు, విద్యార్థులు.. 22 నుంచి 35 ఏళ్ల వయసున్నవారే వీరి లక్ష్యం. ఒంటరిగా ఫీలవుతున్నారా? లైఫ్‌లో ఎంజాయ్‌మెంట్ కోరుకుంటున్నారా.. అంటూ తమవైపు లాగుతారు. హైదరాబాద్‌కు చెందిన 36 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి.. ఓ డేటింగ్ యాప్‌లో ఓ యువతి పరిచయం అయింది. తాను వైద్యురాలినని, విదేశాల్లో ఉంటున్నానని మాట కలిపింది. ట్రేడింగ్‌లో డబ్బులు పెడితే.. బాగా రిటర్న్ వస్తాయని నమ్మబలికింది. అలా అతని నుంచి తనకు తెలిసిన ఖాతాకు రూ.45 లక్షలు ట్రాన్స్‌ఫర్ యించుకుంది. ఆ తర్వాత ముఖం చాటేసింది. మోసపోయానని గుర్తించిన ఆ టెక్కీ.. పోలీసులను ఆశ్రయించారు.విజయవాడకు చెందిన శేఖర్ అనే స్టూడెంట్‌కు.. యాప్‌లో ఓ అమ్మాయితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త పబ్ వరకు వెళ్లింది. ఒకరోజు పబ్‌కు తీసుకెళ్లి.. అన్నీ ఖరీదైన వాటిని ఆర్డర్ చేసింది సదరు యువతి. రూ.20. నుంచి రూ.30 వేల వరకు శేఖర్‌తో ఖర్చుచేయించింది. అయితే.. అప్పటికే ఆ పబ్ నిర్వాహకులతో ఒప్పందం చేసుకున్న యువతి.. కమిషన్ తీసుకుందని.. శేఖర్‌కు తెలిసింది. దీంతో అతను పోలీసులను ఆశ్రయించాడు. ఇలాంటి యాప్‌లకు దూరంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# రేషన్... పరేషాన్..

ఒంగోలు, మే 21 ఏపీలో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు మరో 10 రోజుల్లో ముగియనుంది. దరఖాస్తుదారులకు మ్యారేజ్ సర్టిఫికేట్ సమస్య వెంటాడుతోంది. కార్డుల్లో సభ్యుల జోడింపు లేదా తొలగింపు, మార్పుచేర్పులకు వివాహ ధ్రువపత్రాలు అప్లోడ్ అడుగుతోందని సిబ్బంది అంటున్నారుఆంధ్రప్రదేశ్ లో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు, రేషన్ కార్డుల్లో మార్పుచేర్పులకు అవకాశం కల్పించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. అయితే దరఖాస్తుల్లో కొత్త చిక్కులు వస్తున్నాయి. ఇప్పటి వరకూ వచ్చిన దరఖాస్తుల్లో 80 శాతం బియ్యం కార్డుల్లో పేర్ల తొలగిపు లేదా జోడింపు వంటి సమస్యలే ఎక్కువగా ఉన్నాయని తెలుస్తోంది.రైస్ కార్డుల్లో పేర్ల తొలగింపు లేదా జోడింపునకు పత్రాల చిక్కొచ్చిపడింది. స్వయంగా మంత్రి, ఉన్నతాధికారులు మ్యారేజ్ సర్టిఫికేట్ అవసరంలేదని చెబుతున్నా.. దరఖాస్తు సమయంలో మాత్రం అవి కావాల్సిందేనని సిబ్బంది అంటున్నారు. మరణించిన వారి పేర్లు మినహా ఇతరుల పేర్లు రైస్ కార్డుల నుంచి తొలగించే అవకాశం లేదని సిబ్బంది అంటున్నారు.ఈ నెల 7న ప్రారంభమైన ప్రక్రియలో ఇప్పటి వరకూ 3,48,399 దరఖాస్తులు అందాయి. వీటిలో 75 శాతం అప్లికేషన్లు కుటుంబ సభ్యులను కార్డుల్లో చేర్చుకునే ప్రక్రియలో వచ్చినవే. దీనికీ ఈకేవైసీ, సర్వర్ సమస్యలు వెంటాడుతున్నాయి.గ్రామాల్లో చాలా మందికి పెళ్లి ధ్రువీకరణ పత్రాలు ఉండవు. కొత్తగా పెళ్లైన వారు రైస్ కార్డులో కుటుంబసభ్యుడి పేరు చేర్చుకునేందుకు మ్యారేజ్ సర్టిఫికేట్ కావాలని సచివాలయ సిబ్బంది చెబుతున్నారు. దీంతో వీరంతా ఇప్పుడు కొత్తగా పెళ్లికార్డులు ప్రింట్ చేయించుకుంటున్నారు.సాధారణంగా పెళ్లైన 60 రోజుల్లోగా గ్రామ, వార్డు సచివాలయంలో పెళ్లి సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఆ గడువు దాటిపోతే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం చుట్టూ తిరగాలి. ఇప్పుడు పెళ్లి సర్టిఫికేట్ లింక్ పెట్టడంతో...సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు పరుగులు పెడుతున్నారు. సర్టిఫికేట్ వచ్చేలాగా దరఖాస్తు గడువు ముగుస్తుందనే ఆందోళన దరఖాస్తుదారుల్లో మొదలైంది.వివాహ ధ్రువపత్రాలు అవసరం లేదని, మ్యారేజ్ రిజిస్ట్రేషన్ నంబరు, ఫొటో ఇస్తే దరఖాస్తు అప్లోడ్ అవుతుందని అధికారులు చెబుతున్నారు. అయితే మ్యారేజీ సర్టిఫికేట్ అప్లోడ్ చేస్తేనే ప్రాసెస్ ముందుకు వెళ్తుందని సచివాలయ సిబ్బంది అంటున్నారు. హౌస్ హోల్డ్ మ్యాపింగ్ చేయకపోవడంతో ఈ సమస్య వస్తుందని చెబుతున్నారు.హౌస్ హోల్డ్ డేటా ఎనేబుల్ చేయకపోవడంతో సమస్యలు వస్తు?న్నాయని సచివాలయ సిబ్బంది అంటున్నారు. ఒకే తెల్ల రేషన్ కార్డుపై...రెండు రైస్ కార్డులు ఉంటున్నాయి. కుటుంబ సభ్యులుంతా ఒకే మ్యాపింగ్ కింద ఉంటున్నారు. కుటుంబ విభజన అవకాశం లేకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తోంది.హౌస్ హోల్డ్ డేటా విభజనకు కూడా ఎనేబుల్ చేయాలని కోరుతున్నా...అధికారులు పట్టించుకోవడం లేదని దరఖాస్తుదారులు అంటున్నారు.బియ్యం కార్డుల దరఖాస్తుదారులను సర్వర్ ముప్పుతిప్పలు పెడుతోంది. ఉదయం వచ్చిన వారిని సాయంత్రం వరకూ సచివాలయాల్లో కూర్చోబెడుతోంది. సర్వర్లు సరిగ్గా పనిచేయడంలేదని, పనిచేసిన కాసేపు ఏదో సమస్యలు వస్తున్నాయంటున్నారు.మొబైల్ ద్వారా ఈకేవైసీ చేయాలన్నా, సర్వర్ సమస్యలు వస్తున్నాయని అంటున్నారు. మరో 10 రోజుల్లో రేషన్ కార్డుల దరఖాస్తులు ముగుస్తాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

# వైసీపీలో నెంబర్ 2 చర్చ

గుంటూరు, మే 21,ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు మరోసారి ఉత్కంఠభరితంగా మారాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అరెస్ట్ అవుతారనే వార్తలు సోషల్ మీడియాలో కోడై కూస్తున్నాయి. టీడీపీ అనుకూల మీడియా ఈ అంశంపై డేట్, టైం ఫిక్స్ చేసి ఊహాగానాలను రేకెత్తిస్తోంది. లిక్కర్ స్కామ్‌తో జగన్ అరెస్ట్ అనివార్యమని కొన్ని మీడియా సంస్థలు జోస్యం చెబుతున్నాయి.సోషల్ మీడియాలో వైఎస్ జగన్ అరెస్ట్ గురించిన చర్చలు వేగంగా వ్యాపిస్తున్నాయి. కొందరు టీడీపీ నాయకుడు చంద్రబాబు నాయుడు 2023 సెప్టెంబర్‌లో అరెస్టైన సంఘటనతో జగన్ అరెస్ట్‌ను పోల్చుతూ, బెంగళూరులో జగన్‌ను అరెస్ట్ చేసి రోడ్డు మార్గంలో గంటలపాటు తిప్పి తీసుకొస్తారని ప్రచారం చేస్తున్నారు. ఈ వార్తలు రాజకీయ కక్షసాధింపు చర్యలా, లేక నిజమైన చట్టపరమైన విచారణలా అనే సందేహాలను రేకెత్తిస్తున్నాయి. లిక్కర్ స్కామ్‌తో జగన్‌ను ముడిపెట్టే ప్రయత్నాలు టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత తీవ్రమయ్యాయి.అయితే, ఒక మాజీ ముఖ్యమంత్రిని అరెస్ట్ చేయడం అనేది చట్టపరంగా, రాజకీయంగా సునిశితమైన విషయం. ఇది రాష్ట్రంలో పెద్ద ఎత్తున రాజకీయ ప్రకంపనాలను సృష్టించే అవకాశం ఉంది. అందుకే ఈ విషయాన్ని అధికార పక్షం జాగ్రత్తగా నిర్వహిస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.వైఎస్ జగన్‌కు అరెస్ట్ అనుభవం కొత్త కాదు. 2012లో అక్రమ ఆస్తుల కేసులో ఆయన 16 నెలల పాటు జైలు శిక్షను అనుభవించారు. ఈ అనుభవం ఆయనను రాజకీయంగా మరింత బలోపేతం చేసిందని ఆయన అనుచరులు చెబుతున్నారు. గత అరెస్ట్ సమయంలో కూడా వైసీపీ క్యాడర్ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు చేపట్టి, జగన్‌కు సానుభూతి సేకరించింది. ఈ నేపథ్యంలో, జగన్ ఇప్పుడు కూడా ఏ రాజకీయ సవాలైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన సన్నిహితులు అంటున్నారు.అరెస్ట్ ఊహాగానాల నడుమ, జగన్ తన దృష్టిని పార్టీ సంస్థాగత నిర్మాణంపై కేంద్రీకరిస్తున్నారు. తాడేపల్లిలో ఇటీవల జరిగిన సమావేశాల్లో ఆయన పార్టీ నాయకులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. “మీరే పార్టీ యజమానులు, స్వయంగా నిర్ణయాలు తీసుకోండి” అని జిల్లా అధ్యక్షులకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు. ఈ వ్యూహంలో భాగంగా..జిల్లా స్థాయిలో అధికారం వికేంద్రీకరణ: 26 జిల్లాల్లోని వైసీపీ నాయకులకు స్థానిక స్థాయిలో కార్యక్రమాలు, నిరసనలు, ఆందోళనలు స్వతంత్రంగా నిర్వహించే అధికారం కల్పించారు. జగన్ అరెస్ట్ జరిగితే, రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ క్యాడర్ సమన్వయంతో ఆందోళనలు చేపట్టేలా ప్రణాళిక సిద్ధం చేశారు.సంస్థాగత నిర్మాణం: 36 మంది పీసీసీ సభ్యులు, 10 మంది రీజనల్ కో?ఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులతో పాటు అసెంబ్లీ, మండల, గ్రామ స్థాయిలో కమిటీల నియామకం జరుగుతోంది. ఈ బలమైన నిర్మాణం ద్వారా ఏ రాజకీయ సంక్షోభాన్నైనా ఎదుర్కొనేందుకు వైసీపీ సిద్ధమవుతోంది.ఈ చర్యలు జగన్‌కు అరెస్ట్ ఊహాగానాలు రాజకీయంగా ప్రతికూలంగా మారకుండా, పార్టీ క్యాడర్‌ను బలోపేతం చేసే దిశగా ఉన్నాయి.

రాజకీయ కక్షసాధింపు ఆరోపణలు..

వైసీపీ నాయకులు ఈ అరెస్ట్ ఊహాగానాలను టీడీపీ కూటమి ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు చర్యలుగా అభివర్ణిస్తున్నారు. గతంలో వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై పెట్టిన కేసులు, అరెస్ట్‌లను ఉదాహరణగా చూపుతూ, అధికార పక్షం ప్రతీకార రాజకీయాలకు దిగిందని ఆరోపిస్తున్నారు. జగన్ కూడా పోలీసు అధికారులకు హెచ్చరికలు జారీ చేస్తూ, “తప్పు చేసిన వారిని సప్తసముద్రాల అవతల ఉన్నా వదలను” అని గట్టిగా స్పందించారు.వైఎస్ జగన్ అరెస్ట్ ఊహాగానాలు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను వేడెక్కిస్తున్నాయి. ఇవి నిజమైన చట్టపరమైన చర్యలా, లేక రాజకీయ కుట్రలా అనేది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. అయితే, జగన్ తన గత అనుభవాల నుంచి నేర్చుకుని, పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తూ, ఏ సవాలైనా ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్నారు. వైసీపీ క్యాడర్‌కు స్వేచ్ఛనిచ్చి, జిల్లా స్థాయి నాయకులను సన్నద్ధం చేస్తూ, రాజకీయంగా బలమైన పునాది వేస్తున్నారు.

# కొడెల శివరామ్ ఫ్యూచర్...?

గుంటూరు, మే 21, దివంగత మాజీ మంత్రి... నవ్యాంధ్రప్రదేశ్ తొలిస్పీకర్ కోడెల శివప్రసాద్ మరణించినా రాజకీయంగా ఆయన సమైక్యాంధ్రప్రదేశ్‌లోనే తనదైన ముద్ర వేసుకున్నారు. ఆయన కుటుంబ రాజకీయ ప్రస్థానంతో ఆయనతోనే దాదాపు ముగిసిపోయినట్టుగానే కనిపిస్తోంది. 2019 ఎన్నికల్లో సత్తెనపల్లి నుంచి కోడెల శివప్రసాద్ ఓడిపోయారు. ఆయన మరణాంతరం ఆయన వారసుడు శివరాం సత్తెనపల్లి ఇన్‌చార్జ్ పగ్గాల కోసం చేయని ప్రయ్నతం అంటూ లేదు. శివరాం ఎన్ని ప్రయత్నాలు చేసినా చంద్రబాబు సత్తెనపల్లి ఇన్‌చార్జ్ పగ్గాలు నాన్చుతూ వచ్చి ఎన్నికల గత ఏడాది బీజేపీ నుంచి పసుపు కుండువా కప్పుకున్న మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణకు ఇచ్చారు. శివరాం గగ్గోలు పెట్టినా చంద్రబాబు, చినబాబు లోకేష్ ఇద్దరూ లైట్ తీసే?కున్నారు. అటు నరసారావుపేట వైపు కన్నేద్దామనుకుంటే అక్కడ బీసీ కోటాలో అరవిందబాబు కాచుకుని ఉన్నారు. అప్పటికే ఉమ్మడి గుంటూరు జిల్లాలో కమ్మ కోటాలో నేతలు లెక్కకు మిక్కిలిగా నియోజకవర్గాలు ఆక్రమించేసుకుని ఉన్నారు. వీరి మధ్యలో కోడెల శివరాం గోడు పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఆలపాటి రాజా లాంటి నేతకే సీటు లేదు. అటు కొమ్మలపాటి కూడా సీటు త్యాగం చేశారు. అయితే వీరికి ఏదోలా న్యాయం జరిగినట్టే. ఆలపాటిని ఎమ్మెల్సీని చేసేశారు. కొమ్మలపాటి పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉన్నారు. రేపోమాపో చంద్రబాబు బహిరంగ హామీ మేరకు ఆయన కూడా ఎమ్మెల్సీ అవుతారు. ఇప్పటికే ఉన్న ఇద్దరు ఎంపీలు, పలువురు ఎమ్మెల్యేలు.. కమ్మ ఎమ్మెల్సీలకు తోడు కొత్తగా నామినేటెడ్ పదవులు వచ్చిన రాయపాటి శైలజ అటు ఒక కేంద్ర మంత్రిగా పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రిగా జిల్లాలో కోటాలో నారా లోకేష్ ఉండగా.. ఎంత కోడెల కొడుకు అయినా... కమ్మ అయినా శివరాంను ఎవరు ? పట్టించుకుంట?రు ? ఎందుకు దగ్గరకు తీసుకుంటారు ? శివరాం వల్ల పార్టీకి ఎంత మైలేజ్ అన్న లెక్కలేసుకోకుండా చంద్రబాబు, లోకేష్ ఉంటారా ? ఖచ్చితంగా ఆ లెక్క తీస్తే ఆన్సర్ ఏంటో ఆ తండ్రి కొడుకులకే బాగా తెలుసు. కోడెల వారసుడు అయినా ఇప్పుడున్న పరిస్థితుల్లో పొలిటికల్ గా ఆడడానికి శివరాంకు గ్రౌండ్ అంటూ లేదు. సత్తెనపల్లిలో కన్నా కాచుకుని ఉన్నారు. ఆయన తర్వాత ఆయన వారసులు అక్కడ బలంగా పాతుకుపోవడానికి సిద్ధంగా ఉన్నారు. కన్నాను కాదనుకున్నా చాలా మంది టీడీపీ కీలక నేతల కన్ను సత్తెనపల్లిమీదే ఉంది. నరసారావుపేట జనాలు కోడెల ఫ్యామిలీని ఎప్పుడో 2004 ఎన్నికల్లోనూ కాదనుకున్నారు. పైగా మొన్న కూటమి వేవ్‌లో బీసీ కోటాలో అరవింద బాబు నెగ్గారే తప్పా.. అక్కడ టీడీపీ పట్టుకోసమే ఆపసోపాలు పడుతోంది. మొన్న వచ్చిన గెలుపుకూడా ఇరవై ఏళ్ల తర్వాత వచ్చింది. కూటమి ప్రభుత్వం వచ్చి ఇప్పటికే ఏడాది అవుతోంది. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో మహామహులైన వారికి చంద్రబాబు హామీలు ఇచ్చిన వారికి పదవులు వస్తాయా ? రావా ? అన్న సస్పెన్స్ ఉంది. శివరాం నిన్నమొన్నటి వరకు అధిష్టానాన్ని కలవడానికే ఇబ్బందులు పడ్డారు. మరి ఇప్పుడున్న పరిస్థితుల్లో శివరాంకు ప్రభుత్వ పరంగా ఏ నామినేటెడ్ పదవి అయినా వస్తుందా ? అంటే ఆన్సర్ కష్టమే అని చెప్పాలి. ఏదేమైనా శివరాం 2029 పొలిటికల్ ఆశలు కూడా కనుచూపుమేరలో కనపడడం లేదు.

# బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్

భారత ఆర్థిక వ్యవస్థ ఓరేంజ్‌లో దూసుకుపోతోంది అనేక రంగాలపై ఏకకాలంలో పనిచేస్తోంది. దేశ ఆర్థిక వ్యవస్థను పెంచడానికి తయారీ రంగానికి ప్రాధాన్యత ఉన్న చోట ప్రోత్సహిస్తోంది. మరోవైపు, ఎగుమతులను పెంచడంపై ప్రభుత్వం వేగంగా కృషి చేస్తోంది. అటువంటి పరిస్థితిలో, ప్రభుత్వం పడిన కష్టానికి ఇప్పుడు ఫలితం దక్కుతున్నట్లు కనిపిస్తోంది. ఇప్పుడు, ఎగుమతులకు సంబంధించి భారతదేశానికి వచ్చిన వార్తలను బట్టి, ప్రపంచ స్థాయిలో భారతదేశం తన బలాన్ని అమాంతం పెంచుకుంటోంది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, భారతదేశం ఇప్పుడు సముద్ర ఉత్పత్తుల ఎగుమతి పరంగా ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద దేశంగా అవతరించింది. భారతదేశం ఇప్పుడు సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారులలో నాల్గవ అతిపెద్దదిగా అవతరించింది. 2014-15లో 105 దేశాలు భారతీయ సముద్ర ఉత్పత్తులను దిగుమతి చేసుకోగా, 2025 ఆర్థిక సంవత్సరంలో 130 దేశాలు పెరిగాయని వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది. 2024-25లో, భారతదేశం 16.85 లక్షల మెట్రిక్ టన్నుల సముద్ర ఉత్పత్తులను ఎగుమతి చేయగా, 2014-15లో ఇది 10.51 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంది. ఆక్వాకల్చర్ పద్ధతుల్లో పురోగతి, మెరుగైన కోల్డ్ చైన్ మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ నాణ్యత నిబంధనలకు కట్టుబడి ఉంది. దీంతో దేశ సముద్ర ఎగుమతులు 2015 ఆర్థిక సంవత్సరంలో వి5.4 బిలియన్ల నుండి 2024-25 నాటికి వి7.2 బిలియన్లకు పెరుగుతాయని భావిస్తున్నారు. ఈ విస్తరణ భారతీయ సముద్ర ఉత్పత్తులకు పెరుగుతున్న ప్రపంచవ్యాప్తంగా డిమాండ్‌ను, అధిక విలువ కలిగిన మార్కెట్లలోకి ప్రవేశించడానికి ఎగుమతిదారులు చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని ఒక అధికారి తెలిపారు. ఎగుమతి గమ్యస్థానాలు ఈ వైవిధ్యీకరణ మార్కెట్ నష్టాలను తగ్గిస్తుంది. దీర్ఘకాలిక వృద్ధికి అవకాశాలను తెరుస్తుందని ఆయన అన్నారు.సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో భారతదేశం ర్యాంకింగ్ 2014-15లో ఎనిమిదవ స్థానం నుండి నాలుగు స్థానాలు మెరుగుపడింది. ఇది ప్రపంచ మార్కెట్‌లో దాని పెరుగుతున్న పోటీతత్వాన్ని, విశ్వసనీయతను సూచిస్తుంది. గత దశాబ్దంలో భారతదేశ సముద్ర ఎగుమతులు పరిమాణం, విలువ పరంగా బలమైన వృద్ధిని కనబరిచాయని, ప్రపంచ సముద్ర ఆహార వాణిజ్యంలో దేశాన్ని ప్రధాన పాత్రధారిగా నిలబెట్టాయని అధికారి తెలిపారు. ఈ కాలంలో 3.15 శాతం సమ్మేళన వార్షిక వృద్ధి రేటుతో, భారతదేశం ప్రపంచ సగటు వృద్ధి రేటు 2.7 శాతం కంటే ముందుంది, అంతర్జాతీయ మత్స్య రంగంలో దాని వృద్ధి స్థానాన్ని మరింత బలోపేతం చేసింది. జీడీపీ విషయంలో ప్రపంచ అగ్ర దేశాలను వెనక్కినెడుతోంది. భారత్‌లోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెరుగుతుండడం, యువ జనాభా, పట్టణ ఆదాయాలు పెరగడంతో భారత ఆర్థిక వ్యవస్థ క్రమంగా వృద్ధి చెందుతోంది. ఇప్పటికే భారతదేశం ప్రపంచంలోని 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిన విషయం తెలిసిందే.అయితే 2030 నాటికి భారత్ మరింత బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదగనుంది. ఎస్ అండ్ పీ గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ ఈ విషయాన్ని తెలిపింది. 2030 నాటికి 7.3 లక్షల కోట్ల డాలర్ల జీడీపీతో ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదగనుందని తెలిపింది. జపాన్‌ను వెనక్కి నెట్టడం ద్వారా ఆసియాలో అదిపెద్ద రెండో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించనుందని ాడఖ గ్లోబల్ ఇండియా మ్యానుఫ్యాక్చరింగ్ తన తాజా పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ తన నివేదికలో తెలిపింది. ఇదిలా ఉంటే 2021, 2022లో వేగవంతమైన ఆర్థిక వృద్ధి తర్వాత, భారత ఆర్థిక వ్యవస్థ 2023 ఆర్థిక సంవత్సరంలో బలమైన వృద్ధిని చూపుతూనే ఉంది.

ాడఖ గ్లోబల్ ఇండియా మ్యానుఫ్యాక్చరింగ్ అంచనా ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ 6.2 నుంచి 6,3 శాతం పెరగనుందని చెబుతోంది. దీంతో భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా అవతరించనుంది.


ఆసియాలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 7.8 శాతంగా ఉంది. ఈ లెక్కన ఆర్థిక వ్యవస్థ ఇలాగే వృద్ధిలో కొనసాగితే.. భారత్ రెండో స్థానంలోకి రావడం ఖాయంగా తెలుస్తోంది. దేశీయంగా డిమాండ్‌లో బలమైన వృద్ధి కనిపిస్తుండడం సానుకూల అంశమని ఎస్ అండ్ పీ చెబుతోంది.ఇదిలా ఉంటే ప్రస్తుతం ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగల దేశంగా అమెరికా అగ్ర స్థానంలో ఉన్న విషయం తెలిసిందే.

ఆ తర్వాత చైనా రెండో స్థానంలో ఉండగా, మూడో స్థానంలో జపాన్ ఉంది. అయితే ప్రస్తుతం భారత్‌లో కనిపిస్తున్న వృద్ధి ఇలాగే కొనసాగితే 2030 నాటికి భారతదేశ జీడీపీ జర్మనీని అధిగమిస్తుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

ఇక 2039 నాటికి భారత్‌లో 110 కోట్ల మంది భారతీయులకు ఇంటర్‌నెట్ లభించనుందని, 5జీ నెట్‌వర్క్ అందుబాటులోకి రాకవడంతో దేశంలో ఇ-కామర్స్ గణనీయంగా 4జీ నుంచి 5జీ సాంకేతికతకు మారడంతో ఇ-కామర్స్ గణనీయంగా వృద్ధి చెందనుంది.

# శ్రీరామదూతం శిరసా నమామి

# గురువారం హనుమత్ జయంతి




శ్రీరాముడి దాసుడు హనుమంతుడు. 'ఓ రామదూతా! నీకు నమస్సులు' అనే భావోద్వేగంతో ఎంతోమంది భక్తులు హనుమంతుడిని సేవిస్తుంటారు. భగవత్ సేవకు కావాల్సిన అహేతుకమైన నిబద్ధత, అపారమైన శక్తి, అమితమైన భక్తి, అచంచలమైన దాస్యభావం ఆంజనేయుడి సొంతం. రామనామాన్ని స్మరించడం వల్లే ఆయన చిరంజీవిగా నిలిచాడు.

హనుమంతుడు ఎంతో శక్తిమంతుడే కాదు, భక్తిపరంగా అత్యుత్తముడు. భగవంతుడి దాసునిగా జీవించడం వల్లే ఆయన మహోన్నతిని సాధించాడు. నవవిధ భక్తి మార్గాల్లో 'దాస్యం' అనే అంగానికి ప్రతీకగా భాగవతంలో హనుమంతుడిని ప్రస్తావిస్తారు. 'హనుమంతుడు చేసింది ఒక్కటే.. శ్రీరాముడు చెప్పిన విధంగా సేవచేయడం. ప్రశ్నించలేదు, ఆలస్యం చేయలేదు. రాముడు చెప్పిన పనిని శిరసావహించి చేశాడు. లక్ష్మణుడికి ఔషధం తెచ్చే పని అప్పగించగానే.. పర్వతాన్ని ఆసాంతం తీసుకురావడం, రావణుడి నగరాన్ని ధ్వంసం చేయడం ఇలా ఎన్నో దృష్టాంతాలు కనిపిస్తాయి. సర్వదా రామదాసుడిగా ఉండాలనే కోరుకున్నాడు హనుమ. ఆయన మోక్షం కోరుకున్నవాడు కాదు. సర్వలోకాధికారాన్ని ఆశించలేదు. ఆయన కోరుకున్నది ఒక్కటే.. శ్రీరాముడి సేవ చేసే అవకాశమే తరతరాలకు దక్కాలి' అని శ్రీల ప్రభుపాదుల వారు ఆంజనేయుడి రామభక్తిని చాటారు.

భవబంధచ్ఛిదే తస్మై స్పృహయామి న ముక్తయే
భవాన్ ప్రభురహం దాస ఇతి యత్ర విలుప్యతే
(చైతన్య చరితామృత, ఆది లీల 6.42)

'ఓ ప్రభూ! మోక్షం ప్రసాదించాలనుకుంటే ప్రసాదించండి. కానీ, నేను మాత్రం మీ దాస్యభావాన్ని కోల్పోవడాన్ని మాత్రం అస్సలు ఆశించను' అని కోరాడట హనుమ. అంతటి దాస్యభక్తి వీరాగ్రణి ఆంజనేయుడు. ఒకసారి శ్రీరాముడు అగస్త్యమునితో.. 'వాలి, రావణుల శక్తులు.. హనుమంతుడి బలానికి సమానంగా రావు. శక్తి, బుద్ధి, సహనం, ధైర్యం, విజ్ఞానం- ఇవన్నీ ఆంజనేయుడిలో సమపాళ్లలో ఉన్నాయి. లంకను జయించి, సీతామాత సందేశాన్ని తెచ్చిన ఘనత పూర్తిగా అంజనీపుత్రుడిదే' అని అన్నాడట. రామాయణ, భాగవతాది శాస్త్రాల్లో హనుమంతుడి అసామాన్యమైన సాహసోపేత కృత్యాలెన్నో కనిపిస్తాయి. వాస్తవానికి అసంఖ్యాకమైన హనుమంతుడి లీలలను వర్ణించడం మనకు సాధ్యం కానిది. అయితే, నిత్యం శ్రీరాముడి గుణగణ వైభవాన్ని స్తుతించడం హనుమలో ఒక గొప్ప గుణంగా అభివర్ణించవచ్చు. ఎక్కడ శ్రీరామకథా గానం చేస్తారో.. అక్కడ హనుమంతుడు కూడా ఆసీనుడై భక్తుల సేవా సంకల్పాన్ని మరింత బలపరుస్తాడని శాస్త్రాలు చెబుతున్నాయి.

యత్ర యత్ర రఘునాథ కీర్తనం
తత్ర తత్ర కృతమస్తకాంజలిం
బాష్పవారి పరిపూర్ణ లోచనం
మారుతిం నమత రాక్షసాంతకమ్

రామనామ గానం ఎక్కడైతే జరుగుతుందో అక్కడ హనుమంతుడు కూడా ఉంటాడన్నది భక్తుల నమ్మకం. ఈ భక్తాగ్రేసరుడు భక్తకోటికి విలువైన సూచన చేశాడని భాగవతం ద్వారా తెలుస్తుంది.

సురోవసురో వాప్యథ వానరో నరః
సర్వాత్మనా యః సుకృతజ్ఞముత్తమమ్
భజేత రామం మనుజాకృతిం
హరిం య ఉత్తరాననయత్కోసలాన్దివమితి
(శ్రీమద్భాగవతం 5.19.8)

'సురులు గానీ, అసురులు గానీ, నరులు గానీ, వానరులు గానీ, మానవమాత్రునిగా ఈ లోకంలో అవతరించిన దేవాదిదేవుడైన ఆ శ్రీరామచంద్ర ప్రభువును ఆరాధించాలి. భక్తుడు ఆచరించే తృణమాత్రపు సేవనైనా ప్రేమతో స్వీకరించే ఆ స్వామిని సేవించడానికి కఠోర తపస్సులు ఆచరించ అవసరం లేదు. భగవంతుడు ప్రీతి చెందితే, తన భక్తుడికి సార్థకత చేకూరినట్టే. రామచంద్రుడు అయోధ్య వాసులందరికీ తన స్వధామాన్ని (వైకుంఠాన్ని) అనుగ్రహించాడు' అని పలికిన హనుమంతుడి మాటలు రామభక్తులకు కొండంత బలాన్నిస్తాయి.

ఈ కలియుగంలో భగవంతుడిని ప్రసన్నం చేసుకోవడానికి అత్యుత్తమ మార్గం హరినామ సంకీర్తన. ఆంజనేయుడిలా మనం కూడా సేవా దాస్యభావంతో


'హరే కృష్ణ.. హరే రామ' మహామంత్రాన్ని జపిద్దాం. 'హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే హరే రామ హరే రామ రామ రామ హరే హరే' ఈ మంత్రం ద్వారా మనం కూడా శ్రీరాముడి సమీపాన్ని పొందగలం. హనుమంతుడి ఆశీస్సులతో మన భక్తి మరింత పరిపక్వమవుతుంది.

# సంఘ సంస్కర్త,దళిత ఆత్మగౌరవ పతాక భాగ్యరెడ్డి వర్మ

## -నేడు ఆయన జయంతి



దళితులు పంచములు కాదు.. ఆది హిందువులు అంటూనే జోగిని, దేవదాసి వంటి దురాచారాలను రూపుమాపేందుకు ఉద్యమించారు. మన్యం సంఘాన్ని స్థాపించి దళితుల్లో చైతన్యం తెచ్చారు. జగన్ మిత్ర మండలి పేరిట దళిత బాలబాలికలకు విద్య నేర్పించారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డారు. పలు సేవా కార్యక్రమాలతో దళిత జనోద్ధారకుడిగా, సంఘ సంస్కర్తగా, వైతాళికుడిగా నిలిచారు.. భాగ్యరెడ్డి వర్మ. మాదరి భాగయ్యగా జన్మించి సమాజ సేవా కార్యక్రమాలతో భాగ్యరెడ్డి వర్మగా ప్రసిద్ధి చెందిన ఆయన జయంతి ఈ రోజు... నిజాం పాలిత హైదరాబాద్ రాజ్యంలో అనగారిన వర్గాల గొంతుక భాగ్యరెడ్డి వర్మ 1888 సంవత్సరం మే 22 నాడు మాదిరి వెంకయ్య, రంగమాంబ దంపతులకు జన్మించారాయన, తొలిపేరు భాగయ్య అయితే వారి కుల గురువు భాగ్యరెడ్డి అనే పేరు పెట్టారు. (రెడ్డి అంటే పాలకుడు అనే అర్థం కూడా ఉంది) చిన్నప్పటి నుండి సామాజిక స్పృహను అలవరచుకున్న భాగ్యరెడ్డిపై ఆర్యసమాజం, బ్రహ్మసమాజం, బౌద్ధం ప్రభావం కూడా ఉంది. అంటరానితనం, దేవదాసీ వ్యవస్థ, మద్యపానం తదితర రుగ్మతలపై పోరాటాలు చేయడమే కాదు, స్వయంగా దళితులకు విద్య, ఉపాధి, సామాజిక హోదాల కోసం తన వంతు కృషి చేశారు. ఆయన సామాజిక సేవా కార్యక్రమాను చూసి ఆర్యసమాజం వర్మ అనే బిరుదును ఇచ్చింది.. అలా బాగ్యరెడ్డి వర్మ పేరు వచ్చింది.అంబేద్కర్ కన్నా ముందే దేశ వ్యాప్తంగా దళితులకు అనాదిగా జరుగుతున్న అన్యాయాలపై గొంతెత్తిన మహానాయకుడు భాగ్యరెడ్డి వర్మ. తదనంతర కాలంలో బాబా సాహెబ్ తో కలసి ఉద్యమాల్లో పాల్గొన్నారు. ' మేము పంచములం కాదు.. ఈ దేశ మూల వాసులం, ఆది హిందువులం.' అని సగర్వంగా చాటారు. అనగారిన కులాలను ఆది హిందువులు అని పిలవాలని పిలుపునిచ్చారు. భాగ్యరెడ్డి వర్మ సూచన మేరకు హైదరాబాద్, మద్రాసు ప్రభుత్వాలు వారిని ఆది హిందువులుగా గుర్తించాయి. ప్రారంభంలో జగన్ మిత్ర మండలి, ఆ తర్వాత కాలంలోఆది హిందూ మహా సభ పేరిట తన సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 1910లో చాదర్ఘాట్ దగ్గర ఆది హిందూ పాఠశాల ప్రారంభించారు. మహాత్మా గాంధీ ఈ పాఠశాలను సందర్శించారు. కాలక్రమంలో ఆది హిందూ పాఠశాలలు 26కు విస్తరించాయి.భాగ్యరెడ్డి వర్మ సేవలు హైదరాబాద్ (తెలంగాణ) సంస్థానానికే పరిమితం కాలేదు. 1917లో విజయవాడలో అంటరాని కులాల సదస్సును నిర్వహించారు. ఆంధ్ర జిల్లాల్లో కూడా పర్యటించి అనగారిన వర్గాల్లో చైతన్యం తీసుకు వచ్చారు. లక్నో, అలహాబాద్, కలకత్తా తదితర ప్రాంతాల్లో జరిగిన దళిత చైతన్య మహాసభలకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు.. భాగ్యరెడ్డి వర్మ 1939 ఫిబ్రవరి 18న క్షయ వ్యాధితో కన్నుమూశారు. 51 ఏళ్లకే ఆయన అకాల మరణంతో ఆది హిందూ ఉద్యమం, అనగారిన వర్గాల అభివృద్ధి, అభ్యున్నతికి విఘాతం కలిగించింది. భాగ్యరెడ్డి వర్మ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలను గుర్తు చేసుకుందాం.



# నేడు పాటల పూదోట వేటూరి సుందరరామ్మూర్తి వర్ధంతి

వేటూరి గా పిలవబడే వేటూరి సుందరరామ్మూర్తి 1936 న జనవరి 29 న కృష్ణా జిల్లా, మోపిదేవి మండలం పెదకళ్ళేపల్లిలో జన్మించాడు.. మద్రాసులోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఇంటర్మీడియట్, బెజవాడలో డిగ్రీ పూర్తిచేశారు. ఆంధ్ర ప్రభ పత్రిక ఉప సంపాదకుడిగా 1956 నుంచి పదహారేళ్ళపాటు పాత్రికేయ వృత్తిలో ఉన్నారు. సుప్రసిద్ధ తెలుగు సినీ గీత రచయిత గా మరేముందు వేటూరి దైతా గోపాలం ఆ తర్వాత మల్లాది వద్ద శిష్యరికం చేశారు. తొలినాళ్ళలో పాత్రికేయునిగా పనిచేసిన వేటూరి కె.విశ్వనాథ్ దర్శకత్వం వహించిన ఓ సీత కథ ద్వారా సినీ రంగ ప్రవేశం చేశారు. తర్వాత కొన్ని వేల పాటలను రాశారు. వేటూరి సుందరరామ్మూర్తి 8 నంది అవార్డులతో పాటు మొత్తం 14 అవార్డులు, ఒక జాతీయ పురస్కారం అందుకున్నారు. వేటూరి చాలా రకాల పాటలను రాసారు. సంప్రదాయ కవిత్వం దగ్గర నుండి జానపద గీతాల వరకు అన్నింటిలోనూ తన ప్రతిభను నిరూపించుకున్నారు. పండితుల నుండి పామరుల వరకు అందరిని అలరించిన విశిష్ట శైలి ఈయన సొంతం. శ్రీశ్రీ తర్వాత తెలుగు సినిమా పాటకి జాతీయ ఉత్తమ సినిమా పాటల రచయిత పురస్కారాన్ని అందించారు. ఆయన మాతృదేవోభవ సినిమాకి రాసిన రాలిపోయే పువ్వా నీకు రాగాలెందుకే... అనే పాటకి 1994వ సంవత్సరానికి గాను ఈ పురస్కారం వచ్చింది. ఇది తెలుగు పాటకు రెండవ జాతీయ పురస్కారం. అయితే కేంద్ర ప్రభుతం తెలుగు భాషకు ప్రాచీన భాషా హోదా ఇవ్వనందుకు నిరసనగా తన పాటకు వచ్చిన జాతీయ పురస్కారాన్ని తిరిగి ఇచ్చి వేసిన మాతృ భాషాభిమానం ఈయన వ్యక్తిత్వ శైలికి ఒక మచ్చు తునక. తెలుగు పాటకు శ్రీశ్రీ తర్వాత జాతీయ ఖ్యాతిని ఆర్జించి పెట్టింది వేటూరియే. ఆయన ఆఖరి సినిమా బద్రీనాథ్ లో ఓంకారేశ్వరి అనే పాటను అందించారు. 75 సంవత్సరాల వయస్సులో మే 22, 2010 న హైదరాబాదులో గుండెపోటుతో మరణించారు.

# నేడు వైశాఖ బహుళ దశమి హనుమాన్ పెద్ద జయంతి.

## -హిందువులందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు

పుంజికస్థల అనే అప్సరస అంజన అనే వానర కాంతగా జన్మించెను. అతని తల్లి అంజన కథతో సంబంధం కలిగి ఉన్నది. అంజన అనే ఆడ వానరం మరియు కేసరి అనే పురుష వానరం యొక్క కుమారునిగా జన్మించాడు ఆంజనేయుడు. గతంలో అంజన బ్రహ్మ న్యాయస్థానంలో ఒక అప్సరసలా ఉండేది. ఆమె బాల్యంలో ఒక ముని తపోభంగం కలిగించినందుకు శపించబడింది. ఆమె బాల్యంలో , కాళ్ళు ముడుచుకుని ధ్యానంచేసుకుంటున్న వానరాన్ని చూసి , ఆశ్చర్యంతో ఉత్సాహభరితంగా , చిన్నపిల్ల అయిన అంజన వానరం పైన పండ్లు విసిరింది. హఠాత్తుగా ధ్యానానికి భంగం కలిగిన వానరం రూపంలో ఉన్న ముని నిజరూపం ధరించి , కోపంతో అంజనను , ఆమె ఎవరితోనైన ప్రేమలో పడిన్నప్పుడు వానరంగా మారమని శాపం ఇచ్చాడు. అంజన తను చేసిన తప్పు తెలుసుకుని ఆ మునిని క్షమాభిక్ష పెట్టమని యాచించింది. ఆ ముని శాంతించి ఆమె వానర రూపంలో ఉన్నా , ఆమెను ఎవరైతే ఇష్టపడతారో వారినే వివాహం చేసుకొని శివుని అవతారమైన శిశువుకు జన్మ ఇచ్చినప్పుడు ఆమెకు శాప విమోచనం అవుతుందని వరమిచ్చాడు. అందువలన శాపవిమోచనానికి అంజన భూమిపైన జన్మించింది. అడవిలో నివాసం ఏర్పరచుకున్న అంజన ఒక రోజు ఒక పురుషుడిని చూసింది. ఆమె అతనితో ప్రేమలో పడింది. ఆమె ప్రేమలో పడిన మరుక్షణం ఆమె వానర రూపంలోకి మారింది. ఆ మనిషి అంజన వద్దకు వచ్చి తన నామధేయం 'కేసరి' అని , వానరములకు రాజును అని తనను తాను పరిచయం చేసుకున్నాడు. అంజన వానర ముఖం కలిగి ఉన్నా అతనిని చూసి ఆశ్చర్యపోయింది మరియు ఇచ్ఛానుసారం వానరం మరియు మానవరూపాలను మార్చుకోగలిగిన శక్తి గల అతనిని చూసి అబ్బురపడింది. అతను తనను వివాహమాడమని అంజనను కోరాడు. అంజన మరియు కేసరి ఆ అడవిలోనే వివాహం చేసుకున్నారు. అంజన శివుడికి పూజలు జరిపి తపస్సు చేసింది. సంతోషించిన శివుడు ఆమెను కోరిక కోరుకోమన్నాడు. అంజన , ముని శాపవిమోచనం కోసం శివుడిని తన కుమారుడిగా జన్మించమని కోరుకున్నది. శివుడు ఆమె అభ్యర్థనను ఆమోదించాడు. ఆమె వానర ముఖంగల శివుని అవతారమైన శిశువుకి జన్మ ఇచ్చింది మరియు ఈ బాలుడు అంజనాదేవికి జన్మించటం వలన ఆంజనేయుడని , కేసరినందనుడని , వాయుపుత్ర లేదా పవనపుత్ర అంటే వాయువు యొక్క కుమారుడని వివిధ పేర్లతో ప్రసిద్ధి చెందాడు. తన బాల్యదశలో కూడా హనుమ చాలా శక్తివంతమైనవాడు. అతను , తన తండ్రిఅయిన కేసరి , తల్లి , అప్సర అంజన యొక్క శక్తి , వాయువేగం గలవాడు. హనుమ జననం వలన అంజన శాపవిమోచనం పొందింది. భక్తులెందరో హనుమంతుణ్ణి ఆదర్శనీయ దైవంగా ఆరాధిస్తారు. అతణ్ణి మహాబలుడు , బుద్ధిశాలి , కపిశ్రేష్టుడు , సర్వశాస్త్ర పారంగతుడు , స్వామిభక్తి పరాయణుడు , రామదూత అంటూ ఎన్నోవిధాలుగా ప్రస్తుతిస్తారు. తల్లి అంజనాదేవి కనుక అతణ్ని ఆంజనేయుడంటారు. అతని తండ్రి ఎవరనే విషయంలో శివమహాపురాణం , రామాయణం , పరాశరసంహిత మొదలైన గ్రంథాల్లోని వైవిధ్యగాథలతో అతడి దివ్యజననం ముడిపడి ఉంది. హనుమ , ఏడుగురు చిరంజీవు లలో ఒకడు. శ్రీరాముడికి ప్రచండమైన భక్తుడు. అతను లంక రాజు రావణుడి బారి నుండి సీతను కాపాడి తిరిగి శ్రీ రాముడికి అప్పగించాడు. హనుమ కథ , మన జన్మ యొక్క రహస్యం , శక్తి గురించి తెలుసుకోవటంలో మనకు సహాయపడుతుంది. జన్మతః బలసంపన్నుడు అయిన ఆంజనేయుడు ఒకమారు ఉదయించుచున్న సూర్యబింబమును చూచి పండు అనుకొని తినుటకు ఆకాశమునకెగిరెను. అప్పుడు జరిగిన ఘటనలలో ఇంద్రుడు తన వజ్రాయుధంతో ఆ బాలుని దవడ (హనుమ) పై కొట్టెను. అలా కొట్టడం వల్ల ఆ బాలుని దవడకు చొట్ట పడినది. చొట్ట పడిన దవడ కలిగిన వాడవడం చేత హనుమంతుడనే పేరు వచ్చింది. తన కొడుకు దెబ్బ తిన్నందుకు ఆగ్రహించి , వాయుదేవుడు వీచటం మానివేశాడు. అపుడు బ్రహ్మాది దేవతలు హనుమంతున కనేక వరాలిచ్చి వాయుదేవుని శాంతింప జేశారు. ఆంజనేయస్వామి అవతారాలు తొమ్మిది: హనుమంతుడు కూడా దుష్టశిక్షణ , శిష్టరక్షణ కోసం అవతారాలు ఎత్తాడు. అవి తొమ్మిది. హనుమన్నవావతారాలంటారు. పరాశర సంహితలో పరాశర మహర్షి వాటిని వివరించడం జరిగింది. 1. ప్రసన్నాంజనేయస్వామి. 2. వీరాంజనేయస్వామి. 3. వింశతిభుజాంజనేయ స్వామి. 4. పంచముఖాంజనేయ స్వామి. 5. అష్టాదశ భుజాంజనేయస్వామి. 6. సువర్చలాంజనేయ స్వామి. 7. చతుర్భుజాంజనేయ స్వామి. 8. ద్వాత్రింశాద్భుజాంజనేయస్వామి. 9. వానరాకార ఆంజనేయస్వామి. దశమహావిద్యలతో సమానమైన శక్తి కలవాడు ఆంజనేయుడు. హనుమంతుడు తంత్రదేవతలందరిలోకి అధికుడు. ఆంజనేయునికి అష్టసిద్ధులు ఉన్న కారణంగా ఆయనను ఉపాసించిన వారికి మానవాతీత శక్తులు లభిస్తాయి. ఆయన అష్టసిద్ధులు: 1. అణిమాసిద్ధి : శరీర పరిమాణం ఆవగింజంత చిన్నదిగా చేసుకోగల శక్తి. 2. మహిమాసిద్ధి : శరీర పరిమాణం పర్వతమంత పెంచుకోగల శక్తి. 3. లఘిమాసిద్ధి : శరీరం బరువును నువ్వుగింజ కన్నా తక్కువ బరువుగా చేసే శక్తి. 4. గరిమ : శరీరం బరువును పర్వతమంత బరువు పెరిగేలా చేసే శక్తి. 5. ప్రాప్తిసిద్ధి : ఎక్కడికైనా ప్రయాణించగల శక్తి.. దేనినైనా పొందగలిగే శక్తి. 6. పరకామ్యసిద్ధి : ఎవరూ తగ్గించలేని ఆత్మబలాన్ని కలిగిఉండే శక్తి . 7. వశిత్వసిద్ధి : అన్ని జీవులపైనా ఆధిపత్యాన్ని కలిగిఉండే శక్తి. 8. ఈశిత్వసిద్ధి : దేనినైనా సృష్టించగల మరియు దేనినైనా నాశనం చేయగల శక్తి. శ్రీ హనుమంతునికి ప్రదక్షిణాలు ఎలా చేయాలి ?హనుమంతునకు ప్రదక్షిణములు ఇష్టం. ఏ దేవాలయానికి వెళ్ళినా మూడు ప్రదక్షిణాలు చెస్తాం. కాని హనుమంతుని ఆలయానికి వెళ్లినప్పుడు ఐదు ప్రదక్షిణాలు చేయాలి. 'ప్రదక్షిణ నమస్కారాన్ సాష్టాంగాన్ పంచ సంఖ్యాయా' అని ఆర్ష వాక్యం. మామూలుగా ప్రదక్షిణాలు చేసేటప్పుడు కూడా ప్రదక్షిణ శ్లోకాలు చదువు కోవాలి. సకల రోగ , భూతప్రేత పిశాచాది భాధలు తొలగుటకు , అభీష్టసిద్ధికి ప్రదక్షిణాలు సుప్రసిద్దాలు. ప్రదక్షిణాలు చేసి సంతానం పొందిన వారెందరో ఉన్నారు. కాబట్టి భక్తులను ఏ బాధలో ఉన్నా ప్రదక్షిణాలకు ప్రోత్సహించండి. నియమాలు పాటించటం ముఖ్యం. రోజు ఒకే మారు 108 లేదా 54 అదీ చేయలేనివారు 27 పర్యాయాలు చేయాలి. పుష్పములు. వక్కలు , పసుపుకొమ్ములు వంటి వాటిని లెక్కించడానికి వాడటం మంచిది. ప్రదక్షిణాలు చేస్తూ చదవాల్సిన ధ్యానం. 'శ్రీహనుమన్ జయ హనుమాన్ జయ జయ హనుమాన్' హరిమర్కటమర్కటాయనమః శ్లో॥ ఆంజనేయం మహావీరం – బ్రహ్మవిష్ణు శివాత్మకం తరుణార్క ప్రభంశాంతం – రామదూతం నమామ్యహం శ్లో॥ మర్కటే శ మహ్వా త్సాహ – సర్వశోక వినాశన శత్రూన్సంహర మాం రక్ష – శ్రియం దాపయ మే ప్రభో॥ అని చదువు కొంటూ ప్రదక్షిణాలు చేయాలి. కోరిక మేరకు మండలం , అర్ధ మండలం కాని ప్రదక్షిణాలు చేసి చివరిలో స్వామికి విశేషార్చన జరిపించి "యాకృత్తె రేఖ: ప్రదక్షిణై। శ్రీ సువర్చలా సమేత హనుమాన్ సుప్రిత సుప్రసన్నో వరదో భూత్వా మమ అభిష్ట సిద్దం దదాతు" అని జలాన్ని అక్షతలతో వదలి పెట్టాలి. ప్రదక్షిణ కాలంలో బ్రహ్మచర్యం , శిరస్సు మీదనుండి స్నానము , నేలమీద పడక , సాత్వికాహారం వంటి నియమాలు పాటించాలి.

ఆచరణ: భక్తులకు ఏ బాధలు కలిగినా నియమాలు చెప్పివారు ప్రదక్షిణాలు చేయునట్లు ప్రోత్సహించి వారి బాధలు స్వామిద్వారా తొలగునట్లు చేయాలి. హనుమత్ ప్రదక్షిణ ధ్యానం శీలాఫలకంపై చెక్కించి ఆలయాన అతికించాలి. మామూలుగా ఐదు ప్రదక్షిణాలు చేయమని భక్తులకు తెలపాలి.

అభిషేకం: పరమ వైష్ణవ శిఖామణి అయిన హనుమంతుడు రుద్రాంశ సంభూతుడు కాబట్టి ఆయనకు అభిషేకం ఇష్టం. అందులోనూ మన్యు సూక్త అభిషేకిస్తే పరమానంద భరితుడు అవుతాడు , కోరికల్ని తీరుస్తాడు. స్వామి పుట్టిన నక్షత్రం పూర్వభాద్ర రోజు తప్పకుండా చేయాలి. వారం వారం , నిత్యమూ చేయగలగటం మరీ మంచిది.

ఆచరణ : మన్యుసూక్తం నేర్చుకొని భక్తులకు దాని విలువ తెలిపి ప్రతి పర్వదినానా దాతల ద్వారా అభిషేకం జరిపింపజేయాలి.

మంగళ వార సేవ:

మంగళవారంనాడు హనుమంతునకు శరీరంపై సింధూరం పూయటం మంచిది. శరీరమంతా సింధూరం కుదరనివారు మూతికయినా తప్పక పూయాలి. సింధూరార్చన చేయటం , అరటి పండ్లు నివెదించటం చేయాలి. అందుకు కారణమైన విశేషగాధ ఉంది.

శనివార సేవ : హనుమంతుడు శనివారం జన్మించాడు. కాబట్టి ఆయనకు శనివారం ఇష్టమైనది. నాడు యథాశక్తి విశేషార్చన , సహస్రనామాదికం చేయాలి. భక్తులచే అప్పాలు , వడ మాల వంటివి ప్రోత్సహించి చేయించి స్వామికి సంతృప్తి కలిగించాలి.

పంచ సంఖ్య: హనుమంతుడు పంచ (ఐదు) సంఖ్య ఇష్టం కాబట్టి చేసే ప్రదక్షిణాలు , నమస్కారాలు ఐదు చేయాలి. అరటి పండ్లు వంటివి ఏవయినా ఐదు సంఖ్యలలో సమర్పించుట స్వామికి ప్రీతికరం.

# మన మధ్యనే దేశద్రోహులు...

# సిరాజ్, సమీర్, జ్యోతి...

హైదరాబాద్, మే 21, ఒకడేమో దేశంపై కుట్ర చేశాడు. మానవ బాంబులను ఉపయోగించి వీలైనంత మందిని హతమార్చేందుకు ప్లాన్ చేశాడు. మరొకడు యాంటీ ఇండియా గ్రూపులో చేరి దేశంపై సైబర్ వార్‌కు దిగాడు. మరో కిలాడీ లేడీ.. యూట్యూబర్ ముసుగులో దేశ రహస్యాలను శత్రు దేశానికి అమ్మేసింది. ఇలాంటి 17 మంది దేశద్రోహులను గుర్తించిన పోలీసులు.. మిగిలిన వారి జాడ వెలికితీసే పనిలో పడ్డారు. అయితే కరుడు గట్టిన ఈ ద్రేశద్రోహులను.. శుద్ధపూసలని చెబుతున్నారు వారి కుటుంబ సభ్యులు. హైదరాబాద్‌లో పేలుళ్లకు కుట్ర చేసిన కేసులో సిరాజ్, సమీర్ అనే యువకులను అరెస్ట్ చేసిన ఎన్ఐఏ అధికారులు వారినుంచి ఉగ్ర సమాచారం రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. పేలుళ్ల కుట్రపై దర్యాప్తు కొనసాగుతున్న కొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఐసిస్ భావజాలానికి ఆకర్షితులై పేలుళ్లకు సిద్ధపడ్డారు సిరాజ్, సమీర్. తన ఉనికిని చాటుకునేలా జనసాంద్రత ఎక్కువగా ఉన్నచోట భారీ పేలుళ్లకు కుట్ర చేశారు. దీనికి సంబంధించిన ఆధారాలను కూడా సేకరిస్తున్నారు ఎన్ఐఏ అధికారులు. అయితే ఇంత జరుగుతున్నా కూడా తన తమ్ముడు అమాయకుడని చెబుతోంది సమీర్ సోదరి ఆలియా. అతడికి లిఫ్ట్‌ను రిఫేర్ చేయడంతో తప్ప మరో విషయం తెలియదని వాపోతోంది. మరోవైపు వీడియోల మాటున విదేశీ గూఢచర్యం చేస్తూ పట్టుబడింది జ్యోతి మల్హోత్రా అనే యూట్యూబర్. పాక్ ఏజెంట్లతో డీల్స్ కుదుర్చుకుని దేశ రహస్యాలను అమ్మేసింది. ఈమె కేసును విచారించే కొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పెహల్గామ్ ఘటన వెనుక కూడా ఈమె హస్తం ఉందన్న అనుమానాలు బయటపడుతున్నాయి. మిలియన్ల కొద్దీ వ్యూస్‌తో సబ్ స్క్రైబర్స్‌నే కాదు పుట్టిన నేలనూ, కన్నవారినీ అడ్డంగా, నిలువునా మోసం చేసింది ఈ దేశద్రోహి. అయితే ఇంత చేసినా తన కుమార్తెపై ఇసుమంతైనా అనుమానం రాలేదంటున్నాడు ఆమె తండ్రి హరీష్. ఆమె ఢిల్లీ వెళ్లి వస్తున్నట్టు తనకు తెలుసు తప్ప.. పాకిస్తాన్‌కు వెళ్లిన విషయమే తనకు తెలియదంటున్నాడు. జ్యోతి, సమీర్, సిరాజ్‌లే కాదు నిత్యం మనతోనూ ఉండి మనపైనే కుట్రలు చేస్తున్నారు అనేక మంది దేశద్రోహులు. మన మధ్యనే మన చుట్టూ ఉంటూ.. నిశ్శబ్దంగా ఎవరి పనుల్లో వాళ్ళు ఉంటున్నారు. అయితే అదను చూసి దేశంపై దాడికి దిగుతున్నారు. ఇదే క్రమంలో సైబర్ టెర్రరిస్ట్‌గా మారిన జాసిమ్ అన్సారీ అనే వ్యక్తిని గుజరాజ్ ఏటీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో యాంటీ ఇండియా గ్రూపులో చేరి ప్రభుత్వ వెబ్‌సైట్ల్‌పై సైబర్ దాడులు చేశాడు ఈ దేశద్రోహి. ప్రస్తుతం ఇలాంటి ద్రోహుల జాడ కనిపెట్టే పనిలో పడ్డాయి భద్రతా దళాలు. శత్రుదేశంతో చేతులు కలిపి దేశంలో కుట్రలు చేస్తున్న ఇలాంటివారిని వలవేసి పట్టుకుంటున్నారు.

# సీబీఐకు చుక్కలు చూపిస్తున్న

# జీవన్ లాల్

హైదరాబాద్, మే 21,చరిత్రలో తొలిసారిగా సిబిఐ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. అసలు తీయ లాగినా కూడా డొంక కదలకపోవడంతో విస్తు పోతున్నారు. ఈడీ అధికారులతో ఎన్నో ఆర్థిక అక్రమాలకు సంబంధించిన కేసులను చేదించిన చరిత్ర సీబీఐ కి ఉంది. కానీ ఇండియన్ రెవెన్యూ సర్వీస్ కు సంబంధించిన అధికారి జీవన్ లాల్ విషయంలో మాత్రం సిబిఐ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఆర్థిక అక్రమాలకు.. అవకతవకలకు.. లంచాలకు అలవాటు పడిన ఆయన.. ఇష్టానుసారంగా వ్యవహరించాడు. అడ్డగోలుగా సంపాదించి.. కోట్లకు పడగలెత్తాడు. అయితే ఇటీవల 70 లక్షల లంచానికి సంబంధించిన కేసులో సిబిఐ అధికారులకు అడ్డంగా దొరికిపోయిన ఆయన.. ఇప్పుడు జైల్లో ఉన్నప్పటికీ కూడా.. సిబిఐ అధికారులకు చుక్కలు చూపిస్తున్నాడు.వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ తనయుడిగా జీవన్ లాల్ అప్పటి అధికార పార్టీలో తెర వెనుక చక్రం తిప్పాడు. ఆయన ఏకంగా తెలంగాణ ఆదాయపు పన్ను శాఖలో కీలక పోస్టింగ్ సంపాదించాడు. ఆ తర్వాత ఇక్కడ పెద్ద పెద్ద కంపెనీలకు మేళ్ళు చేకూర్చాడు. దానికి ప్రతిగా భారీగా లంచాలు వసూలు చేశాడు. సాధారణంగా లంచాలను పరోక్షంగా అధికారులు వసూలు చేస్తుంటారు. కానీ జీవన్ లాల్ స్టైల్ మాత్రం దానికి పూర్తి విభిన్నం. లంచాల కోసం అతడు ఏకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. అంతేకాదు లంచాలను వసూలు చేస్తూ.. వాటిని తన బినామీ ల పేరు మీద నమోదు చేసేవాడు. షాపూర్జీ పల్లోంజీ గ్రూపునకు సంబంధించిన ఫైల్ క్లియరెన్స్ విషయంలో 70 లక్షల లంచాన్ని జీవన్ లాల్ డిమాండ్ చేశాడు. చివరికి ఆ వ్యవహారం కాస్త సిబిఐ దాకా వెళ్ళింది. దీంతో సిబిఐ దర్యాప్తు మొదలుపెట్టి జీవన్ లాల్ ను అదుపులోకి తీసుకుంది. ఆ తర్వాత అతని వ్యవహారాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుంటే సిబిఐ అధికారులకు మైండ్ పోయినంత పని అయింది. చివరికి అతడు వసూలు చేసిన లంచాలు.. రిజిస్ట్రేషన్ చేసిన ఆస్తులు.. ఇతర వ్యవహారాలు చూసి అధికారులకు దిమ్మ తిరిగిపోయింది. అయితే ఇదంతా ట్రైలర్ మాత్రమేనని.. అసలు సినిమా అంతకుమించి అనే రేంజ్ లో ఉందని సిబిఐ అధికారులు చెబుతున్నారు.. సాధారణంగా అధికారులు లంచాలు వసూలు చేస్తే.. వాటిని పరోక్షంగా వసూలు చేస్తుంటారు. జీవన్ లాల్ మాత్రం వసూలు చేసిన లంచాలను స్థిరాస్తులను కొనుగోలు చేయడానికి ఉపయోగించాడు. పైగా వాటిని తన బినామీ ల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించాడు. ఇంకా కొన్ని ఆస్తులునైతే తన భార్య తరపున బంధువుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకుని.. ఒరిజినల్ డాక్యుమెంట్స్ తన వద్ద పెట్టుకున్నాడు. అనధికారికంగా తెలిసిన సమాచారం ప్రకారం జీవన్ లాల్ ఆస్తులు వందల కోట్లల్లో ఉంటాయని తెలుస్తోంది. హైదరాబాద్ మాత్రమే కాకుండా.. ఏపీలోని విజయవాడ, విశాఖపట్నం.. ఇతర ప్రాంతాలలో అతడికి భారీగా ఆస్తులు ఉన్నట్టు తెలుస్తోంది. లంచాలకు సంబంధించిన కేసులో ఒక అధికారిని అదుపులోకి తీసుకోవడం సిబిఐ చరిత్రలో తొలిసారి. అయితే లంచాల వ్యవహారంలో జీవన్ లాల్ మాత్రమే ఉన్నాడా.. ఇంకా ఎవరైనా ఉన్నారా.. అనే కోణంలో సిబిఐ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# భారత్ కు తలనొప్పుగా మారిన త్రీ బ్రదర్స్

న్యూఢిల్లీ, మే 21, పాకిస్తాన్, టర్కీ, అజర్‌బైజాన్ మధ్య ఏర్పడిన "త్రీ బ్రదర్స్ అలయన్స్" భారతదేశానికి కొత్త భద్రతా ముప్పుగా ఆవిర్భవించింది. ఈ మూడు దేశాలు రాజకీయ, ఆర్థిక, సైనిక రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకుంటూ, కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్‌కు మద్దతు ఇస్తూ భారత్‌కు సవాల్‌గా నిలుస్తున్నాయి. ఈ కూటమి భారతదేశ భద్రతా వ్యవస్థను పరీక్షిస్తున్న నేపథ్యంలో, భారత్ ఇరాన్, ఆర్మేనియా, సైప్రస్, గ్రీస్ వంటి దేశాలతో వ్యూహాత్మక భాగస్వామ్యాలను బలోపేతం చేస్తోంది. 2021లో అజర్‌బైజాన్ రాజధాని బాకులో జరిగిన సమావేశంలో పాకిస్తాన్, టర్కీ, అజర్‌బైజాన్ నాయకులు "త్రీ బ్రదర్స్ అలయన్స్" అనే అనధికారిక కూటమిని ఏర్పాటు చేశారు. ఈ దేశాలను ఐక్యం చేసే కీలక అంశాలు మతం(మెజారిటీ ఇస్లామిక్ దేశాలు), చారిత్రక సంబంధాలు, టర్కీ, అజర్‌బైజాన్‌ల టర్కిక్ వారసత్వం. ఈ కూటమి లక్ష్యం రాజకీయ, ఆర్థిక, సైనిక సహకారాన్ని బలోపేతం చేయడం. ఒకరి ప్రాదేశిక వివాదాలలో మరొకరికి మద్దతు ఇవ్వడం.త్రీ అలయన్స్ కూటమికి టర్కీ అధ్యక్షుడు రెసెప్ ఎర్డోగాన్ ప్రధాన శక్తిగా ఉన్నారు. ఎర్డోగాన్ టర్కీ భౌగోళిక రాజకీయ ప్రభావాన్ని విస్తరించడానికి ఈ కూటమిని ఒక వేదికగా ఉపయోగిస్తున్నారు. 2020లో నాగోర్నో-కరబాఖ్ సంఘర్షణలో టర్కీ అజర్‌బైజాన్‌కు సైనిక మద్దతు అందించి, ఆర్మేనియాపై విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించింది. అదేవిధంగా, పాకిస్తాన్ టర్కీ నుంచి క్రూయిజ్ మిస్సైల్స్, డ్రోన్లు, ఇతర అధునాతన సైనిక సాంకేతికతను పొందుతోంది.త్రీ బ్రదర్స్ అలయన్స్ 2021లో సైనిక విన్యాసాలను ప్రారంభించి, సైనిక సమన్వయాన్ని మెరుగుపరచుకుంది. కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్ వైఖరికి టర్కీ, అజర్‌బైజాన్ బహిరంగంగా మద్దతు ఇస్తున్నాయి. టర్కీ ఐక్య రాజ్య సమితి వేదికలపై కాశ్మీర్ సమస్యను లేవనెత్తడం భారత్‌ను కలవరపరిచింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాక్ ఉద్రిక్తతల సమయంలో, టర్కీ, అజర్‌బైజాన్ పాకిస్తాన్‌కు రాజకీయ మద్దతు అందించాయి. ముఖ్యంగా, టర్కీ అందించిన డ్రోన్లను పాకిస్తాన్ భారత్‌పై దాడులకు ఉపయోగించింది. ఇది ఈ కూటమి సైనిక సహకారం తీవ్రతను సూచిస్తుంది.త్రీ బ్రదర్స్ అలయన్స్ భారత్‌కు భౌగోళిక రాజకీయ సవాలుగా మారింది. ఒబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ నిపుణుడు కబీర్ తనేజా ప్రకారం, ఈ కూటమి భారత్‌కు ప్రాదేశిక స్థాయిలో సమస్యగా ఉన్నప్పటికీ, అంతర్జాతీయ స్థాయిలో పెద్ద ముప్పు కాదని అభిప్రాయపడ్డారు. అయితే, టర్కీ సభ్యత్వం, అజర్‌బైజాన్‌తో సైనిక సహకారం, పాకిస్తాన్‌తో సన్నిహిత రక్షణ సంబంధాలు భారత్‌కు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ కూటమి కాశ్మీర్ సమస్యను అంతర్జాతీయ వేదికలపై లేవనెత్తడం, సైనిక సాంకేతికత బదిలీ, రాజకీయ మద్దతు ద్వారా భారత్‌పై ఒత్తిడి పెంచుతోంది.ఈ సవాలును ఎదుర్కోవడానికి భారతదేశం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఇరాన్, ఆర్మేనియా, సైప్రస్, గ్రీస్ వంటి దేశాలతో సంబంధాలను బలోపేతం చేస్తూ, త్రీ బ్రదర్స్ కూటమి ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రయత్నిస్తోంది.ఆర్మేనియాతో సైనిక సహకారం: అజర్‌బైజాన్‌తో దీర్ఘకాల సరిహద్దు వివాదాలున్న ఆర్మేనియాకు భారత్ సైనికసాయం అందిస్తోంది. భారత్ ఆర్మేనియాకు వెపన్ లొకేటింగ్ రాడార్లు, ఆర్టిలరీ సిస్టమ్స్, రాకెట్ లాంచర్లు, మరియు ఆస్ట్రా మిస్సైల్స్‌ను సరఫరా చేసింది. ఈ చర్యలు అజర్‌బైజాన్‌ను కలవరపరిచాయి.ఇరాన్‌తో భాగస్వామ్యం: అజర్‌బైజాన్‌తో ఉద్రిక్తతలను ఎదుర్కొంటున్న ఇరాన్‌తో భారత్ సంబంధాలను బలోపేతం చేస్తోంది. ఇరాన్‌లోని అజారీ జనాభా అజర్‌బైజాన్‌తో సాంస్కృతిక సంబంధాలను కలిగి ఉండటం వల్ల, ఇరాన్ ఈ కూటమిపై అపనమ్మకంతో ఉంది. భారత్ ఇరాన్‌తో ఆర్థిక మరియు వ్యూహాత్మక సహకారాన్ని పెంచుతోంది.సైప్రస్, గ్రీస్‌తో సంబంధాలు: టర్కీతో ప్రాదేశిక వివాదాలున్న సైప్రస్, గ్రీస్‌తో భారత్ రాజకీయ, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేస్తోంది. సైప్రస్‌కు భారత్ రాజకీయ మద్దతు అందించడం టర్కీని కలవరపెడుతోంది.టర్కీ, అజర్‌బైజాన్‌లు పాకిస్తాన్‌కు రాజకీయ మద్దతు ఇవ్వడంతో భారత్‌తో సంబంధాలు మరింత దిగజారాయి. ఈ నేపథ్యంలో, భారతీయ పర్యాటకులు టర్కీ, అజర్‌బైజాన్ టూర్ ప్యాకేజీలను రద్దు చేస్తూ, సామాజిక మాధ్యమాల్లో బహిష్కరణ పిలుపులు ఇస్తున్నారు. అదనంగా, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం ఒక టర్కీ విశ్వవిద్యాలయంతో ఒప్పందాన్ని రద్దు చేసింది, ఇది భారత్ యొక్క ఆచితూచిన ప్రతిస్పందనను సూచిస్తుంది.త్రీ బ్రదర్స్ అలయన్స్‌కు చైనా పరోక్ష మద్దతు అందిస్తున్నట్లు కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. పాకిస్తాన్‌తో చైనా యొక్క బలమైన ఆర్థిక సంబంధాలు (చైనా-పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్), టర్కీతో పెరుగుతున్న వాణిజ్య సంబంధాలు ఈ కూటమిని మరింత బలోపేతం చేసే అవకాశం ఉంది. భారత్ ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని, ఇండో-పసిఫిక్ వ్యూహంలో యునైటెడ్ స్టేట్స్, జపాన్, ఆస్ట్రేలియా వంటి దేశాలతో సహకారాన్ని పెంచే అవకాశం ఉంది. అదనంగా, భారత్ యొక్క క్వాడ్ భాగస్వామ్యం ఈ కూటమి సవాలును ఎదుర్కోవడంలో కీలకమైన పాత్ర పోషించవచ్చు.

# పెంచిన చార్జీల నుంచి 10 శాతం తగ్గింపు



హైదరాబాద్, మే 21,హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల పెంచిన ఛార్జీలను 10 శాతం మేర తగ్గిస్తున్నట్లు పేర్కొంది. ఈ తగ్గింపు మే 24 నుంచి అమల్లోకి వస్తుందని తెలిపింది.

హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు బిగ్ రిలీఫ్, పెంచిన ఛార్జీల్లో 10 శాతం తగ్గింపుహైదరాబాద్ మెట్రో రైలు యాజమాన్యం...టికెట్ల రేట్ల పెంపుపై మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల పెంచిన మెట్రో ఛార్జీలను సవరించింది. పెంచిన ఛార్జీలను 10 శాతం తగ్గిస్తున్నట్లు తాజాగా ప్రకటించింది.తగ్గిన మెట్రో ఛార్జీలు మే 24 నుంచి అమల్లోకి వస్తాయని తెలిపింది. ఇటీవల కనీస ఛార్జీలను రూ.10 నుంచి రూ.12లకు, గరిష్ఠ ఛార్జీ రూ.60 నుంచి రూ.75కు పెంచుతున్నట్లు మెట్రో రైల్ సంస్థ ప్రకటించిన విషయం తెలిసిందే.

10 శాతం తగ్గింపు

మెట్రో ప్రయాణికులపై భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఛార్జీల తగ్గింపు నిర్ణయం తీసుకున్నామని ఎల్ అండ్ టీ మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. మెట్రోలో ప్రయాణిస్తున్న అల్పాదాయ ప్రజలపై భారం పడకూడదని పెంచిన ఛార్జీలపై 10శాతం తగ్గించినట్లు చెప్పారు.హైదరాబాద్ మెట్రో ఇటీవల ఛార్జీలు పెంచింది. పెంచిన ఛార్జీలు మే 17 నుంచి అమల్లోకి వచ్చింది. కనీస టికెట్ ఛార్జీలు రూ.10 నుంచి రూ.12లకు, గరిష్ట ఛార్జీ రూ.60 నుంచి 75కు మెట్రో యాజమాన్యం పెంచింది.కొత్తగా సవరించిన ఛార్జీలపై 10 శాతం డిస్కౌంట్ అందించనున్నట్లు ఎల్ అండ్ టీ మెట్రో రైల్ లిమిటెడ్ తెలియజేసింది. మొత్తం మూడు మెట్రో కారిడార్లలో అన్ని ఛార్జీల్లో మే 24 నుంచి ఈ డిస్కౌంటు అమల్లోకి వస్తుంది. నిలకడగా కార్యకలాపాల నిర్వహణపై దృష్టి పెడుతూ, ప్రయాణికుల అవసరాలను తీర్చడంలో ముందుండటంలో మెట్రో రైలు నిబద్ధతకు ఇది నిదర్శనంగా నిలుస్తుందని మెట్రో రైలు యాజమాన్యం పేర్కొంది.ఫేర్ ఫిక్సేషన్ కమిటీ సిఫార్సుల మేరకు, అలాగే దీర్ఘకాలంలో మెట్రో కార్యకలాపాలను సుస్థిరంగా నిర్వహించేందుకు సమగ్ర వ్యూహంలో భాగంగా ఛార్జీలు సవరించామని మెట్రో అధికారులు పేర్కొన్నారు. దూరదృష్టితో వ్యవహరిస్తూ, ప్రయాణికులకు అందుబాటు స్థాయిలో సేవలు అందించాలన్న నిబద్ధతతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు."బాధ్యతాయుతమైన పట్టణ ప్రాంత ట్రాన్సిట్ ఆపరేటరుగా, హైదరాబాద్ వాసులకు సమర్ధవంతమైన, అందుబాటు స్థాయిలో మొబిలిటీ సొల్యూషన్స్‌ను అందించేందుకు మెట్రో రైల్ కట్టుబడి ఉంది. మెట్రో కార్యకలాపాలను నిలకడగా కొనసాగించేందుకు ఛార్జీలను సవరించక తప్పలేదు"- ఎల్ అండ్ టీ మెట్రో రైల్ ఎండీ, సీఈవో కేవీబీ రెడ్డిఅయినప్పటికీ ప్రయాణికులపై ఆర్థిక భారం పడనివ్వకుండా చూసేందుకు అత్యంత ప్రాధాన్యతనిస్తాం. ఇందులో భాగంగానే, ప్రయాణికుల ఫీడ్‌బ్యాక్ తో కొత్తగా సవరించిన ఛార్జీలపై 10 శాతం డిస్కౌంటు ఇవ్వాలనే నిర్ణయం తీసుకున్నాం. అందుబాటు ఛార్జీల్లో రోజువారీ ప్రయాణాలకు వీలు కల్పించాలన్న మా చిత్తశుద్ధికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది" -ఎల్ అండ్ టీ మెట్రో రైల్ ఎండీ, సీఈవో కేవీబీ రెడ్డి

మూడు కారిడార్లలో

"2025 మే 24 నుంచి మొత్తం మూడు మెట్రో కారిడార్లలోని అన్ని ఛార్జీల జోన్ల వ్యాప్తంగా ఈ డిస్కౌంటు అమల్లోకి వస్తుంది. మాకు మద్దతుగా నిలుస్తున్న ప్రయాణికులకు కృతజ్ఞతలు" అని ఎల్ అండ్ టీ మెట్రో రైల్ ఎండీ, సీఈవో కేవీబీ రెడ్డి తెలిపారు.హైదరాబాద్ మెట్రో ఇటీవల ఛార్జీలు పెంచింది. పెంచిన ఛార్జీలు మే 17 నుంచి అమల్లోకి వచ్చింది. కనీస టికెట్ ఛార్జీలు రూ.10 నుంచి రూ.12లకు, గరిష్ట ఛార్జీ రూ.60 నుంచి 75కు మెట్రో యాజమాన్యం పెంచింది.

# కబ్జాలపై కుప్పలు, తెప్పలుగా ఫిర్యాదులు

హైదరాబాద్, మే 21, హైడ్రా ప్రజావాణికి సామాజిక ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. పార్కులు, రహదారులు, ప్రభుత్వ స్థలాలు, ప్రజావసరాల స్థలాల కబ్జాపై ప్రజలు హైడ్రాకు ఫిర్యాదు చేస్తున్నారు. ప్రజావాణిలో కబ్జాలపై 59 ఫిర్యాదులు వచ్చాయి.ఖాళీ జాగా కనిపిస్తే కబ్జా చేసేయడం పరిపాటిగా మారిపోయిందని అనుకుని, గమ్మున ఉండడంలేదు హైదరాబాద్ ప్రజలు. ఒకదాని తర్వాత ఒకటిగా పరిష్కారమౌతున్న తీరును చూసి హైడ్రాను ఆశ్రయిస్తున్నారు. హైడ్రాకు ఫిర్యాదు చేస్తే దశాబ్దాల సమస్యకు పరిష్కారం ఇట్టే దొరుకుతోందని గ్రహించి నగరవాసులు పార్కులు, రహదారులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాల కబ్జాపై ఫిర్యాదులు చేస్తున్నారు.హైడ్రా ప్రజావాణికి వచ్చిన 59 ఫిర్యాదుల్లో 70 శాతం సామాజిక ఫిర్యాదులే ఉన్నాయి. టోలిచౌకి హకీంపేటలో బాబా హోటల్ వద్ద రోడ్డును ఆక్రమించి షాపు పెట్టేశారంటూ నివాసితులు ఫిర్యాదు చేశారు. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం సుభాష్‌నగర్‌లో కొంపల్లికి వెళ్లే 50 అడుగుల రహదారి 100 అడుగుల మేర 10 ఫీట్లకే పరిమితమైందని స్థానికులు ఫిర్యాదు చేశారు.కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారంలో సర్వేనంబరు 155లో ప్రభుత్వ ఆసుపత్రికి కేటాయించిన 3500 గజాల స్థలాన్ని కబ్జా చేస్తున్నారని భగత్‌సింగ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి ల్యాండ్ ప్రొటెక్షన్ కమిటీ ప్రజావాణికి ఫిర్యాదు చేసింది. గతంలో మున్సిపాలిటీ అధికారులు కూల్చేసినా దానిని మళ్లీ కబ్జా చేస్తున్నారని పేర్కొంది.

స్మశానాన్ని అమ్మేశారు

ఓయూ కాలనీలో తమ ప్లాట్ ను నలువైపుల మూసివేయడంతోపాటు రహదారి పక్కనే ఉన్న స్మశానాన్ని విక్రయించారని ఓ మహిళ ఫిర్యాదు చేశారు.మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండలం చెంగిచెర్ల గ్రామంలో సర్వే నంబరు 33ల10లో మొత్తం13 ఎకరాల భూమి ఉండగా.. అందులో 6 ఎకరాల్లో మాతా అరవింద్ కాలనీ ఉంది.మిగతా 7 ఎకరాలను సొంతం చేసుకున్న వ్యక్తి తమది దేవాదాయ శాఖ పరిధిలో ఉందంటూ అధికారులకు ఫిర్యాదు చేసి రిజిస్ట్రేషన్లు అవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు.నార్సింగి మండలం మణికొండ మున్సిపాలిటీ పుప్పాలగూడ లోని డాలర్ హిల్స్‌లో ఆక్రమణలను హైడ్రా తొలగించింది. సర్వే నంబరు .104ల1, 106, 113లలో సంతోష్‌రెడ్డితో అతని మిత్ర బృందానికి మొత్తం 60 ఎకరాల భూమి ఉంది. ఇందులోని 30 ఎకరాలలో 1998లో డాలర్‌హిల్స్ పేరిట సంతోష్‌రెడ్డి లే ఔట్ వేశారు. హెచ్ఎండీఏ ప్రిలిమనరీ లే ఔట్ తో మొత్తం 80 శాతం ప్లాట్లు అమ్మేశారు.సరైన సమయంలో చెల్లింపులు, అభివృద్ధి చేయకుండా లే ఔట్ రద్దయ్యేలా ప్రయత్నించారు. సాంకేతిక కారణాలతో 2005లో ఈ లే ఔట్‌ను హెచ్ఎండీఏ రద్దు చేసింది.స్థల యజమానులు కుమ్మక్కయి ఒక అవగాహనకు వచ్చి వ్యవసాయ భూమిగా తర్వాత మార్చుకున్నారు. ఇది అప్పటికే ప్లాట్లు కొన్నవారికి తెలియదు. తర్వాత ఎల్ఆర్ఎస్ ద్వారా అనుమతులు తీసుకుని కొంత మంది ఇళ్లు కట్టుకున్నారు.డాలర్‌హిల్స్ లే ఔట్‌లోని 2 ఎకరాల పార్కు, రహదారులతో పాటు కొన్ని ప్లాట్లను కలిపి పక్కనే ఉన్న 30 ఎకరాల భూమికి జోడించారు. మొత్తం వ్యవసాయ భూమిగా పేర్కొంటూ ఎన్‌సీసీ అనే రియల్ ఎస్టేట్ సంస్థకు సంతోష్‌రెడ్డితో పాటు భూమిపై హక్కు ఉన్నవారు అమ్మేశారు. 2016 నుంచి ఈ వివాదం కోర్టులో ఉంది.కోర్టులో వివాదం ఉండగానే అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదు. అయినా అనుమతులేవీ లేకుండా ఎన్‌సీసీ అక్కడ నిర్మాణాలు చేపడుతోందని డాలర్‌హిల్స్ నివాసితులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఈ నెల 14న క్షేత్రస్థాయిలో అధికారులతో పరిశీలించారు.హైడ్రా కార్యాలయానికి ఇరు పక్షాలను పిలిచి విచారించారు. సంతోష్‌రెడ్డిపై తాము నార్సింగ్ పోలీసు స్టేషన్ లో కేసు కూడా పెట్టామని ప్లాట్ల యజమానులు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఎన్‌సీసీ సంస్థ చేపట్టిన నిర్మాణాలను ఆపడమే కాకుండా.. వాటిని హైడ్రా తొలగించింది.

# ఉత్తమ సేవా పురస్కార సర్టిఫికెట్ అందుకున్న డీఎస్పీ, ఎస్ ఐ.

పోలీసు సేవల క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ లో అన్ని జిల్లాల్లో

ఉత్తమ జిల్లాగా మెదక్ జిల్లా ఎంపిక.

రాష్ట్రం లోనే ఉత్తమ పోలీస్ స్టేషన్ గా నర్సాపూర్.

జిల్లా ఎస్పి శ్రీ. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్.





**గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్, మే, 21ప్రజాబలం ప్రతినిధి :**-పోలీసుల పనితీరు, పోలీసులపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాలను తెలుసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ జనవరి 09 2025 తేదిన క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ ను రాష్ట్ర గౌరవ డి.జి.పి. జితేందర్ ఐపీఎస్ చేతుల మీదగా ఆవిష్కరించగా జనవరి నుండి ఇప్పటివరకు ప్రజలు ఇచ్చిన ఫీడ్బ్యాక్ ఆధారంగా అన్ని జిల్లాలకు ర్యాంక్ ను పొందుపరచినట్లు తెలిపారు.

అందులో జిల్లాలో మెదక్ జిల్లా మొదటి స్థానం ఎంపీక కావడం అభినందనీయమని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ అన్నారు. బుధవారం ఉదయం డీజీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్టిఫికేషన్ కార్యక్రమంలో మెదక్ జిల్లా నుండి అదనపు ఎస్పీ శ్రీ.ఎస్ మహేందర్, రాష్ట్ర గౌరవ డిజిపి చేతుల మీదగా సర్టిఫికెట్ను అందుకోవడం జరిగింది అని అన్నారు. సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో రాష్ట్రంలోనే 10 ఉత్తమ పోలీస్ స్టేషన్ లో మెదక్ జిల్లాకు చెందిన రెండు పోలీస్ స్టేషన్లు ఉండడం మెదక్ జిల్లా పోలీసులు ప్రజలకు అందిస్తున్న సేవలకు నిదర్శనమని అన్నారు. అందులో నర్సాపూర్ పోలీస్ స్టేషన్ కి 1 స్థానం మరియు తూప్రాన్ పోలీస్ స్టేషన్ కు 4వ స్థానం పొందడం జరిగింది ఆయా పోలీస్ స్టేషనులకు నర్సాపూర్ ఎసై శ్రీ. లింగం, తూప్రాన్ ఎసై శ్రీ. శివానందం సర్టిఫికెట్ను రాష్ట్ర గౌరవ డిజిపి జితేందర్ గారి చేతుల మీదగా అందుకోవడం మెదక్ జిల్లా కే గర్వకారణం అని అన్నారు. అదేవిధంగా ఫోక్సో కేసులలో %IO% గా ఉండి 60 రోజుల లోపే ఎక్కువగా చార్జ్ షీట్లను వేసినందుకు గాను తూప్రాన్ డిఎస్పి ఎస్ వెంకట్ రెడ్డి కి రాష్ట్రంలోనే రెండో స్థానం పొంది అడిషనల్ డీజీపీ అనిల్ కుమార్ చేతుల మీదగా సర్టిఫికెట్ను అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తూప్రాన్ ఎస్ ఐ శివానందం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మెదక్ జిల్లా కు మొదటి స్థానం దక్కేలా విశేష కృషి చేసిన సహచర పోలీస్ మిత్రులకు ధన్యవాదములు తెలిపారు. తనకు ఇంతమంచి అవకాశం లభించి డీజీపీ చేతులమీదుగా ఉత్తమ సేవా పురస్కార అవార్డ్ సర్టిఫికేషన్ అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని మరింత బాధ్యతగా విధులు నిర్వహిస్తామని తెలిపారు. తనకు అవార్డ్ రావడానికి వెన్నంటి ఉండి మార్గదర్శనం చేసి ప్రోత్సహించిన పోలీస్ ఉన్నతాధికారులకు,పోలీస్ స్టేషన్ సిబ్బందికి అందరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.




# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి

హయత్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని కుంట్లూర్ లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురుగా వస్తున్న డీసీఎం కారు వేగంగా ఢీకొట్టింది. ఘటనలో ముగ్గురు అక్కడికకక్కడే మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా వుండడంతో హాస్పిటల్ కు తరలించారు.

కారు లో ఇరుకుపోయిన పోలీసులు మృతదేహాలను గడ్డపార సహాయంతో బయటికి తీసారు. మృతులు అదే గ్రామానికి చెందిన యువకులు కావడంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు నెలకొన్నాయి

# ఏసీ కంప్రెసరే కారణం... తేల్చి చెప్పిన ప్రాథమిక నివేదిక

హైదరాబాద్, మే 21, హైదరాబాద్ చార్మినార్ సమీపంలోని గుల్జార్ హౌస్‌లో ఆదివారం తెల్లవారుజామున ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 8 మంది చిన్నారులతో సహా మె?త్తం 17 మంది మృతి చెందారు. ఈ దుర్ఘటన పాతబస్తీలో తీవ్ర విషాదాన్ని నింపింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగాయని ప్రాథమికంగా అంచనా వేసినా.. తాజాగా ప్రమాదానికి గల కారణాన్ని అధికారులు తేల్చారు. ఏసీ కంప్రెసర్ పేలి పోవటం వల్లే మంటలు చెలరేగాయని అన్నారు. ఆ తర్వాత మంటలు క్షణాల్లోనే వ్యాపించినట్లు చెప్పారుచెక్కతో చేసిన మెట్లు, విద్యుత్ మీటర్ బోర్డు, పార్కింగ్‌లో నిలిపి ఉంచిన వాహనాల సీటు కవర్లు, పెట్రోల్ ట్యాంక్ బ్లాస్ట్ కవటం వంటివి క్షణాల్లోనే జరిగిపోయాయని చెప్పారు. జీ+2 ఇంట్లో కింది అంతస్తులో నగల దుకాణం ఉండగా.. రెండో అంతస్తులో ఉన్న ఇంట్లో ప్రహ్లాద్ కుటుంబం నివాసం ఉంటుందని అన్నారు. మె?త్తం 10 గదులకు గాను.. 8 గదుల్లో ఏసీలు ఉన్నట్లు చెప్పారు. ఆ ఇంటికి సరైన వెంటిలేషన్ లేకపోవటంతో ఏసీల వినియోగం పెరిగిందని.. ఎండాకాలంలో ఏసీలను విపరీతంగా వాడడం, కంప్రెసర్లు సైతం ఇరుకు సందులోనే బిగించటంతో వాటిపై ఒత్తిడి పెరిగి కంప్రెసర్ పేలినట్లు అధికారులు వెల్లడించారు. జీ+2 ఇంట్లో కింది అంతస్తులో ముత్యాల దుకాణం ఉంది. రెండో అంతస్తులో ప్రహ్లాద్ కుటుంబం నివాసం ఉంటుంది. మొత్తం 10 గదులు ఉన్నాయి. 7 గదుల్లో ఏసీలు ఉన్నాయి. ఆ ఇంటికి సరైన వెంటిలేషన్ లేకపోవటంతో ఏసీల వినియోగం పెరిగిందని.. ఎండా కాలంలో ఏసీలను విపరీతంగా వాడటం, కంప్రెషర్లు సైతం ఇరుకు సందులోనే బిగించటంతో వాటిపై ఒత్తిడి పెరిగి కంప్రెషర్ పేలినట్లు అధికారులు వివరించారు.ఇక ఈ ఘటనపై మానవ హక్కుల కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఈ దుర్ఘటనను సుమోటోగా స్వీకరించి విచారణకు ఆదేశించింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్, అగ్నిమాపక శాఖ డీజీ, టీఎస్ఎస్‌పీడీసీఎల్‌కు హెచ్ఆర్‌సీ నోటీసులు జారీ చేసింది. ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి నివేదికను జూన్ 30వ తేదీలోగా సమర్పించాలని ఆదేశించింది. కాగా, హైదరాబాద్ నగరంలో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదాల్లో ఇంత మంది మరణించటం ఇదే తొలిసారి. ఈ విషాదకర ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, తెలుగు రాష్ట్రాల సీఎంలు సహా పలువురు సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ. 2 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించాయి.

# ఖమ్మంలో దుర్గం చెరువు తరహా కేబుల్ బ్రిడ్జి

ఖమ్మం, మే 21, హైదరాబాద్ దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి నగరంలో ఒక ప్రముఖ పర్యాటక ప్రదేశంగా మారింది. రాత్రి వేళల్లో వెలిగే రంగురంగుల విద్యుద్దీపాలతో ఇది సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తూనే.. ఒక అద్భుతమైన దృశ్యంగా నిలుస్తుంది. అటువంటి కేబుల్ బ్రిడ్జినే ఖమ్మం పట్టణంలోనూ అందుబాటులోకి రానుంది.ఖమ్మం నగరంలో దుర్గం చెరువు తరహాలో మున్నేరు నదిపై నిర్మిస్తున్న సుందరమైన కేబుల్ బ్రిడ్జి పనులు వేగంగా జరుగుతున్నాయి. దాదాపు రూ.180 కోట్ల వ్యయంతో రూపుదిద్దుకుంటున్న ఈ వంతెన ఖమ్మం నగరానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపును తీసుకురానుంది. వాహనాల రాకపోకలతో పాటు పర్యాటకులు సేదతీరేందుకు వీలుగా విశాలమైన ఫుట్‌పాత్‌లు, రంగురంగుల విద్యుత్ దీపాలు, ఇతర ఆకర్షణీయమైన హంగులు ఏర్పాటు చేయనున్నారు.వచ్చే వర్షాకాలం నాటికి వంతెన పిల్లర్లు స్లాబ్ స్థాయికి చేరుకునేలా పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గత ఏడాది వరదల కారణంగా పనులు నిలిచిపోయినప్పటికీ.. ఈసారి వరదలను తట్టుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే నదికి ఇరువైపులా 15 పిల్లర్ల నిర్మాణం పూర్తయింది. వీటిపై కాంక్రీట్ స్లాబ్‌లను అమర్చే ప్రక్రియ జరుగుతోంది. వంతెనపై నాలుగు వరుసల రోడ్డు నిర్మాణానికి అవసరమైన 128 కాంక్రీట్ సెగ్మెంట్లలో 50 శాతం ఇప్పటికే అమర్చారు.ముఖ్యంగా, నది మధ్యలో నిర్మించాల్సిన రెండు ప్రధాన పిల్లర్లు (ఖ-7, ఖ-8), వీటిపైనే వంతెన తీగల నిర్మాణం ఆధారపడి ఉంటుంది, వాటి కాంక్రీట్ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ ప్రత్యేకమైన కేబుల్ బ్రిడ్జి నమూనా నది మధ్యలో ఎక్కువ పిల్లర్ల అవసరాన్ని తగ్గిస్తుంది. కేవలం ఈ రెండు పిల్లర్ల నుండి అమర్చే బలమైన కేబుల్ బ్రిడ్జి పూర్తి భారాన్ని మోస్తాయి. బ్రిడ్జి 21 మీటర్ల వెడల్పుతో, మధ్యలో డివైడర్‌తో పాటు నాలుగు వరుసల రహదారిని, ఇరువైపులా ఫుట్‌పాత్‌లను కలిగి ఉంటుంది. ప్రస్తుతం పాత వంతెనపై రాకపోకలు నిలిపేశారు. అప్రోచ్ రోడ్డు పనులు వేగంగా జరుగుతుండగా.. త్వరలోనే రాకపోకలను పునరుద్ధరించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. ఈ తీగల వంతెన పూర్తయితే ఖమ్మం నగరం ఒక కొత్త పర్యాటక ప్రాంతంగా మారుతుందని అధికారులు చెబుతున్నారు.

## ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న మెప్మాలు

మహబూబ్ నగర్, మే 21, మెప్మా పరిధిలోని సహాయక సంఘాల్లో అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి.మున్సిపాలిటీల పరిధిలో ఉం డే పొదుపు సహాయక సంఘాల సభ్యుల లె క్కలు పద్దులు చూసేందుకు ప్రభుత్వం ఆర్పీలు ( రిసోర్స్ పర్సన్లు) ఏర్పాటు చేసిం ది. ఆర్పీలు మహిళా సంఘాల సభ్యులకు లోన్లు అందజేయాల్సి ఉన్నది.అయితే ఆర్పీ లు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అవినీతికి పాల్పడుతున్నారు. 50వేల రు ణాలు ఇవ్వాల్సిన చోట లక్ష రూపాయల వరకు కూడా ఇ చ్చి తాము ఆ డిందే ఆట పా డింది పాటగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే మహబూబ్నగర్లో పలువురు ఆర్పి లపై ప్రజావాణిలో ఫిర్యాదులు సైతం చేయడం జరిగింది. మహబూబ్నగర్ జిల్లాలోని మూడు మున్సిపాలిటీలలో 135 మంది ఆర్పీలు ఉన్నారు. ఇలా ఉ మ్మడి పాలమూరు జిల్లాలో 451 మంది పైగా ఆర్పీలు ఉన్నారు.పేదరిక నిర్మూలన కార్యక్రమం లో భా గంగా మహిళా సంఘాల కు వడ్డీలేని రుణా లు ఇవ్వడం కోసం ఏర్పాటు చేసిన మెప్మ జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వం భాదేపల్లి లో 23 మంది ఆర్.పి లను నియమించినది. మహిళా సంఘాల కు బ్యాంక్ ల ద్వారా రుణాలు ఇప్పించేపనికి ఈ సదరు ఆ ర్.పి లు లోన్లు ఇప్పించి లంచవతారం ఎత్తుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నా యి.నిరుపేదలైన మహిళలు స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసుకుని ఆర్.పి ల ద్వా రా రుణాలు మంజూరు చేయాలని వాళ్ల ఇండ్ల చుట్టూ తిరుగుతూ ఉంటే లక్షకు రూ.2 నుంచి 5000 వరకు వసూలు చేస్తున్నట్లు తెలుస్తుంది. అలా కాకుండా మొత్తం గా కో టి రూపాయల లోన్ కు ఒక రేట్ ఫిక్స్ చేసి డబ్బు వసూలు చేస్తున్నట్లు మహి ళా సభ్యులు ఆరోపిస్తున్నారు. మహిళా సాధికారత కో సం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మెప్మా ఉద్దే శం నీరుగారిపోయింది.ఆర్. పి లకు నెల కు6000 జీతం తోపాటు 1500 గౌరవ వేతనంగా మహిళా సంఘాల నుండి తీసుంటూనే ఇలా చేయడంపై మహి ళా సంఘాల సభ్యులు దుమ్మెత్తి పోస్తున్నారు.

# తెలంగాణ సాధించిన కేసీఆర్ కు నోటీసులతో ప్రజలు బాధపడుతున్నారు

## తెలంగాణ భవన్ ప్రెస్ మీట్ లో మాజీ మంత్రి గంగుల కమలాకర్...

జూబ్లీహిల్స్ ప్రజాబలం ప్రతినిధి:తెలంగాణ సమాజం నిన్న ఉలిక్కి పడ్డది
ఇది యావత్ తెలంగాణ సమాజానికి ఇచ్చిన నోటీసు
కాళేశ్వరం ప్రాజెక్టు కింద పంటలు పండించుకున్న రైతులకు ఇచ్చిన నోటీసు
రేవంత్ రెడ్డి కేసీఆర్ కు నోటిసు ఇచ్చి పైశాచిక ఆనందం పొందుతున్నారు
.కాళేశ్వరం ప్రాజెక్టు అంటే ఒక మేడి గడ్డ బ్యారేజ్ కాదు
అనేక పంపులు ,బ్యారేజ్ లు ,రిజర్వాయర్ల ,కాలువలు ,టన్నెల్స్ సమాహారం
మేడిగడ్డ 85 పియర్స్ లో మూడు కుంగిపోతే ప్రాజెక్టు మొత్తం విఫలమైనట్టేనా ?
మార్చి 13 ,2024 లో ఘోష్ కమిషన్ వేసి వంద రోజుల్లో రిపోర్ట్ ఇవ్వడానికి గడువు పెట్టారు
చాలా గడువుల పెంపు తర్వాత మే 31 లోగా రిపోర్టు ఇస్తామని ఘోష్ చెప్పారు
ఇంకా ఎవరిని పిలవం విచారణ పూర్తయ్యిందని ఘోష్ స్వయంగా చెప్పరు
రెడ్డి ఒత్తిడి మేరకే ఘోష్ తన వైఖరి మార్చుకుని కేసీఆర్ ,హరీష్ రావు లకు నోటిస్ ఇచ్చారు
వారికి నోటీసులు చేరక ముందే మీడియా కు లీకు లిచ్చారు
ఈ నోటీసులు పూర్తిగా రాజకీయ దురుద్దేశం ,కక్ష తో కూడుకున్నవి
ఇల్లు కట్టినపుడు బాత్ రూం లో లీక్ అయితే మొత్తం ఇల్లు కూలగొడుతామా ?
బస్సు టైర్ పాడయితే బస్సునే కాల పెడతామా ?
మేడిగడ్డ కు రిపేర్ చేయనందుకు రేవంత్ రెడ్డి మీద కమిషన్ వేయాలి
కేసీఆర్ తెలంగాణ సమాజం కోసం కాళేశ్వరం కట్టారు
గుల్జార్ హౌజ్ ప్రమాద ఘటన వైఫల్యాన్ని డైవర్ట్ చేయడానికే ఇలాంటి చిల్లర రాజకీయాలు
కాంట్రాక్టర్ల నుంచి కమీషన్ ల దందా ను దారి మళ్లించడానికే ఈ నోటీసులు
నోటీసుల పై స్పందన కు ఇంకా గడువు ఉంది
అందరితో చర్చించి విచారణకు హాజరు కావాలా వద్దా అనే దానిపై కేసీఆర్ నిర్ణయం తీసుకుంటారు
కేసీఆర్ వ్యక్తి కాదు ..ఓ శక్తి
తెలంగాణ సమాజం కేసీఆర్ వెంటే ఉంటుంది
తెలంగాణ లో సమైక్య పాలన నాటి రోజులు తేవాలనేదే రేవంత్ కుట్ర
తెలంగాణ ప్రాజెక్టులు ఎండబెట్టి ఆంధ్రా కు నీళ్లు మలపాలనేదే రేవంత్ కుట్ర
ఈ నోటీసులకు బెదరం అదరం
.మాజీ మంత్రి వి .శ్రీనివాస్ గౌడ్ ....
కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు గ్రామాలలోకి వెళ్లలేని పరిస్థితి ఉంది
అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేసింది
హామీల వైఫల్యం నుంచి దృష్టి మళ్లించేందుకే కేసీఆర్ కు నోటీసులు
అబద్దాలు చెప్పినా ప్రజలు నమ్ముతారని రేవంత్ రెడ్డి గతం లో చెప్పారు .ఇపుడు అవే అబద్దాలు చెబుతున్నారు
కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణను సస్యశ్యామలం చేసే ప్రాజెక్టు




అటెన్షన్ డైవెర్ట్ రాజకీయమే కాదు ..గోదావరి నీళ్లు తెలంగాణ కు దక్కకుండా చేసే కుట్ర జరుగుతోంది
మేడిగడ్డ బ్యారేజ్ లేకుండా చేస్తే ఏపీ కి గోదావరి నీళ్లు తరలించే కుట్ర జరుగుతోంది
పోలవరం డయాఫ్రమ్ వాల్ కూలిపోతే విచారణ ఎందుకు చేయలేదు ?
ఎస్ ఎల్ బీ సీ టన్నెల్ ప్రమాదం జరిగితే కమిషన్ లేదు
సుంకి శాల కూలిపోతే కమిషన్ లేదు
వట్టెం పంప్ హౌజ్ మునిగినందుకు కమిషన్ లేదు
కేసీఆర్ కు ఎందుకు నోటీసులు ఇస్తారు
పంజాబ్ రాష్ట్రాన్ని ధాన్యం ఉత్పత్తి లో తెలంగాణ ను దాటించినందుకు కేసీఆర్ కు నోటీసులు ఇస్తారా ?
రైతు బంధు ఇచ్చినందుకు నోటీసులు ఇస్తారా ?
ప్రజలే హామీల వైఫల్యం పై కాంగ్రెస్ కు నోటీసులు ఇస్తున్నారు
కేసీఆర్ కు కాదు మీరు నోటీసులు ఇచ్చింది ..ప్రతి తెలంగాణ రైతు కు నోటీసులు ఇచ్చారు
మేము ప్రజల దగ్గరకే వెళతా%శీ
మేడిగడ్డ బ్యారేజ్ మరమ్మత్తుల కోసం ఒత్తిడి పెంచుతాం
మాజీ మంత్రి సత్యవతీ రాథోడ్ ....
కాంగ్రెస్ ప్రభుత్వం పతనం అంచున ఉంది
పాలన చేతకాక సమస్యలు పరిష్కరించడం చేత కాక కేసీఆర్ కు నోటీసులు ఇచ్చారు
కాళేశ్వరం ఓ సఫల ప్రాజెక్టు
ఎస్ ఆర్ ఎస్ పి ప్రాజెక్టు చివరి ఆయకట్టు దాకా నీళ్లు రావడానికి కాళేశ్వరం ప్రాజెక్టు యే కారణం
ఇసీఆర్ తెలంగాణ ప్రతిష్ట పెంచితే రేవంత్ పరువు తీస్తున్నారు
అందాల పోటీల తో ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారు
తెలంగాణ ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ బీ ఆర్ ఎస్
అందాల పోటీల్లో విదేశీ వనితల కాళ్ళు కడిగి తెలంగాణ మహిళల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్నారు
సీఎం సొంత గ్రామం లో చిన్న గుడి ప్రారంభం కోసం మంత్రివర్గం అంతా వెళ్ళింది
మూడు హెలికాప్టర్లు వాడి ప్రజా ధనం దుర్వినియోగం చేశారు
గిరిజనులకు రేవంత్ చేసిందేమి లేదు
కేసీఆర్ కుటుంబం పై రేవంత్ కక్ష గట్టారు
.రేవంత్ తాటాకు చప్పుళ్ల కు కేసీఆర్ బెదిరేది లేదు
ప్రజా క్షేత్రం లోనే రేవంత్ ఆగడాలను ఎదుర్కొంటాం
ఎమ్మెల్యే డి .సుధీర్ రెడ్డి ....
రేవంత్ రెడ్డి సీఎం గా అధికార దుర్వినియోగం చేస్తున్నారు
సీఎం పదవి వచ్చింది కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడానికి కాదని రేవంత్ గ్రహించాలి
ఈ నోటీసు 70 లక్షల రైతులకు ఇచ్చినట్టుగానే భావిస్తున్నా%శీ
.సముద్రం లో కలిసే గోదావరి జలాలను వాడుకుని తెలంగాణను సస్యశ్యామలం చేసేందుకు కాళేశ్వరం కట్టారు
కాళేశ్వరం కూలిపోయిందని రేవంత్ దివాళా కోరు ప్రచారం చేస్తున్నారు
ఈ విష ప్రచారం మాను కోవాలి
రేవంత్ సీఎం అయ్యాక ఎన్నో ప్రమాదాలు జరిగాయి ..వాటన్నిటి పై కమిషన్ లు వేశారా ?
కేసీఆర్ కుటుంబ సభ్యులను రాజకీయంగా వేధించాలన్న రేవంత్ పప్పులు ఉడకవు
బీ ఆర్ ఎస్ కలిసి కట్టుగా ఉండటం జీర్ణించుకోలేకనే నోటీసుల డ్రామా కు రేవంత్ తెరలేపారు
ఎన్ని కుట్రలు చేసినా బీ ఆర్ ఎస్ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుంది
(ఎమ్మెల్యేలు కే పీ వివేకానంద ,బండారి లక్ష్మరెడ్డి ,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కూడా పాల్గొన్నారు )

## సమాజంలో అహల్య భాయ్ హెూల్కర్ కు ప్రత్యేకమైన చరిత్ర ఉంది : బీజేపీ నేతలు రాణి రుద్రమ రెడ్డి, శిల్పారెడ్డి.



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**సమాజ అభివృద్ధి కోసం అహల్య భాయ్ హెూల్కర్ చేసిన సేవలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ రెడ్డి అన్నారు. అనంతరం బీజేపీ నగర కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాణి రుద్రమ రెడ్డి మాట్లాడుతూ అహల్య భాయ్ హెూల్కర్ యొక్క పోరాటాన్ని, ఆమె చేసిన పాలనను ప్రతి ఒక్కరికి వివరించాలని ఆమె వ్యాఖ్యానించారు. మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి మాట్లాడుతూ అహల్య భాయ్ హెూల్కర్ కు భారతీయ సమాజంలో ప్రత్యేక చరిత్ర ఉందని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. సమత, కార్పోరేటర్ ఉమా రమేష్ యాదవ్, అనంత లక్ష్మి, కిలారి మనోహర్, సుభాషిణి, జ్యోతి, రజిని, నీరజ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ కాళ్లకు మొక్కిన ఐఏఎస్ సీఎస్ సీరియస్ వార్నింగ్

హైదరాబాద్, మే 21 తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అచ్చంపేటలో పర్యటించారు. అక్కడ ఓ సభలో ప్రసంగించారు. ఆ సమయంలో ఐఏఎస్ అధికారి డా. ఎ. శరత్ ఆయన కాళ్లు మొక్కారు. ఈ ఫోటోలు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అచ్చంపేటలోని అమ్రాబాద్ మండలం మాచారంలో ఇందిర సౌర గిరి జల వికాసం పథకానికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మించిన సీతారామాంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్న ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఓ ప్రభుత్వ ఆయన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్ననగా ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీగా పని చేస్తున్న ఐఏఎస్ ఏ.శరత్ ఆయన కాళ్లు మొక్కారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే ఇక్కడ ఐఏఎస్ కాళ్లు మొక్కిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి గమనించనట్టు తెలుస్తోంది. కానీ సోషల్ మీడియాలో ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్ కావడంతో సదరు ఐఏఎస్ అధికారిపై ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది.ఐఏఎస్ అధికారి శరత్ వ్యవహారం వివాదాస్పదం అయింది. దీంతో తెలంగాణ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు సీరియస్ అయ్యారు. ప్రభుత్వ అధికారులందరికీ కీలక సూచనలు చేస్తూ సర్క్యులర్ పంపించారు. ప్రభుత్వ సమావేశాల్లో కానీ.. ప్రజా సమావేశాల్లో కానీ అధికారులు ఎవరూ అనుచితంగా ప్రవర్తించవద్దని స్పష్టం చేశారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరారు. 1968 ఏఐఎస్ రూల్స్ కు అనుగుమంగా మసలుకోవాలన్నారు. అధికారుల ప్రవర్తన ప్రజల్లో నమ్మకం పెరిగేలా ఉండాలి కానీ.. తగ్గేలా ..నవ్వుల పాలయ్యేలా ఉండకూడదన్నారు. ఏఎస్ అధికారులు రాజకీయ నాయకులతో ఉన్నపుడు బాధ్యతగా వ్యవరించాలి అంటూ తెలంగాణ సీఎస్ రామకృష్ణ మండిపడ్డారు. ఐఏఎస్ అధికారులు ఆల్ ఇండియా సర్వీసెస్ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించకూడదని.. ప్రజా సమావేశాల్లో పాల్గొన్నప్పుడు అనుచిత ప్రవర్తన మానుకోవాలని అన్నారు. ఐఏఎస్ అధికారులే ఇలా ప్రవర్తిస్తే ప్రజల్లో అధికారుల పట్ల ఉన్న నమ్మకం తగ్గుతుందని ప్రభుత్వం హెచ్చరించింది. అధికారి ఎల్లప్పుడు పరిపూర్ణ నిజాయితీతో ఉండాలని సూచించింది.

ఇకపై ఇలాంటి చర్యలు జరిగే ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పింది. ఐఏఎస్ అధికారుల అనుచిత ప్రవర్తనపై క్రమశిక్షణ చర్యలు తప్పవని..ప్రజల్లో గౌరవాన్ని నిలబెట్టుకోవాలంటే అధికారుల తీరు మారాలని సీఎస్ చాలా గట్టిగా చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కూడా 1964 తెలంగాణ సివిల్ సర్వీసెస్ రూల్స్ అతిక్రమించొద్దు అని ఆదేశాలు జారీ చేసింది. గతంలో తెలంగాణ సీఎం కేసీఆర్ .. కలెక్టర్ల కార్యాలయాలను ప్రారంభించడానికి వెళ్లినప్పుడల్లా అక్కడి అధికారులు కేసీఆర్ కాళ్లకు మొక్కేవారు. ఐఏఎస్ అధికారులు పూర్తి స్థాయిలో గౌరవాన్ని కోల్పోతున్నారన్న విమర్శలు అప్పట్లో వచ్చేవి. అయితే ఇలా చేయవద్దని అప్పట్లో ప్రబుత్వం కానీ.. ఇంకెవరూ కానీ ఆదేశించలేదు. కానీ ఇప్పుడు మాత్రం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. ఐఏఎస్ శరత్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసి.. అధికారులంతా రూల్స్ పాటించేలా చూడాలని.. సీఎస్ కు సూచించినట్లుగా తెలుస్తోంది. అందుకే సీఎస్ ప్రత్యేకంగా అధికారులకు సందేశం పంపారని అంటున్నారు.

## దేశం కోసం ఎనలేని సేవలు చేసిన వ్యక్తి రాజీవ్ గాంధీ..ప్రణవ్.

- ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి. ,- ఆయన సేవలు గుర్తు చేసుకున్న కాంగ్రెస్ శ్రేణులు. ,- ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రణవ్.



**హుజరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి మే 20**దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్పనేత రాజీవ్ గాంధీ అని,దేశం కోసం వారి చేసిన సేవలు మరువలేనివని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. బుధవారం రోజున రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని బస్ డిపో క్రాస్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ప్రణవ్. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చి అందరికీ విద్యను అందించారని,జవహర్ నవోదయ విద్యాలయాలను ప్రారంభించి ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేశారని, ఇప్పటికీ టెక్నాలజీ వ్యవస్థ ముందుకు పోతుంది అంటే అది రాజీవ్ గాంధీ తీసుకున్న కృషి అని అన్నారు.దేశంలోని పరిశ్రమలకు రాయితీలను కల్పించి అనేక సంస్కరణలను తీసుకువచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, హుజురాబాద్ టౌన్,మండల అధ్యక్షులు తిరుపతి, కిరణ్, హుజురాబాద్ టౌన్,మండల మహిళా అధ్యక్షురాలు పుల్ల రాధ,పుష్పలత,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వరి-స్వామి రెడ్డి, డైరెక్టర్లు,హనుమాన్ దేవాలయ చైర్మెన్ శంకర్,డైరెక్టర్లు,మాజీ మున్సిపల్ చైర్మన్ విజయ్, చెల్పూర్ మాజీ సర్పంచ్ మహేందర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొల్లు బాబు, దశరథం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవీందర్, సోషల్ మీడియా ఇంచార్జి రాజు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వక్ఫ్ ఆస్తులు: అవినీతి ఒక సంఘం యొక్క సంపదను ఎలా హరిస్తోంది

ముస్లిం కమ్యూనిటీ సంక్షేమం కోసం ప్రసాదించబడిన వక్ఫ్ ఆస్తులు, దీర్ఘకాలంగా అవినీతి, ఆక్రమణలు మరియు రాజకీయ అవకతవకలకు గురవుతున్నాయి. భారతదేశం అంతటా, విద్య, వైద్యం మరియు సాంఘిక సంక్షేమానికి తోడ్పాటు అందించడానికి ఉద్దేశించిన వేలాది ఎకరాల భూములు చట్టవిరుద్ధంగా బదిలీ చేయబడ్డాయి, దుర్వినియోగం చేయబడ్డాయి లేదా విలువతక్కువ ధరలకు లీజుకు ఇవ్వబడ్డాయి. దక్షిణాదిలోని కర్ణాటక నుండి ఉత్తరాన ఢిల్లీ వరకు ఉన్న ప్రాంతాలలో ఈ సమస్య యొక్క స్థాయి అస్థిరమైనది. వాటికి బాధ్యత వహించే వక్ఫ్ బోర్డులచే రక్షించబడటానికి బదులుగా, ఈ ఆస్తులను రాజకీయ నాయకులు, బోర్డు అధికారులు మరియు రియల్ ఎస్టేట్ మాఫియాల అనుబంధం ద్వారా క్రమపద్ధతిలో దోచుకున్నారు.

కర్నాటకలో వక్ఫ్ ల్యాండ్ దుర్వినియోగం వెల్లడికావడం ద్వారా వక్ఫ్ బోర్డులకు సంబంధించిన పూర్తి స్థాయి అవినీతిని ఉనతస్థాయిలో అంచనా వేయవచ్చు. 2012లో, కర్ణాటక, 27 వేల ఎకరాల వక్ఫ్ భూముల అక్రమ కేటాయింపులు, దుర్వినియోగాన్ని బయటపెట్టింది. అంచనా వేసిన ఆస్తనష్టం రూ. 2 లక్షల కోట్లు. కర్నాటక వక్ఫ్ బోర్డ్ (%ఖఔదీ%) భూమిలో దాదాపు సగం భూమి అవినీతి కారణంగా కోల్పోయింది, రాజకీయ నాయకులు మరియు రియల్ ఎస్టేట్ మాఫియాలతో కుమ్మక్కైన బోర్డు సభ్యులు దీనికి సహకరించారు. పాఠశాలలు, ఆసుపత్రులు, కమ్యూనిటీ సంక్షేమ సంస్థలను నిర్మించడానికి ఉపయోగించకుండా, ఈ భూములను అక్రమంగా విక్రయించడం లేదా ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం జరిగింది. కుంభకోణం ఎంత పెద్దదైనా, కోల్పోయిన భూమిని తిరిగి పొందేందుకు లేదా బాధ్యులను భాద్యులు చేయడానికి చాలా తక్కువ ప్రయత్నం జరిగింది. అదనంగా, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ప్రస్తుతం ఢిల్లీ వక్ఫ్ బోర్డు (డిడబ్ల్యుబి) మాజీ ఛైర్మన్ అమానతుల్లా ఖాన్పై తీవ్రమైన ఆరోపణలపై దర్యాప్తు చేస్తోంది, ఇందులో అధిక ఆస్తులు కూడబెట్టడం, బోర్డులోని ముప్పై మందికి పైగా వ్యక్తుల అక్రమ నియామకాలు మరియు వక్ఫ్ ఆస్తుల లీజులో అవకతవకలు ఉన్నాయి. ఈ కేసు ప్రత్యేకత ఏమిటంటే, ఈ అక్రమాలకు వ్యతిరేకంగా ఫిర్యాదులను ముస్లిం సమాజానికి చెందిన సభ్యులే దాఖలు చేశారు, ఇది దుర్వినియోగం వల్ల ప్రత్యక్షంగా ప్రభావితమైన వారి నిరాశ మరియు ద్రోహాన్ని హైలైట్ చేస్తుంది. కమ్యూనిటీ సంపదకు సంరక్షకుడిగా పనిచేయడానికి బదులుగా, ఢిల్లీలోని వక్ఫ్ బోర్డు రాజకీయ మరియు ఆర్థిక లాభాల కోసం ఒక సాధనంగా మారింది, ఇది సంస్థపై నమ్మకాన్ని మరింత దిగజార్చింది.

దక్షిణాదిన, తెలంగాణ వక్ఫ్ బోర్డు అనేక భూ ఆక్రమణ కేసుల్లో చిక్కుకుంది, ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాలోని ఘట్కేసర్ మండలం మరియు మేడిపల్లి మండలాల్లో. సంవత్సరాలుగా, ఈ ప్రాంతాల్లోని ముఖ్యమైన వక్ఫ్ భూములను ఆక్రమణదారులు స్వాధీనం చేసుకున్నారు, దీనికి బోర్డు నిష్క్రియాత్మక మద్దతు ఉంది. అనేక సందర్భాల్లో, ఆక్రమణదారులు వక్ఫ్ ఆస్తులపై యాజమాన్యాన్ని దావా వేయడానికి వివిధ కోర్టులలో రిట్ పిటిషన్లు దాఖలు చేశారు మరియు బోర్డు ఈ కేసులను ట్రాక్ చేయడంలో విఫలమైంది లేదా సకాలంలో అప్పీళ్లను న్యాయస్థానాలు వక్ఫ్ బోర్డుకు అనుకూలంగా తీర్పునిచ్చిన చోట, అక్రమ ఆక్రమణలు కొనసాగించడానికి సమర్థవంతంగా అనుమతించడం ద్వారా ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు అధికారులు ఆసక్తి చూపలేదు. అసమర్థత, అవినీతి లేదా రాజకీయ ఒత్తిళ్ల కారణంగా, బోర్డు చర్య తీసుకోకపోవడం వల్ల రక్షించబడాల్సిన సంఘం ఆస్తులు స్థిరంగా నష్టపోతున్నాయి.

వక్ఫ్ బోర్డులలోని సంక్షోభం వ్యవస్థాగత వైఫల్యం యొక్క పెద్ద నమూనాను ప్రతిబింబిస్తుంది. ఈ సంస్థలు సమాజ సంపదను రక్షించడానికి మరియు ఉపయోగించుకోవడానికి స్థాపించబడ్డాయి. ఈ అవినీతి, నిర్లక్ష్య చక్రాన్ని ఛేదించాలంటే తక్షణ సంస్కరణలు అవసరం. వక్ఫ్ బోర్డు కార్యకలాపాల్లో మరింత పారదర్శకత, నిర్వహణకు బాధ్యులైన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు మరియు వక్ఫ్ ఆస్తులను ట్రాక్ చేయడానికి మరియు రక్షించడానికి డిజిటల్ ల్యాండ్ రిజిస్ట్రీని అమలు చేయడం చాలా కీలకమైన దశలు. అదనంగా, లావాదేవీలను పర్యవేక్షించడానికి మరియు ఆక్రమణలపై చట్టపరమైన పోరాటాలు శ్రద్ధగా కొనసాగించడానికి స్వతంత్ర పర్యవేక్షణ సంస్థలను ఏర్పాటు చేయాలి. అటువంటి వ్యవస్థాగత మార్పులు లేకుండా, వక్ఫ్ ఆస్తుల దోపిడి నియంత్రణ లేకుండా కొనసాగుతుంది, ఇది సమాజాన్ని ఉద్ధరించడానికి మొదట రూపొందించబడిన వ్యవస్థను మరింత బలహీనపరుస్తుంది. వక్ఫ్ ఆస్తుల భవిష్యత్తు ఈ బోర్డులు దోపిడీకి వాహనాలుగా మారకుండా వాటి ఉద్దేశించిన ప్రయోజనం కోసం సంస్కరించవచ్చా అనే దానిపై ఆధారపడి ఉంటుంది. ఈ అమూల్యమైన కమ్యూనిటీ సంపద శాశ్వతంగా కోల్పోయే ముందే చర్య తీసుకోవాల్సిన సమయం ఇప్పుడు ఆసన్నమైంది.

# ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్పవరం యోగా

**యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఘనత ప్రధాని మోదీదే**

**ప్రతి ఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలి**

**విశాఖ వేదికగా జూన్ 21న ప్రతిష్టాత్మకంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం**

**ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకూ 5 లక్షల మందితో కార్యక్రమం**

**రికార్డు సృష్టించేలా నేటి నుంచి నెలరోజులపాటు యోగాంధ్ర -2025 నిర్వహణ**

**మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్లమంది యోగాలో పాల్గొనేలా సంకల్పించామన్న సీఎం**

అమరావతి, మే 21 :- ప్రపంచానికి భారతదేశం అందిస్తున్న గొప్ప వరం యోగా అని, యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఘనత ప్రధాని నరేంద్రమోదీకే దక్కుతుందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 21న విశాఖలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరవుతారని చెప్పారు. నేటి నుంచి నెలరోజుల పాటు యోగాంధ్ర-2025 నిర్వహిస్తామన్నారు. జూన్ 21న ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకూ 5 లక్షలమందితో కార్యక్రమం జరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా యోగాంధ్ర వెబ్ సైట్ ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు.

యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఘనతే మోదీదే

యోగా అనేది మన దేశానికి వారసత్వంగా వస్తోంది. భారతీయ జీవన విధానంలో ఒక భాగం. దీనికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చింది ప్రధాని మోదీయే. ఒకప్పుడు ప్రపంచంలో ఎక్కడెక్కడి నుంచో వచ్చి మన దేశంలో చదువుకునేవారు. రానురాను విదేశీ దాడులతో అంతా కనుమరుగైంది. మళ్లీ ఇప్పుడు యోగా విలువ ప్రపంచానికి తెలిసేలా ప్రధాని మోదీ చేశారు. 2014 డిసెంబర్ లో యునైటెడ్ నేషనన్ జనరల్ అసెంబ్లీ ఆమోదించి ప్రపంచమంతా యోగా దినోత్సవం జరపాలని నిర్ణయించింది. యోగా అనేది ఒక ప్రాంతానికో, ఒక మతానికో సంబంధించినది కాదు. ప్రపంచంలో అన్ని దేశాల్లో, మన దేశంలోని అన్ని ప్రాంతాల్లో జరుపుకునే కార్యక్రమం. మనిషి జీవితంలో మెరుగైన జీవన ప్రమాణాలకు నాంది యోగా. నేటి ఆధునిక యుగంలో అందరూ పరుగులు పెడుతున్నారు. టెక్నాలజీతో ఒత్తిడికి గురవుతున్నారు. ప్రతి దానికీ టెన్షన్ పడుతున్నారు. లైఫ్ మెకానికల్ గా మారుతోంది. వీటన్నంటిని నుంచి ఉపశమనం రావాలంటే యోగా ఒక్కటే మార్గం. ప్రధాని మోదీ దీక్షతో, పట్టుదలతో ఈ కార్యక్రమం చేస్తున్నారు కాబట్టి మనవంతుగా ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉంది.

ఏపీ చరిత్రలో నూతన అధ్యయనం


రికార్డు సృష్టించేలా నేటి నుంచి నెలరోజుల పాటు యోగాంధ్ర-2025 నిర్వహిస్తాం. ఫోటోల కోసమో , ఈవెంట్ల కోసమే చేసే కార్యక్రమం కాదు. నెల మొత్తం పలు కార్యక్రమాలు నిర్వహించి యోగాపై ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకురావాలని నిర్ణయించాం. విశాఖ ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు 5 లక్షల మందితో ఉదయం 7 నుంచి 8 గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తాం. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్లమందికి తగ్గకుండా కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం. 10 లక్షలమందితో యోగా కోర్సులు చేయించి వారికి సర్టిఫికెట్లు కూడా అందజేయాలని నిర్ణయించాం. సముద్రం పక్కన ఇలాంటి యోగా నిర్వహించడం అరుదైన విషయం. సముద్ర తీరాన, ప్రకృతి ఒడిలో జరిగే ఈ కార్యక్రమం ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

యోగాపై ప్రజల్లో చైతన్యం తీసుకొస్తాం

జూన్ 21న యోగా దినోత్సవానికి ప్రధాని మోదీ హాజరవుతున్నందున మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని మంత్రుల బృందం దిశానిర్దేశం చేస్తుంది. పలు యూనివర్సిటీలు, పబ్లిక్, ప్రైవేటు సంస్థల్లోని వాలంటీర్లు, మహిళలు, వృద్ధులు, పోలీసులు, ఉద్యోగులు యోగా దినోత్సవంలో భాగస్వాములు కావాలి. అలాంటివారికి ధ్రువపత్రాలు కూడా అందజేస్తాం. పట్టణాలు, నగరాల నుంచి గ్రామస్థాయి వరకూ యోగాభ్యాసన కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మన రాష్ట్రంలో రూ. 5 కోట్ల కంటే ఎక్కువ ఆదాయం వచ్చే ఆలయాలు 21 ఉన్నాయి. అమరావతి బుద్ద స్థూపం, లేపాక్షి శిల్పారామం, గండికోట, అరకు, లంబసింగి, కోనసీమ , అఖండ గోదావరి ఇలా 100 పర్యాటక, ఆధ్యాత్మిక ప్రదేశాల్లో యోగా ప్రాముఖ్యతను వివరించే ఏర్పాట్లు చేశాం. ప్రధాని మోదీ ప్రపంచమంతా యోగాను ప్రమోట్ చేస్తున్నప్పుడు మనకూ బాధ్యత ఉంటుంది కదా. ఎలక్ట్రానిక్, ప్రింట్, సోషల్ మీడియా కూడా చొరవ తీసుకుని యోగాను ప్రమోట్ చేయాలి. మంచి కంటెంట్ తో ఆర్టికల్స్ రాయాలి. మంచి వీడియోస్ తయారుచేయాలి. మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగాతో అసోసియేట్ చేసుకుని 2 వేలమంది యోగా శిక్షకులను తయారుచేస్తాం. పాఠశాలలో రెండు వేల మందిని తయారుచేస్తాం. యోగా ప్రాముఖ్యత తెలిపేలా స్కూల్ సిలబస్ లో పెడతాం. స్కూళ్లు మొదలవగానే గంట సేపు విద్యార్థులకు యోగా శిక్షణ ఇప్పిస్తాం. యోగా గురించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన వాలంటీర్లకు జూన్ 21న ప్రధాని సభలో పాల్గొనే అవకాశం కల్పిస్తాం.

ఆరోగ్యమే మహాభాగ్యం

అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషమే స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యం. మన సమస్యలకు చక్కటి పరిష్కారం యోగా. అందరూ రోజూ ఒక గంట ప్రాణాయామం, ఆసనాలు, మెడిటేషన్ చేయాలి. వీటిని ప్రాక్టీస్ చేస్తే ఒత్తిడి మాయమై పనిని ఎంజాయ్ చేస్తారు. యోగా కోసం ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఈషా, పతంజలి, బ్రహ్మ కుమారీస్ ఇలాంటి అసోసియేషపోలు దేశవ్యాప్తంగా పనిచేస్తున్నాయి. వీరితో నేను ఎన్నో ఏళ్లుగా



అసోసియేట్ అవుతున్నారు. అప్పట్లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ రవిశంకర్, ఈషా సద్గురు వాసుదేవ్ తో ఐఏఎస్ , ఐపీఎస్, మంత్రులకు నేను క్లాసులు పెట్టించాను. బ్రహ్మకుమారీస్ ప్రపంచమంతా యూనిట్లు పెట్టారని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు.

మీడియా సమావేశంలో మంత్రి సత్యకుమార్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పోలీస్ శాఖలో పెద్ద ఎత్తున మార్పులు

## తూప్రాన్ డిఎస్పీగా జె. నరేందర్ గౌడ్




**గజ్వేల్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి :-** తెలంగాణలో పోలీస్ శాఖలో పెద్ద ఎత్తున మార్పులు చోటుచేసుకున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిఎస్పీలు మరియు ఏసీపీ ల స్థాయిలో మొత్తం 77 మంది అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డిజిపి జితేందర్ సోమవారం కీలక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బదిలీలతో పాటు కొంతమందికి కొత్తగా పోస్టింగులు కేటాయించబడ్డాయి .

రాచకొండ కమాండ్ కంట్రోల్ ఎసీపీ గా విధులు నిర్వహిస్తున్న జె. నరేందర్ గౌడ్ తూప్రాన్ డిఎస్పి గా నియమితులయ్యారు .ఇక్కడ డిఎస్పీగా విధులు నిర్వహించిన సోమ వెంకటరెడ్డి సైదాబాద్ ఏసీపీగా బదిలీ అయ్యారు .రాష్ట్ర ప్రభుత్వం సోమవారం 77 మంది ఏసీపీ డిఎస్పి స్థాయి అధికారులను బదిలీ చేస్తూ తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు ఏసిపి డిప్యూటీసూపర్డెంట్ అఫ్ పోలీస్ డిఎస్పి భారీ స్థాయిలో బదిలీ చేస్తూ రాష్ట్రంలో పటిష్టమైన పరిపాలన అందించుటకు సూచికగా రాష్ట్ర ప్రభుత్వం భారీ స్థాయిలో బదిలీలు చేపట్టినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ నిర్ణయం పోలీస్ వ్యవస్థలో మరింత సమర్థత ,పారదర్శకత కోసం తీసుకున్నట్లు భావిస్తున్నారు .

## కాంగ్రెస్ ఇలాంటి చిల్లర ప్రయత్నాలు మానుకోవాలి

## ప్రజల దృష్టి మళ్లించేందుకే నోటీసులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మే 21(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి:కాళేశ్వరం ప్రాజెక్టుతో బీడు భూములకు జీవం పోసిన కేసిఆర్ హరీష్ రావు లను విచారణ పేరుతో వేధించడం కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయాలకు నిదర్శనం అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు,కెసిఆర్ పాలన దేశానికే ఆదర్శంగా నిలిపినందుక కేసీఆర్ హరీష్ రావు లకు నోటీసులు ఇస్తున్నారంటూ మండిపాటు.ప్రజల దృష్టి మళ్లించేందుకే కమిషన్లు ,నోటీసుల పేర్లతో కుట్రలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు.కాంగ్రెస్ ఇలాంటి చిల్లర ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు,ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే విధంగా దృష్టి పెట్టాలని సూచించారు,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి మాజీ మంత్రి హరీష్ రావు కి కాంగ్రెస్ కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు తీవ్రంగా ఖండించారు ...

## దేశ సేవకు జీవితాన్ని ధారపోసి భరతమాత ఒడిలో తుదిశ్వాస వదిలిన దివంగత ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ..సత్యం శ్రీరంగం

### సరికొత్త చరిత్రను దేశం లిఖించేలా అడుగులు వేసిన రాజీవ్ గాంధీ ఎప్పటికీ చిరస్మరణీయుడే...



**కూకట్పల్లి (ప్రజబలం) మే 21:**దేశంలో సాంకేతిక విప్లవానికి పునాదులు వేసి ఆధునిక భారత్ కు బాటలు వేసిన దార్శనికులు మాజీ ప్రధాని, భారత రత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కెపిహెచ్ బి కాలనీ లోని రాజీవ్ సర్కిల్ దగ్గర డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన మాజీ కేంద్ర మంత్రివర్యులు సర్వే సత్యనారాయణ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దేశ సేవకు జీవితాన్ని ధారపోసి భరతమాత ఒడిలో తుదిశ్వాస వదిలిన రాజీవ్ గాంధీ. ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడిగా ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి సమర్ధవంతంగా సుస్థిరపాలన అందించిన రాజకీయ నాయకుడిగా రాజీవ్ గాంధీ చరిత్రలో నిలిచారని, రాజకీయాలంటే ఇష్టం లేకపోయినా ప్రధానమంత్రిగా చరిత్రలో నిలిచిపోయే విధంగా శాస్త్ర సాంకేతిక రంగం వృద్ధికి ఊతమిచ్చారని అన్నారు. భారతదేశానికి నూతన దిశను చూపిన మహానాయకుడు అని, 21వ శతాబ్దం భారతానికి తగిన సాంకేతికత, ఐటీ విప్లవం,యువతలో నూతన ఆశలు నూరిపోసిన వ్యక్తి రాజీవ్ గాంధీ. గ్రామీణ అభివృద్ధి, విద్య, ఆరోగ్యం రంగాల్లో ఆయన దూరదృష్టితో అమలు చేసిన పథకాలు ఇవాళా కూడా దేశానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి అన్నారు. భారత్ లో సాంకేతిక విప్లవానికి ఆరాధ్యుడైన రాజీవ్ గురించి ఎంత చెప్పిన తక్కువే, ఇప్పుడు మనం ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ ను అనుసరిస్తున్నామంటే అందుకు నాడు సాంకేతిక రంగానికి రాజీవ్ గాంధీ వేసిన బీజాలే కారణం అని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించిన రాజీవ్ గాంధీ, గ్రామ పంచాయతీ వ్యవస్థను బలపరిచారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ, సీఎం రేవంత్ రెడ్డి ఆయన ఆశయాలను కొనసాగిస్తున్నారు అని, కాంగ్రెస్ పార్టీ ఆయన కలలను సాకారం చేయడంలో ముందుండి నడుస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ కార్యదర్శి గాలి బాలాజీ, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏఎంసీ చైర్మన్ పుష్పా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, సాధు ప్రతాప్ రెడ్డి, కాంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, సంజీవ్ రావు, మేకల మైకేల్, కొండల్ రెడ్డి, తూము సంతోష్, అరవింద్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్లు ఫణింద్ర, సుధాకర్ రెడ్డి, మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, గంధం ఏసు రాజు, సప్పిడి భాస్కర్, నర్సింహా యాదవ్, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, మహిళా అధ్యక్షురాళ్లు పొన్నం రజిత, మారుతీ, భారతమ్మ, జోజమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాళ్లు జ్యోతి, బండి సుధా, మధు మోహన్, అనిల్ యాదవ్, పొడుగు అప్పారావు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేములవాడ నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ సమావేశం.

## ముఖ్య అతిథిగా హాజరైన రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం )** మంగళవారం రోజున వేములవాడ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ సమావేశం వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్ లో గల మహాలింగేశ్వర గార్డెన్లో జరిగింది. ఈ సమావేశంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, పిసిసి పరిశీలకులు ఫక్రుద్దీన్, కృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా నూతనంగా ఏఐసీసీ సెక్రటరీ గతంలో ఎన్ఎస్ యు ఐ అధ్యక్షురాలుగా, పార్లమెంటు సభ్యులుగా, ఇప్పుడు తెలంగాణ ఇన్చార్జిగా మీనాక్షి నటరాజ్ న్ క్షేత్రస్థాయిలో పార్టీ స్థానిక సంస్థల్లో కూడా విజయం సాధించాలని పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

ఎవరైతే గ్రామ కాంగ్రెస్ పార్టీని నడపగలుగుతారో వారినే గ్రామ అధ్యక్షుడిగా ఎన్నుకోవాలని కార్యకర్తలకు సూచించారు.

మండల అధ్యక్షుని ఎన్నిక సమిష్టిగా నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. మీ అందరి కృషి, శ్రమతో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది అన్నారు.

గతంలో అమలవుతున్న కార్యక్రమాలు తీసివేయకుండా కొనసాగిస్తూనే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,500 రూపాయలకే వంట గ్యాస్, సన్న వడ్లకు 500 బోనస్, సన్న బియ్యం పంపిణీ, రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు మొదలగు కార్యక్రమాలు అమలు చేస్తున్నమని తెలిపారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతి ఇంటికి తీసుకుపోయి అన్ని ఎన్నికలలో పార్టీ ని గెలిపించే బాధ్యత కార్యకర్తలదే అని మంత్రి పేర్కొన్నారు.

గ్రామ, మండల, జిల్లా కాంగ్రెస్ నేతలు పార్టీ అధికారంలోకి రావడానికి ఎలా కష్టపడ్డారో ఇప్పుడు కూడా క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలు



తీసుకోవాలన్నారు.

నీటిపారుదల పథకాలు కలికోట సూరమ్మ చెరువు, అప్పర్ మానేరు పనులు పూర్తి చేస్తున్నామన్నారు.

శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆశీర్వాదంతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని, ఆర్థికంగా తెలంగాణ రాష్ట్రాన్ని చిన్న భిన్నం చేసి పోయారని, ఆర్థికంగా రాష్ట్రానికి కొంత ఇబ్బంది ఉన్న మాట వాస్తవమే అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రతి పౌరుడు తెలుసుకొనేలా చేయడం జరిగిందన్నారు. ప్రతి పథకం పేదవాడికి అందేలాగా చేస్తున్నామన్నారు. నిన్న ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభించామని తెలిపారు. సోలార్ ద్వారా మోటార్ సిస్టం అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. నిన్న 12,600 కోట్ల రూపాయలతో అచ్చంపేటలో ఈ పథకం ప్రారంభించుకున్నమని తెలిపారు. రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.

హుస్నాబాద్ నియోజకవర్గంలో 1200 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేస్తే,200 ఇండ్లు కూడా నిర్మించలేదన్నారు. 230 ఇండ్లు ముల్కనూరులో సీఎం దత్తత తీసుకున్న గ్రామలో ఉన్నాయని తెలిపారు.

మేము ఒక సంవత్సరంలోనే 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని పేర్కొన్నారు. పేదలలో, పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామన్నారు. ప్రతిపక్షాలు ప్రతిదీ రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని కార్యకర్తలకు హితువు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట అమలు చేస్తుందని పేర్కొన్నారు. వేములవాడ నుండి ముంబైకి ఏసి బస్సు పోయేలా ప్రారంభం చేసుకుంటున్నామని తెలిపారు. వేములవాడ ఆలయ అభివృద్ధిలో శృంగేరి పీఠాధిపతి చెప్పిన సలహా మేరకే అభివృద్ధి జరుగుతుందని, ఇందులో వ్యక్తిగత రాజకీయానికి అవకాశాలు లేవన్నారు.

వేములవాడ ఆలయ అభివృద్ధిలో వ్యాపారస్తులను ఇబ్బందులు పెట్టాలని మాకు లేదని, ఆలయంలో పూజా కార్యక్రమాలకు ఇబ్బందులు లేవని పేర్కొన్నారు. భక్తుల మనోభావాల మేరకే ఆలయ అభివృద్ధి జరుగుతుందన్నారు. దీన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు వివరించారు.

మండలాలలో, గ్రామాలలో పార్టీ పునర్నిర్మాణం జరగాలన్నారు. అనుబంధ సంఘాలు, యువజన సంఘాలు బలోపేతం కావాలన్నా రు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి, అన్ని మండల కేంద్రాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సౌత్ ఏషియన్ సెస్టోబాల్ ఛాంపియన్షిప్ పోటీలలో భారత్ కు ద్వితీయ స్థానం.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** శ్రీలంకలో ఈనెల 14వ తేదీ నుండి 19వ తేదీ వరకు నిర్వహించబడిన రెండవ సౌత్ ఏషియన్ సెస్టోబాల్ ఛాంపియన్షిప్ పోటీలలో భారత జట్టు గౌరవప్రదమైన రెండవ స్థానాన్ని దక్కించుకుంది. ఈ జట్టులో తెలంగాణ రాష్ట్రం రాజన్న సిరిసిల్ల జిల్లా చెక్కపల్లి గ్రామానికి చెందిన యువకుడు ఎడవల్లి అనిల్ పాల్గొనడం జిల్లా ప్రజలందరికీ గర్వకారణంగా నిలిచింది.

ఎడవల్లి అనిల్ తన అద్భుతమైన ప్రదర్శనతో భారత జట్టు గెలుపులో కీలకంగా తోడ్పడ్డాడు. అంతర్జాతీయ స్థాయిలో తన ప్రతిభను చాటిన అనిల్ భారతదేశ జెండాను మరింత ఎత్తుకు ఎగిరేసేలా చేశారు. అతని కృషి, పట్టుదల, నైపుణ్యం భారత జట్టు విజయానికి మద్దతుగా నిలిచాయి.

ప్రపంచ వేదికపై తన ప్రతిభను చాటిన అనీల్ ఈ తరం యువతకు ఆదర్శంగా నిలిచాడు. ఇలాంటి విజయాలు రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి మరిన్ని సాధించి విజయా శిఖరాలను అధిరోహించాలని, ప్రతిభావంతులు ముందుకు రావడానికి ప్రేరణగా మారుతాయి అని చెక్కపల్లి గ్రామస్తులు కొనియాడారు.

అంతర్జాతీయ మైదానంలో గొప్ప విజయాన్ని సాధించిన ఎడవెల్లి అనిల్ కు చెక్కపల్లి గ్రామం మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజల తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## మే 25న చలో హైదరాబాద్.

## తెలంగాణ ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశం.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** మంగళవారం రోజున తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశంలో ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్లా పోశెట్టి మాట్లాడుతూ తేదీ25-05-2025 ఆదివారం రోజున మధ్యాహ్నం రెండు గంటలకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ హైదరాబాద్ లో జరుగు తెలంగాణ ఉద్యమకారుల టి యు ఎఫ్ రౌండ్ టేబుల్ సమావేశాలకు 33 జిల్లాల ఉద్యమకారులు, ఉద్యమ కళాకారులు, కవులు, రచయితలు, సాహితీవేత్తలు, వివిధ జిల్లాల అధ్యక్షులు, కన్వీనర్లు, మండలాల అధ్యక్షులు, కన్వీనర్లు, మహిళా కళాబృందల అధ్యక్షురాలు, ఉద్యమ నాయకులకు ఇదే ఆహ్వానంగా భావించి పాల్గొనవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఇట్టి రౌండ్ టేబుల్ సమావేశంను విజయవంతం చేయుటకు వివిధ జిల్లాల అధ్యక్షులు, కన్వీనర్లు,మండలాల అధ్యక్షులు,ప్రతి ఒక్కరు పూర్తిగా బాధ్యతలు తీసుకొని అందరు పాల్గొనుటకు కృషి చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు బొజ్జ కనకయ్య, ఉద్యమ కళాకారుల న్యాయ సలహాదారుడు నేరెళ్ల తిరుమల్ గౌడ్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు వారాల దేవయ్య, తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు కనపర్తి హనుమాన్, ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ, నృత్య కళానికేత ప్రధాన కార్యదర్శి వెంపటి సంతోష్ కుమార్, ఇదే మా కళాకారుల విభాగం వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట లో ఫ్రీ అడ్మిషన్ పేర్లతో విద్యార్థులను మోసం చేస్తున్న, కార్పోరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి.

ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు పుస్తకాల అమ్మకాన్ని నిషేధించాలి.
కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలి.
మండల విద్యాధికారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.
ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం లో ఫ్రీ అడ్మిషన్ల పేరుతో విద్యార్థులను, వారి తల్లిదండ్రుల మోసం చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై, వాటి యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్ అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో ఫ్రీ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు అని ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ముందస్తు అడ్మిషన్ ప్రారంభం చేశారని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా తల్లిదండ్రులు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల యజమాన్యాలు మాయమాటలను నమ్మి మోసపోవద్దని, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు అని అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు పెంచడం వల్ల ఫీజులు కట్టలేని విద్యార్థులను మానసికంగా ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, అదేవిధంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు పుస్తకాల అమ్మకాలను నిషేధించాలని తెలియజేయడం జరిగింది. ఇలాంటివి మళ్లీ మండల కేంద్రంలో పునరుద్ధన కాకుండా చూడాలని కోరడం జరిగింది. ఇదేవిధంగా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో కొనసాగితే ఊరుకునేది లేదని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష దాడులకు సిద్ధమవుతావని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శంక వంశీ, అజయ్, సాయి కృష్ణ పాల్గొనడం జరిగింది.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి(మే21ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా, అందోల్ నియోజకవర్గం పరిధిలో గల టేక్మాల్,మండల కేంద్రంలోని రైతు వేదికలో, మండల పరిధిలో గల వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు, కళ్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులను, పంపిణీ చేసిన, తహసిల్దార్ తులసీరామ్, మరియు మండల కాంగ్రెస్ నాయకులు, ఈ సందర్భంగా టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మరమేష్, మాట్లాడుతూ ప్రియతమ నాయకుడు శ్రీ దామోదర రాజనర్సింహా ఆదేశానుసారం లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగిందని, తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడం, ప్రజాపాలన ఉద్దేశమని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మ రమేష్ తో పాటు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, మాజీ జెడ్పి కోఆప్షన్ యూసుఫ్, కోపరేటివ్ డైరెక్టర్ సత్యనారాయణ, మెదక్ జిల్లా ఆర్డీఏ సభ్యులు మల్లారెడ్డి, టేక్మాల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భక్తుల కిషోర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేష్ గౌడ్, మండల ఎన్ ఎస్ యు ఐ, అధ్యక్షుడు అడివయ్య, ఎస్టి సెల్ అధ్యక్షులు సేవాలాల్, మాజీ సర్పంచులు పాపయ్య,భూమిరెడ్డి, రామచందర్, నాయకులు సుబేదార్ మాన్ కిషన్, శివ మల్లయ్య,సాయిబాబా,ఖలీల, వసీం తదితరులు పాల్గొన్నారు...



# ధాన్యం కొనుగోలు వెంటనే పూర్తి చేయాలి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు.




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, (ప్రజాబలం),** ఇల్లంతకుంట మండలంలోని కొత్తూరు గ్రామంలో రైతులు ధాన్యం కొనుగోలు చేయాలని ధర్నా చేయగా రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు వారికి సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా సిద్ధం వేణు మాట్లాడుతూ ఐకెపి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు నత్త నడకన సాగుతున్నాయని, గన్ని సంచుల కొరత ఉందని, లారీలు సక్రమంగా రావడం లేదన్నారు.

ఒకపక్క అకాల వర్షాలు, వడగండ్ల వానలు, పడుతున్న సందర్భంలో రైతులు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీసే దుస్థితి వచ్చిందన్నారు. జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి సమస్యను



పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. మరో ఐదు రోజులలో రోహిణి కార్తె ప్రారంభమవుతుందని, రైతులు వారి నార్లు పోసుకునే సమయం వచ్చిన కూడా, యాసంగి ధాన్యం కల్లాల్లోనే ఉందని అన్నారు. వర్షాలు కురిస్తే ధాన్యం మొలకెత్తి అవకాశం ఉందని, స్థానిక మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్పందించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిద్ధం శ్రీనివాస్, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కుదురు శేఖర్, శ్రీనివాస్, రైతులు చేరుకు రాజు, రోడ్ల నారాయణరెడ్డి, రోడ్ల మల్లారెడ్డి, కొలుపుల రాజయ్య, సిద్ధం నరసయ్య, వడియాల గోవర్ధన్ రెడ్డి, బొంపల్లి సాంబశివరెడ్డి, వడియాల మోహన్ రెడ్డి, దామెర గౌరయ్య, దామెర రాజయ్య, కదురు రవి, గుడ్డి అంజయ్య, సిద్ధం సాగర్, జేరిపోతుల రాజమల్లయ్య, ఆకుల మహేష్, బండారి మహేష్, సిద్ధం శ్రీనివాస్, పోలే శివ, ఒట్టే తిరుపతి, తోడేటి సతీష్, ఒట్టే అజయ్, బండారి అనిల్, గుంటి తిరుమల్, మామిడి శంకర్, శనిగరపు మల్లేష్ తదితరు రైతులు పాల్గొన్నారు.

# భారతదేశానికి రాజీవ్ గాంధీ సేవలు ఆదర్శనీయం. వేములవాడ పట్టణ, అర్బన్ అధ్యక్షులు. శ్రీనివాస్ గౌడ్, కనకయ్య.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వేములవాడ పట్టణం తిప్పాపురంలో ఉన్నటువంటి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ శ్రేణులు నివాళులు అర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఆధునికత ప్రగతిశీల సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి గొప్ప మార్గాన్ని చూపారని కొనియాడు రు.

సైన్స్ ని ప్రోత్సహించారు, టెలికాం రంగంలో వినూత్న మార్పులు తీసుకొచ్చారు, శాంతి, ప్రజాస్వామ్య విలువలకు తన జీవితాన్ని అంకితం చేశారని, ఈ దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని, యువతకు అవకాశాలు కల్పించి దేశ ప్రగతికి పాటుపడాలని సంకల్పించారని, ఓటు హక్కు 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల కు తగ్గించి యువతకు గొప్ప అవకాశాన్ని కల్పించాలని వారు పేర్కొన్నారు.

రాజీవ్ గాంధీ పంజాబ్ ఒప్పందం, ఇండియా మరియు శ్రీలంక ఒప్పందం అంటే శాంతి నిర్ణయాలతో ప్రపంచ మన్ననలు పొందారు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, నాయకులు కూరగాయల కొమురయ్య, చిలక రమేష్, కత్తి కనకయ్య, వస్తాది కృష్ణ, ఎర్రం ఆగయ్య, చిలువేరి శ్రీనివాస్, తోట రాజు, సాబీర్, నాగుల మహేష్, అక్కనపల్లి నరేష్, ఆనపట్ల ప్రభాకర్, నాగుల రాము, దాడి మల్లేశం, అరుణ్ తేజ చారి, అంబటి చందు, కొత్త అనిల్, ఎర్ర శ్రీనివాస్, బొమ్మ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన కార్యక్రమం

## రైతులు వేసిన పంటల్లో తక్కువ ఎరువులు వాడాలని అవగాహన



**ఆందోల్ నియోజకవర్గ ప్రతినిధి (మే21,ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల పరిధిలోని, సంగుపేట ఏరువాక కేంద్రం మరియు కంది వ్యవసాయ కళాశాల, వారి ఆధ్వర్యంలో మంగళవారం నాడు, అందోల్ మండలం కొట్టాల, గ్రామంలో రైతు ముంగిట్లో- శాస్త్రవేత్తలు, రైతులు వేసిన పంటలలో తక్కువ శాతం ఎరువులు వాడాలని, అన్నదాతల రైతులకు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, కే శివప్రసాద్,మాట్లాడుతూ, తక్కువ యూరియా వాడడం వల్ల, సాగు ఖర్చును తగ్గించుకోవచ్చని అవసరం మేరకు రసాయనాలను వినియోగించి, నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడవచ్చు అని, పంట మార్పిడి వల్ల అధిక లాభాలు, గడించవచ్చు అని తెలిపారు, అలాగే చిరుధాన్యాల సాగు వల్ల, విలువ ఆధారిత ఉత్పత్తులు చేయడం వల్ల, రైతుకు అదనపు లాభం చేకూరుతుందని తెలిపారు, ఏరువాక కేంద్రం సమన్వయకర్త, (కోఆర్డినేటర్) శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ,మాట్లాడుతూ, ముఖ్యంగా రైతులు పంట అవసరల నిమిత్తం దుకాణాలందు కొనుగోలు చేసేటప్పుడు రసీదులను భద్రపరచు పోవడంవల్ల, కష్టకాలంలో నష్టపరిహారం పొందవచ్చు అని తెలిపారు, అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్లను పెంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చు అని రైతులకు సవివరంగా తెలియజేశారు, జోగిపేట్ డివిజన్ వ్యవసాయ సంచాలకులు, జి,రమాదేవి,మాట్లాడుతూ మేలైన మెలకువలు పంటలో పాటిస్తే, సుస్థిర ఆదాయాన్ని పొందవచ్చు అని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్ శ్రీహరి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మీకాంత్, వ్యవసాయ విద్యార్థులు,గ్రామ రైతులు, ఏరువాక కేంద్రం వై పి-1 శ్రీకాంత్, కె ఆకాష్, తదితరులు పాల్గొన్నారు...

# పేదల సొంతింటి కలను ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుంది. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

## చందుర్తి మండలం లో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉత్తర్వులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, చందుర్తి, ( ప్రజాబలం ),** పేదల సొంతింటి కలను ప్రజా ప్రభుత్వం నెరవేరుతుందని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చందుర్తి మండలం లో రెండో విడత కింద 503 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉత్తర్వులు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదలకు ఇచ్చిన మాట ప్రకారం సొంత స్థలం ఉన్న నిరుపేదలను గుర్తించి మొదటి విడుదల చందుర్తి మండలం లో 503 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగింది అన్నారు.

గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం పేదలను వంచనకు గురి చేశారని అన్నారు. గత ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక విధ్వాసాన్ని సరిచేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంపు, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించమని అన్నారు.

పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు వంట గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, రైతులకు రెండు లక్షల వరకు పంట రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాలకు 500 రూపాయల బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40 శాతం డైట్ చార్జీలు, 200% కాస్మోటిక్ ఛార్జీలు పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు.

గతంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాళ్ల కోతలు ఉండేవని, నేడు ఎక్కడ



కోతలు లేకుండా పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తున్నామని అన్నారు, ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. పేదల సొంతింటి కలని రేవంత్ సర్కార్ నెరవేరుస్తుందన్నారు.

400 ఎస్ ఎఫ్ టి నుంచి 600 ఎస్ ఎఫ్ టి లోపు ఇంటి నిర్మాణం జరిగితే నాలుగు దశల్లో గ్రీన్ ఛానల్ ద్వారా ఐదు లక్షల సహాయం అందుతుందన్నారు. బేస్మెంట్ దశలో లక్ష రూపాయలు, గోడల దశలో లక్ష 25 వేల రూపాయలు, స్లాబ్ దశలో 1,75,000, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందుతుంది అన్నారు.

ఇంటి జాగా లేని నిరుపేదలకు కూడా రెండవ దశలో ఇండ్లు తప్పకుండా ఇస్తామని, ఎవరు ఆందోళన పడవలసిన అవసరం లేదని అన్నారు. గతంలో పేదలకు అసైన్మెంట్ భూముల పంపిణీ చేసింది తమ హయాంలో మాత్రమేనని, గత పది సంవత్సరాల కాలంలో అసైన్మెంట్ కమిటీలు లేవని, నేడు మరోసారి భూ భారతిలో ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేసి నిరుపేదలకు ఇంటి స్థలాలు అందిస్తామని అన్నారు.

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ చందుర్తి మండలం లో రెండో విడత కింద 503 మంది లబ్ధిదారులను పారదర్శంగా అర్హులుగా ఎంపిక చేసి నేడు ఉత్తర్వులు పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు నెల రోజుల లోపు ప్రారంభించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వ నుంచి అందిస్తామని నిర్మాణానికి అవసరమైన ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, రుద్రంగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశం, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్, డైరెక్టర్లు సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశానికి శాస్త్ర సాంకేతిక రంగ పితామహుడు రాజీవ్ గాంధీ. వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** భారతదేశ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 34 వర్ధంతిని వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం రోజున ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశ ఆరవ ప్రధానమంత్రిగా, ఆనాడు యువ నాయకుడిగా దేశానికి కావాల్సిన మౌలిక సౌకర్యాల కల్పనలో, ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా భారతదేశాన్ని రంగాలలో ముందుంచే క్రమంలో టెక్నాలజీ కంప్యూటర్స్, మొబైల్స్ నెట్వర్కింగ్ అనేకమైన శాస్త్ర సాంకేతికలను పరిచయం చేసిన ఘనుడు రాజీవ్ గాంధీ అని ఆయన అన్నారు. చివరకు తమిళనాడులోని శ్రీ పెరంబుర్ లో ఎల్ టి టి ఈ ఉగ్రవాదుల బెల్ట్ బాంబు దాడిలో రాజీవ్ గాంధీ అమరుడైనరని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్, యూత్ రూరల్ పార్టీ అధ్యక్షుడు రోమాల ప్రవీణ్ కుమార్, ఎస్సీ సెల్ రూరల్ అధ్యక్షులు నేదురి రమేష్, మాజీ సర్పంచ్ పిట్టల వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు గుడిసె శంకర్, నాయకులు విష్ణు, ప్రవీణ్, వేల్పుల రాజు, సుధీర్, కమలాకర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్య సేకరణ కేంద్రం తనిఖీ

## సివిల్ సప్లై డి ఎం సుగుణ బాయ్



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 21:** బుధవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సివిల్ సప్లై డి ఎం సుగుణ బాయ్ కీసర గ్రామంలోని ధాన్య సేకరణ కేంద్రాన్ని మిల్లులను క్షేత్రస్థాయిలో పర్యటించి తనిఖీ చేశారు

అకాల వర్షాలు పడుతున్న కారణంగా కొనుగోలు కేంద్ర ఇన్చార్జి ముందస్తు జాగ్రత్తతో ధాన్యం తడవకుండా కొన్న ధాన్యం తర్పలిన్ కప్పుకోవలసిందిగా ఇంకా అవసరమనుకుంటే డి ఎం ఓ ని కలిసి అవసమైన తార్పలిన్ తెచ్చుకావలెను.

కొనుగోలు చేసిన ధాన్యం ఏ రోజు కి ఆ రోజు రైస్ మిల్లులకు తరలించవలెను.ఎఫ్ ఎ క్యూ పాడి నీ మాత్రమే కొనుగోలు చేయవలెను.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

లారీల సమస్యను పరిష్కారం చేయండి
ట్రాన్స్పోర్ట్ పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి
ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతులు కన్నీరేనా
రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టీ, సాగర్



**అందులో నియోజకవర్గం ప్రతినిధి( మే21ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా యాసంగిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించి, ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టీ,సాగర్, అన్నారు నేడు ఆందోల్ మండల్, చందంపేట, ఆల్మాయపేట, ఆందోల్ గ్రామాల్లో రైతు సంఘం ఆధ్వర్యంలో పర్యటించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గత వారం రోజులుగా కురుస్తున్న ఆకాల వర్షాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనాలని చెప్పిన అమలు కావటం లేదని అన్నారు, పంట చేతికొచ్చి నెలలు గడుస్తున్న, ధాన్యం తూకం వేయడంలో, అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని, నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, డిమాండ్ చేశారు, తూకం వేసిన ధాన్యం గోదాములకు తరలించడంలో, సకాలంలో లారీలు పంపించడంలో, అధికార నిర్లక్ష్యం స్పష్టం కనిపిస్తుందని అన్నారు, అనేక కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయిందని, దీనికి సంబంధించిన అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని అన్నారు, వర్షాలకు తడిసి అనేక కేంద్రాలలో వడ్లు మొలకెత్తయని తక్షణమే తడిసిన వడ్లను, మ్యాచెస్ తో సంబంధం లేకుండ కొనుగోలు చేయాలని, తేమ, తాలు పేరుతో తరుగు పేరుతో రైతులకు, ఇబ్బందులు గురి చేయొద్దని అన్నారు, తూకం చేసిన ధాన్యం సైతం కేంద్రాల్లో 15 రోజులకు సైతం ఉండడం చాలా దుర్మార్గం అని అన్నారు, నెలరోజుల తరబడి రైతులు టపార్లను కవర్లు కప్పుతు, కిరాయికి తెచ్చుకొని అనేక ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు పూర్తిచేసి, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

రైతులను నిలువు దోపిడీ చేస్తున్న రైస్ మిల్లులను చర్యలు తీసుకోవాలి ధాన్యం కొనుగోలులో అధికారుల మధ్య కోఆర్డినేషన్ సరిగా లేదని, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గొల్లపల్లి జయరాజు అన్నారు, రైతులు మా సమస్యలు పరిష్కారం చేయాలని, లారీలు పంపించాలని, వారం రోజులుగా అడిగిన అధికారులు స్పందించడం లేదని అన్నారు, సకాలంలో రైతులకు లారీలను పంపించని వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు, తరుగు క్వింటాల్కు 6-7, ఈరోజు రైస్ మిల్లు వారు తీస్తుంటే, జిల్లా అధికారులు ఏం చేస్తున్నారని అడిగారు, రైతులను నిలువు దోపిడీ చేస్తున్న దానిపై విచారణ జరిపి, రైతులను ఆదుకోవాలని లేదంటే ఉద్యమం చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కె, రాజయ్య, సిపిఎం ఆందోల్ డివిజన్ కార్యదర్శి డి,,విద్యాసాగర్, రైతు సంఘం నాయకులు, ప్రభాకర్, మల్లారెడ్డి,రైతులు సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, శివకుమార్,అర్జున్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు....

## మున్సిపల్ పార్కులో సౌచాలయాలు లేక సందర్శకుల అవస్థలు. స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవ చూపాలనీ సందర్శకుల అభ్యర్థన.




**ప్రజాబలం దినపత్రిక - (వేములవాడ నియోజకవర్గ ప్రతినిధి మే 22)**వేములవాడ పట్టణం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం సముదాయంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ పార్క్ లో మూత్రశాలలు లేక చిన్న పిల్లలు, మహిళలు, సందర్శకులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ నిధుల ద్వారా రెండు కోట్లతో సుందరంగా నిర్మించబడిన పార్కులో కనీసం సౌచాలయాలు లేకపోవడం వలన చిన్నపిల్లలకు, సందర్శకులకు చాలా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని పార్క్ కి వచ్చే వారు వాపోతున్నారు. సాయంత్రం వేళలో సేద తీర్చుకోవడానికి నిత్యం వందలాదిమంది ఈ పార్కు కి చిన్నారులతో, సందర్శకులతో కళకళలాడుతుంది. వారికి కనీసం మున్సిపల్ అధికారులు మూత్రశాలలు, త్రాగునీటి వసతిని ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవ చూపి పార్కుకు వచ్చే వారికి సౌచాలయాలతో పాటు వేసవి కాలం దృష్ట్యా త్రాగునీటి వసతిని కల్పించాలని సందర్శకులు కోరుతున్నారు.

## పండితాపురం లో రాజీవ్ గాంధీ 36 వ వర్ధంతి వేడుకలు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ జడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి మే 21 (ప్రజాబలం)**భారతరత్న మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 36 వ వర్ధంతి వేడుకలు కామేపల్లి మండలం పండితా పురం గ్రామం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా జరిపారు ఈ కార్యక్రమం లో ముఖ్య అతిది గా మాజీ జడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా పనిచేసిన 1984 నుండి 1989 వరకు దేశంలో అనేక విప్లవాత్మక మైన మార్పులు చేపట్టి సాంకేతిక పరిజ్ఞానమును మన దేశంలో మొట్టమొదటిగా ప్రవేశపెట్టి ప్రపంచం మొత్తం భారతదేశ%శీ% వైపు చూసే విధంగా చేశారని, ఈనాడు మనం చూస్తున్న డిజిటల్ పేమెంటు, ఫోన్ సౌకర్యం, విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం, సాఫ్ట్ వేర్ రంగాన్ని ఈ దేశానికి పరిచయం చేసి కొత్త టెక్నాలజీ తో కొత్త ట్రెండ్ ను సృష్టించిన రాజీవ్ గాంధీ శ్రీలంకలో శాంతి ఏర్పాటు చేయడానికి ఆ దేశానికి సంపూర్ణ మద్దతు పలకడం వలన, అలాంటి ఉన్నత వ్యక్తిత్వాన్ని చూసి ఓర్వలేని శ్రీలంక ఎల్ టి టి ఈ తీవ్రవాదులు తమిళనాడులోని పెరంబు దూరులో జరిగిన కాంగ్రెస్ పార్టీ సభలో 1991 మే 21న మానవ బాంబు ప్రయోగించి అతి దారుణంగా చంపేశారు రాజీవ్ గాంధీ కుటుంబం ఈ దేశానికి చేసిన సేవలు మరువలేనివని మల్లి బాబు యాదవ్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె రబ్బానీ పాషా, శీలం పుల్లయ్య మేకల మల్లికార్జునరావు మేకల లక్ష్మీనారాయణ, జక్కంపూడి వెంకటేశ్వర్లు,బండి ఎల్లయ్య బండి ఉపేందర్, ధరావత్ లాలు ధరావత్ రవి, బాదావత్ బాబురావు, మేకల సాయి, నాగేంద్రబాబు, రాజేష్ తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# ఆధునిక భారత స్వాప్నికుడు రాజీవ్ గాంధీ - టిపీసీసీ మీడియా కోఆర్డినేటర్ శ్రీకాంత్ యాదవ్




**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీభవన్ భవన్ లో వారి చిత్రపటానికి నివాళులు అర్పించిన టిపిసిసి మీడియా కోఆర్డినేటర్ శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ అతి పిన్న వయసులో ప్రధాని పదవీ చేపట్టి దూర దృష్టితో ఆర్థిక వ్యవస్థ ను సరళీకృతం చేయడం, పంచాయతీ రాజ్ వ్యవస్థను పటిష్టం చేయడం సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి చేయడం పరిశ్రమలకు రాయితీ కల్పించడం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవడం వలన నేడు దేశం అభివృద్ధిపథం లో ముందుకు పోతున్నది అన్నారు ఈ కార్యక్రమంలో టిపిసిసి నాయకులు అన్సారి జగన్ యాదవ్ వడ్డె రమేష్ నాయక్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలీ డిఇఓకీ వినతి పత్రం ఇచ్చిన భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్




**రాజన్న సిరిసిల్ల జిల్లా (ప్రజాబలం దినపత్రిక మే - 22)**రాజన్న సిరిసిల్ల లో జిల్లావ్యాప్తంగా ఎలాంటి అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని జై భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు జబ్బుల ప్రవీణ్ డిఈఓ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రైవేట్ పాఠశాలలు పుట్టుకొస్తున్నాయని ఎలాంటి అనుమతులు పొందకుండానే కరపత్రాలు, సోషల్ మీడియాలలో హోల్డింగ్ ద్వారా, ప్రచారాలు నిర్వహిస్తున్నారని, అలాగే సమ్మర్ క్యాంపు పేరు చెప్పి వచ్చినవారికి అడ్మిషన్ ఫీజు ఫ్రీ అంటూ పిల్లల తల్లిదండ్రులను ప్రలోభాలకు గురిచేసి మోసం చేస్తున్నారని అధికారుల నిర్లక్ష్యం వల్లనే ప్రైవేట్ యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, కొన్ని ప్రైవేట్ పాఠశాలలు సెకండ్ బ్రాంచ్ పేరుమీద పాఠశాల భవనాలలో క్లాసులు నడిపిస్తున్నారని ఇదంతా విద్యాధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనీ, ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరవాలని, అనుమతి లేని పాఠశాలలపై ఇష్టానుసారంగా తోక పేర్లు తగిలించుకొని వేళల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని దీనికి పూర్తి బాధ్యత విద్యాదికారులదే అని ఎలాంటి అనుమతి లేకుండా ఇష్టానుసారంగా పేర్లు పెట్టుకున్న పాఠశాలల ముందు ధర్నాలు రాస్తారోకాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రంజిత్ మధు సాయి తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న గుడి చెరువులో రెండు మృతదేహాలు లభ్యం.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని రాజన్న గుడి చెరువులో రెండు గుర్తుతెలియని (మగ) మృతదేహాలు బుధవారం మధ్యాహ్నం లభ్యమయ్యాయి. సమాచారం తెలుసుకున్న వేములవాడ పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాలను గజ ఈతగాళ్ల సహాయంతో పోలీసులు వెలికి తీసినారు. మృతులలో ఒకరికి అందాజా 55-60, మరొకరు35-40 సంవత్సరంల వరకు ఉండవచ్చు, మృతులు ఇద్దరు ప్రమాదవశాత్తు గుడి చెరువులో పడి మరణించినట్లుగా అనుమానిస్తున్నారు.

# వేములవాడలో ఉపాధ్యాయులకు వృత్యాంతర శిక్షణ కార్యక్రమం.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** బుధవారం రోజున వేములవాడ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మండలంలో పనిచేస్తున్న ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ఐదు రోజులపాటు వృత్యాంతర శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వేములవాడ మండల విద్యాధికారి భూక్య బన్నాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక స్థాయి విద్యార్థులలో అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించడం కొరకు ఎఫ్ ఎల్ ఎన్ లో భాగంగా ఈ యొక్క శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఇది పిల్లలలో అభ్యాసన సామర్థ్యం పెంపుదలకు ఉపయోగపడుతుందని, ఇలాంటి చక్కని శిక్షణ కార్యక్రమాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని మండల విద్యాధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్ లు చక్రపాణి, రామచంద్రం, రాజు, సదానందం, కమలాకర్ రెడ్డి, వెంకటేష్, కిషన్, నిర్మల, శిక్షణ ఆర్గనైజర్ ఇన్చార్జి కృష్ణ, పట్టణ సీఆర్పీ ఆకుల శ్రీనివాస్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com